# పరిచర్య మరియు వివాహం

*" భార్య దొరికినవానికి మేలు దొరికెను అట్టివాడు యెహోవా వలన అనుగ్రహము పొందినవాడు" – సామె 18:22*

*"యెహోవా ఇల్లు కట్టించని యెడల దాని కట్టువారి ప్రయాసము వ్యర్థమే" – కీర్తనలు : 127:1*

*– రెవ డా. జెర్రీ స్కోయర్*

*తెలుగు అనువాదం: డాక్టర్ దేవ కుమార్ సర్వేపల్లి*

ప్రచురణ - 2013
5000 కాపీలు

సర్వహక్కులు రచయితవి

వెల రూ.30/-

ప్రతులు లభ్యమయ్యేచోటు:
బేతేల్ ప్రార్థనా సహవాసం
ఇ.నెం.8-2-293/129
రోడ్ నెం.14, వెంకటేశ్వరనగర్
బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034
ఆం.ప్ర. ఇండియా ఫోన్: 9866543468

ముద్రణ: స్ఫూర్తి డిజిటల్ గ్రాఫిక్స్
హైదరాబాద్, ఆం.ప్ర., ఇండియా

# పరిచర్య మరియు వివాహం


| | | |
|---|---|---|
| **1.** | **భర్తలు– త్యాగపూరితమైన ప్రేమ** | **7** |
| | ఎ. త్యాగపూరితమైన ప్రేమ అంటే ఏమిటి? | 11 |
| | బి. త్యాగపూరితమైన ప్రేమను ఎందుకు చూపించాలి? | 18 |
| | సి. త్యాగపూరితమైన ప్రేమ ఎలా చూపించాలి? | 23 |
| | డి. నా భార్య నుండి త్యాగపూరితమైన ప్రేమను ఎలా పొందాలి? | 34 |
| **2.** | **భార్యలు– లోబడే నమ్మకం** | **39** |
| | ఎ. లోబడే నమ్మకం అంటే ఏమిటి? | 39 |
| | బి. లోబడే నమ్మకాన్ని ఎందుకు కలిగి ఉండాలి? | 44 |
| | సి. లోబడే నమ్మకాన్ని ఎలా చూపించాలి? | 47 |
| | డి. నా భార్య నుండి లోబడే నమ్మకాన్ని ఎలా పొందాలి? | 51 |
| **3.** | **వివాహం మరియు పరిచర్య** | **53** |
| | ఎ. ఒక జట్టుగా అవి రెండు కలిపి పనిచేశాయి. | 55 |
| | బి. వారి వివాహం మొదట వచ్చింది. | 58 |
| | సి. నా భార్య నుండి వచ్చిన వారి బిడ్డలను అది నిర్లక్ష్యం చేయలేదు. | 64 |
| **4.** | **బిడ్డలు** | **67** |
| | ఎ. దైవిక శిక్షణ అంటే ఏమిటి? | 68 |
| | బి. దైవిక శిక్షణ ఎందుకు కావాలి? | 70 |
| | సి. దైవిక శిక్షణను నా భార్య నుండి ఎలా పొందాలి? | 70 |
| | **ముగింపు** | **78** |



## పుస్తక పరిచయం

### క్రైస్తవ కుటుంబ జీవితం మరియు బైబిలు

నాకు వివాహం అయినప్పటి నుండి దైవిక క్రైస్తవ కుటుంబాన్ని గురించి చక్కగా అర్థం చేసుకోవాలన్న ఆసక్తి నాలో అధికంగా ఉంటూ వచ్చింది. దేవుడు ఆశించిన భర్తలా, తండ్రిలా ఉండాలని నేనెప్పుడు కోరుకునేవాడిని. నా 34 ఏండ్ల వివాహ జీవితంలో నాకు ఆరుగురు బిడ్డలు మరియు పండ్రెండు మంది మనువలు, మనువరాండ్రు కలిగారు. అద్భుతమైన భార్య, చక్కటి బిడ్డలతో నేనెంతో ఆశీర్వదించబడ్డాను. వారి నుండి నేనెంతో నేర్చుకున్నాను మరియు వారికి నేనెంతో కృతజ్ఞుడను.

ఒక కాపరిగా, సలహాదారునిగా, 45ఏండ్ల నా పరిచర్యలో వివాహం, కుటుంబ సలహాదారునిగా అనేక మార్లు వాడబడ్డాను. బైబిలులో చెప్పబడిన విధంగాను, క్రైస్తవ రచయితలచే వ్రాయబడిన గ్రంథాలను చదువుట ద్వారాను వివాహ వ్యవస్థ మీద ఎంతో విస్తృత అధ్యయనం చేశాను. వివాహ వ్యవస్థ మీద కౌన్సిలింగ్ చేయుట ద్వారా నేనెంతో ఆనందించాను. ఆ పరిచర్యను ఎంతో ఆధిక్యమైనదిగా భావించాను. ఎన్నో రిట్రీట్స్‌ను (కూటాలను) మరియు సమావేశాలను నడిపించాను. వివాహ వ్యవస్థ మీద నిపుణునిగా నేను భావించుకొననుగాని, దేవుడు పురుషుని, స్త్రీని చేసినప్పుడు వారిని ఏకం చేసి వివాహ వ్యవస్థను, కుటుంబ వ్యవస్థను ఏర్పాటు చేసినప్పుడు తన మనస్సులో ఎలాంటి భావనను కలిగి వున్నాడో దానిని నేను అవగాహన చేసుకున్నాను అన్నదే నా భావన.

ఈ గ్రంథంలో కొన్ని మౌలిక సూత్రాలను వివరించాలన్నదే నా ప్రయత్నం. అమెరికా సంస్కృతి, వేషధారణ మీద ఆధారపడిన వివాహాన్ని గురించిన గ్రంథం కాదది. అంతేగాక భారతదేశంలో వివాహాలు జరిగేతీరు, కుటుంబ వ్యవస్థను గురించి చెప్పే గ్రంథం కాదది. ఆరంభ సంఘంలో ఆచరించిన వివాహాన్ని గురించి వివరించే గ్రంథం కూడా కాదది. ఇది కేవలం బైబిలులో వున్న నిత్యసూత్రాలను తీసికొని ఏ సంస్కృతికైనా, ఏ కాలానికైన ఏ విధంగా అన్వయించుకోవచ్చునో వివరించే బోధ. ఇవి దేవుని యొక్క మౌలిక సత్యాలు. ఆయనే మనలను సృజించాడు గనుక మనకేది శ్రేష్ఠమో ఆయనకు తెలుసు. ఆయన నిన్ను నడిపిస్తుండగా ఈ సత్యాలను గ్రహించి నీ జీవితానికి అన్వయించుకొనుము.

ఈ గ్రంథాన్ని నేను భారతదేశంలో వున్న క్రైస్తవ కాపరులకు వారి భార్యలకు విశేషంగా వ్రాసినప్పటికి, భారతదేశంలో వున్న క్రైస్తవులందరికి ఇది అన్వయించబడుతుంది. దేవుని మౌలిక సూత్రాల మీద ఆధారపడి వున్నందున, విశ్వవ్యాప్తంగా వున్న కాపరులకు, క్రైస్తవులకు ఏ కాలంలో వున్న వారైనా దీనిని అన్వయించుకోవచ్చును.

ఈ గ్రంథాన్ని ప్రపంచవ్యాప్తంగా, భారతదేశంలో వున్న కుటుంబాలను బలపరిచేందుకు దేవుడు వాడుకొనునుగాక! మనం చేసేదాన్నింతటిని బట్టి మహిమ పరచబడునుగాక! “.. నీ రాజ్యము వచ్చుగాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక!” (మత్తయి 6:10).

**– రెవ. డా. జెర్రీ స్మోయర్**



# పీఠిక


## డాక్టర్ దేవ కుమార్ సర్వేపల్లి

డైరెక్టర్, లోగోస్ బ్యూరో ఆఫ్ ట్రాన్స్‌లేషన్స్ అండ్ పబ్లికేషన్స్
మరియు లైఫ్ మినిస్ట్రీస్, హైదరాబాద్


రెవ. డా. జెర్రీ స్మోయర్ గారు ఇంతకు ముందే రెండు రచనలను తెలుగు క్రైస్తవ లోకానికి అందించారు; 1. ఆధ్యాత్మి పోరాటం 2. కాపరినుండి దేవుడు ఆశించుచున్నదేమిటి? ఈ రెండు గ్రంథాలు విశ్వాసులకు ముఖ్యంగా కాపరులకు ఎంతో ఉపయుక్తకరంగా ఉన్నాయి. ముచ్చటగా మూడవ గ్రంథాన్ని 'పరిచర్య మరియు వివాహం' **(Ministry & Marriage)** అనే శీర్షికతో రచించారు. కాపరి వివాహ మరియు కుటుంబ జీవితంయొక్క ప్రాధాన్యతను ఈ గ్రంథంలో రచయిత వివరించాడు. కాపరి జీవితంలో దేవునికి మొదటి స్థానం, తరువాత స్థానం తన భార్యకు ఆ తరువాత బిడ్డలకు ఆ తరువాత సంఘానికి తరువాత తల్లిదండ్రలకు దక్కుతుందని సెలవిచ్చారు. ఈనాటి క్రైస్తవ సమాజంలో, కాపరుల బిడ్డల విషయంలో సరైన అభిప్రాయం లేదు. పని వత్తిడి వలన కాపరి తన భార్యకు, బిడ్డలకు సమయాన్ని కెటాయించి వారితో సహవాసం చేయలేకపోవుటవలన పరిచర్య ఎంత విజయవంతంగా నిర్వహించి అనేకుల మన్నలను పొందినప్పటికి చివరికి తన కుటంబాన్ని విఛ్ఛిన్నంచేసుకునే వారెందరినో మనం చూస్తున్నాం. అలాంటి పొరపాటుచేసి సాతాను పన్నాగానికి కాపరులు విశ్వాసులు బలి కాకూడదనే సత్‌సంకల్పంతో దైవజనులు జెర్రీగారు ఈ గ్రంథాన్ని వ్రాశారు.

పరిచర్యలో కాపరి తన భార్యతో కలిసి ఒక జట్టుగా పనిచేయాలని, మంచి స్నేహితులుగా మసలుకోవాలని, ఒకరిలోటును మరొకరు పూడ్చుకొని పరిపూర్ణులు కావాలి అని అకుల ప్రిస్కిల్లాల దాంపత్యాన్ని ఉదాహరిస్తూ వివరించాడు. దేవుడు స్త్రీపురుషులను సృష్టించి, భార్యాభర్తలుగా, ఏక శరీరులుగా ఐక్యపరిచే బృహత్తర దైవసంకల్పానికి వివాహ వ్యవస్థ ఒక మచ్చుతునక అని రచయిత వివాహాన్ని గురించి గొప్పగా అభివర్ణించాడు. కుటుంబంలో తండ్రియొక్కయు, తల్లియొక్కయు మరియు బిడ్డలయొక్కయు బాధ్యతలను, విధులను చక్కగా వివరించిన రచయిత ఎంతో అభినందనీయులు. ఈ గ్రంథాన్ని తెలుగు భాషలోకి అనువదించడానికి నాకనుగ్రహించిన కృపకై దేవునికి వందనాలు.

సోలీ డియో గ్లోరియా – సమస్త మహిమ దేవునికే చెల్లును గాక!

– డాక్టర్ దేవ కుమార్ సర్వేపల్లి

# ముందుమాట



**రెవ. పోలిశెట్టి కరుణాకర్ మోజెస్**
సంఘకాపరి, బేతేల్ ప్రార్థనా సహవాసం,
బంజారాహిల్స్, హైదరాబాద్. ఆం.ప్ర.

*క్రీస్తునందు తెలుగు క్రైస్తవ లోకానికి ప్రభువు పేరట శుభములు! రెవ. డా. జెర్రీస్మోయర్ గారు రచించన 'వివాహం మరియు పరిచర్య' అనే గ్రంథాన్ని మీ ముందుకు తీసుకొని వచ్చుటకు దేవుడు నాకు అనుగ్రహించిన కృపకై ఆయనకు వందనాలు. ఇంతకు ముందు రెండు అమూల్యమైన గ్రంథాలను వీరు రచించారు వాటిని తెలుగులో ముద్రించాము, వాటికి తోడు ఈ గ్రంథాన్నికూడా మీ ముందుకు తీసుకొని వస్తున్నాం. ఈ మూడింటిని ఒక సెట్‌గా అందించే ఏర్పాటు కూడా ఉంది గనకు కావసిన వారు మమ్ములను సంప్రదించగలరు.*

*ఈ గ్రంథంలో, వివాహంయొక్క ప్రాముఖ్యత, క్రైస్తవ విలువలు మరియు భార్యాభర్తల మధ్య ఉండాల్సిన సైక్యత, బిడ్డలను క్రమ శిక్షణలో పెంచాల్సిన ఆవశ్యకత మరియు పరిచర్య ప్రాధాన్యతలను గురించి రచయిత ఎంతో చక్కగా వివరించారు. సంఘకాపరులు తమ భార్యలను మొట్టమొదటి గొఱ్ఱెగా చూసి వారి అవసరాలకు ప్రాధాన్యత నివ్వాలని ఆ విధంగా సాతాను దాడినుండి తన వివాహాన్ని, కుటుంబాన్ని కాపాడుకోవాలని రెవ. డా. జెర్రీగారు ఉద్బోధిస్తున్నారు. ఈ గ్రంథం విశ్వాసులందరికి విశేషంగా సంఘకాపరులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆశిస్తూ మీకు సమర్పిస్తున్నాం. దేవుని కృప మనకందరికి సదా తోడైయుండును గాక!*

–రెవ. పోలిశెట్టి కరుణాకర్ మోజెస్

# 1. భర్త - త్యాగపూరితమైన ప్రేమ

**ముఖ్య తలంపు :** యేసు వారిపట్ల చూపించిన త్యాగపూరిత ప్రేమనే భర్తలు తమ భార్యలపట్ల చూపించాలనే దేవుడు కోరుతున్నాడు.

దేవుని నుండి వచ్చిన అద్భుతవరం వివాహం. లోకంలోకి పాపం ప్రవేశించక ముందే దేవుడే దానిని ఆవిష్కరించి, స్థాపించాడు. మానవాళి ఎన్నటికి పాపం చేయకపోయినా, వివాహ వ్యవస్థ పరిపూర్ణంగా అలాగే ఉండేది. అయితే మనం పతనమైయ్యాం, పాపంలో పడిపోయాం, స్వార్థ పూరిత ప్రజలం, కాబట్టే మరో వ్యక్తితో అనుదినం కలిసి జీవించడం చాలా కష్టతరమైపోతుంది. ఎంతో కాలంగా దాంపత్య జీవితాన్ని కొనసాగిస్తున్నాం గనుక వివాహంలో సమస్యలు ఉండవు అనడానికి వీలు లేదు. కొన్నిసార్లు సమస్యలు మరీ బెడిసి కొడతాయి. మన పాపం, అపజయాలు ఎన్ని వున్నప్పటికీ, దేవుడు కోరిక విధంగా మన వివాహం ఎలాను ఉంచుకోవాలో తెలియజెప్పే సహాయపడే గ్రంథం ఇది. దేవుడు మనలను సృజించాడు. ఆయనే వివాహాన్ని ఏర్పాటు చేశాడు. శాంతిని, ఆనందాన్నిచ్చే, వివాహాన్ని ఎలా పొందాలో ఆయనకే తెలుసు. ఈ గ్రంథాన్ని శ్రద్ధతో సహృదయంతో, విశాలమైన మనస్సుతో చదివి, నీవు చదువుచున్న దాని ద్వారా దేవుడు మాట్లాడనిమ్ము. భర్తే నాయకుడు గనుక, భర్త నుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడో మొదట చూద్దాం.

**యోసేపు మరియు మరియ:** యోసేపు మరియను వివాహమాడాలనుకున్నాడు (మత్త 1:18-25; లూకా 2:1-20) చట్టపరమైన దస్తావేజుల మీద సంతకాలు చేయబడినది, ఆమెకు కన్యాశుల్కాన్ని యోసేపు ఇచ్చివేశాడు. వారు కలిసి జీవించుటకు వీలుగా వివాహం మాత్రమే ఇక కావలసివుంది. ఆ సమయంలోనే మరియ గర్భవతియని యోసేపుకు తెలిసింది. ఆమె గర్భంలో వున్నది దైవబిడ్డయని అతనికి తెలియదు. మరియ శీలవతికాదని, తనను ఎంతగానో గాయపరించిందని అతడు భావించాడు. తమను గాయపరచిన వారిని బాధపెట్టాలని అనేకమంది అనుకుంటారు గాని యోసేపు అలాంటి వ్యక్తి కాడు.

అలాంటి స్త్రీతో వివాహం జరుగకూడదని దేవుని ధర్మశాస్త్రం తెలుపుచున్నది. ప్రధానం కొట్టివేయబడిందని ధర్మశాస్త్రం చెబుతుంది. అయితే ఎలాగు తెగతెంపులు చేసుకోవాలో యోసేపు తేల్చుకోవలసి వుంది. యోసేపు యొద్ద మూడు మార్గాలు

ఉన్నవి. వ్యభిచార నేరం క్రింద రాళ్లతో కొట్టి మరియను చంపవచ్చు (లేవీ 20:10). లేదా ప్రజల యొద్దకు ఆమెను పిలిపించి, నలుగురులో అవమానపరచి, ప్రధానాన్ని రద్దుపరచుకొని, తాన్నిచ్చిన కన్యాశుల్కాన్ని వెనక్కు తీసుకోవచ్చును. అలాగు చేస్తే, ఇంకొకరు అలాంటి పాపాన్ని చేయకుండా ఒక మాదిరిని కనబరచిన్నందుకు ప్రజలందరు అతన్ని మెచ్చుకునేవారు, అలాగు చేస్తే మరియకు అది ఎంతో బాధను, వ్యధను మిగిల్చేది. మూడవ మార్గం, గుట్టుచప్పుడు కాకుండా వారి సంబంధాన్ని తెంచుకోవడం. ఇలా చేస్తే తన సొమ్ము తిరిగి వచ్చేదికాదు, ప్రజలందరూ యోసేపునే విమర్శించి, హేళన చేసేవారు. నిందించేవారు. ఆమె పేరు ప్రతిష్ఠ కాకుండా యోసేపు గౌరవం మంటకలిసిపోయేది. ఎలాగైనా సరే నీవు ఆమెను పెండ్లిచేసుకోవాలని దేవుడు చెప్పకముందు యోసేపు ఏ మార్గాన్ని ఎంచుకున్నాడో మీకు తెలుసా?

యోసేపు మూడవ మార్గాన్ని ఎంచుకొన్నాడు. రహస్యంగా ఆమెను విడనాడ ఉద్దేశించెను (మత్తయి 1:19). తానున్న పరిస్థితిని బట్టి యోసేపుకు ఇబ్బంది కలిగినప్పటికీ నిందనుండి కాపాడేందుకు యోసేపు ముందుకు వచ్చిన తీరును చూసి మరియు ఎలాంటి అనుభవాలు పొందివుంటుందని మీరనుకొంటున్నారు? తన కుమారుని పెంచేందుకు దేవుడు యోసేపు లాంటి వ్యక్తిని ఎంచుకోవడంలో ఆశ్చర్యమేమి లేదు!

యోసేపు మరియను, ఆమె అవసరాలను తనకంటె ముందు పెట్టాడు (లూకా2:1-20). అందుకే తాను గర్భిణి అయినప్పటికీ అతనితో పాటు బెత్లేహేము వెళ్లేందుకు కూడా సిద్ధపడింది, ఐగుప్తుని విడిచి నజరేతుకు తిరిగివెళ్లమని, నజరేతులో తమను గురించి ఇంకా విమర్శలు సద్దుమణగక ముందే, యోసేపు ద్వారా దేవుడు మాట్లాడగానే, యోసేపుతో నజరేతుకు వెళ్లేందుకు సిద్ధపడింది ఈ కారణం చేతనే మత్త 2:13-23). బైబిలు అంతటిలో నేటి భర్తలందరికీ ఆదర్శం, యోసేపు అని నేను భావిస్తాను.

**అబ్రాహాము మరియు శారా:** :అందరు భర్తలు యోసేపు వలే ఉండరుగదా! అబ్రాహాము అందుకు విరుద్ధమైనవాడు. అబ్రాహాము శారాలను మొదట మనం కలుసుకున్నప్పుడు (ఆది 11:27-30) వారు మంచి దంపతులు అనుకుంటాం తెలియని దేశానికి అబ్రాహాముతో పాటు వెళ్లేందుకు పెట్టే బేలా సర్దుకుని సిద్ధపడేందుకు శారా ఎదురుచెప్పలేదు (ఆది 12:1-5). అయితే కొద్దికాలానికి

సమస్యలు తలెత్తాయి. వారు వాగ్దాన దేశానికి రాగానే, అక్కడ కరువుతాండవించింది. దేవుని యందు నమ్మకముంచి అక్కడే ఉండిపోక, అబ్రాహాము స్వంత నిర్ణయం తీసికొని ఐగుప్తుకు వారు వెళ్లిపోయారు. శారా అరవైయేండ్ల వయస్సులోకూడా అందంగా ఉండుట వలన, ఫరో తనను చంపి శారాను భార్యగా చేసుకుంటాడేమో అని అబ్రాహాము భయపడి, తాము భార్యభర్తలమని చెప్పవద్దని, నీవు నా సహోదరివి అని చెప్పుమని అబ్రహాము శారాతో చెప్పాడు (ఆది 12:10–20). శారా ఫరో ఇంటికి తీసికొని పోబడింది. అబ్రాహాముకు ప్రాణగండం తప్పింది గాని శారా ఏమనుకొని ఉంటుంది? అబ్రాహామే శారాను కాపాడాల్సి పోయి అబ్రాహాము కాపాడేందుకు శారా త్యాగం చేసింది. భర్త ప్రేమలో భద్రంగా ఉన్నాను అని భార్య అనుకోవాలి. ఆమె సంరక్షింపబడాల్సి ఉంది. అయితే శారా వాటికి నోచుకోలేదు. అబ్రాహాము తన భద్రతే చూసుకున్నాడు గాని శారా భద్రతను పట్టించుకోలేదు. దురదృష్టకరమైన విషయమేమిటంటే, ఇలా ఒక్కసారి జరగలేదు, అనేకమార్లు జరిగింది. ఇరవై సంవత్సరాల అనంతరం ఇలాగే జరిగింది (ఆది 20:1–18). అబ్రాహాము ఎప్పుడు శారాను సంరక్షించలేదు, ఎప్పుడు తనక తానే సంరక్షించుకున్నాడు.

అబ్రాహాము ఎలాగు తన్ను సంరక్షించలేకపోవుచున్నాడని శారా భావించి పరిస్థితిని తన చేతిలోకి తీసుకుంది. ఎందుకంటే, అబ్రాహామును నమ్మలేకపోయింది. దేవుని నుండి వచ్చిన దూతలు మాట్లాడుచుండగా గుడారం ద్వారం మాటున వుండి వింటూవుంది (ఆది 18:10). హాగరు ద్వారా తనకు సంతానం కలుగునేమో అని అబ్రాహాము నొద్దకు హాగరును పంపించే ఏర్పాటు చేసింది (ఆది 16:13) ఆ తరువాత హాగరును బట్టి అసూయచెంది, మనస్సు గాయపరచబడ్డాక, హాగరును దూరంగా పంపివేయమని అబ్రాహాముతో చెప్పింది. (ఆది 16:4–6) రాబోయే కుమారుని గురించి దేవుని ప్రవచనాన్ని విని నవ్వింది కూడా శారా (ఆది18:9–15). ఇస్సాకు పుట్టాక, అతని అవసరాలను తనభర్త తీర్చలేక పోతున్నాడని, అతని ప్రాముఖ్యత తగ్గిందని భావించింది. అందువలన బలమైన స్త్రీకి లోబడి ఉండేలా ఇస్సాకును తయారు చేసింది. యాకోబు వరకు ఈ ఒరవడి ఇలాగే కొనసాగింది. ఇష్మాయేలును దూరంగా త్రోలివేసేలా చేసింది. శారా (ఆది 21:8–13). వీటన్నింటిని బట్టి అబ్రాహాము విషయంలో దేవుడు పనిచేయడం ఆరంభించి, ఇస్సాకును బలి ఇవ్వమని చెప్పాడు ఈ విషయాన్ని

శారాతో అబ్రాహాము చెప్పలేదనిపిస్తుంది (ఆది 22:1-3). అబ్రాహాము తన భద్రతను, క్షేమాన్నే ముందుగా పెట్టుకొనుట ద్వారా సంబంధాలు ఎంతగా దిగజారిపోయోవో చూడండి!

పురుషులారా, మీరు యేసేపులా ఉన్నారా? అబ్రాహాములా ఉన్నారా? నీవు ఎవరిలాగా వున్నావని నీ భార్య అంటుంది? మరియ విషయంలో యోసేపు చేసినట్లు ఖరీదెంతైనా భార్యను సంరక్షిస్తాడు. మా ఆయన అని ఆమె అంటుందా లేదా శారా విషయంలో అబ్రాహాము చేసినట్లు నీ అవసరాలనే ముందుచూసుకునేవాడివి అని అంటుందా? మొట్టమొదట, నీ భార్య ఎలాంటిదో అడగాల్సిన అవసరం ఉండొచ్చు, ఒకవేళ ఆమె శారాలాంటిదైతే, ఆమెకు నీ మీద నమ్మకం పుట్టించుటకు, భద్రతా భావన కలిగించుటకు నీవు ఏమి చేయాల్సి వుంది!

ఒకవేళ ఆమె మరియ అయితే - గొప్పవిషయం అంత నీ గొప్పతనమే అనుకోకముందు ఒక నిముషమాగుము. ఆమె త్యాగపూరితమైన ప్రేమను బట్టి, సంరక్షణను బట్టి ఆమె మరియనా లేదా, నీవు ఆమె పట్ల ఏ విధంగా ప్రవర్తించినా ఆమె దేవునియందు నమ్మిక ఉంచి భరించుటవలననా?

నీవు ఎదుగుచున్నప్పుడు, నీ తల్లిదండ్రుల నుండి ఎలాంటి మాదిరిని నీవు నేర్చుకున్నావు? నీ తండ్రి అబ్రాహాములాంటివాడా? లేదా యోసేపు లాంటివాడా! నీ తల్లి శారా లాంటిదా లేదా మరియ లాంటిదా? నీ బిడ్డలకు నీవు ఏమి బోధిస్తావు? అబ్రాహాము ఇస్సాకు నీ భద్రతే ముఖ్యం అని నేర్పించాడు. నీ మాదిరిని బట్టి నీ బిడ్డలు అదే నేర్చుకుంటారు?

నీ ప్రేమలో నీ భార్య సురక్షితంగా ఉన్నాననుకోవాలంటే ఏమిచేయాలి? ఆమె పట్ల నీ ప్రేమను చూపించుటకు ఏమి చేయాలి? కఠిన శ్రమనుండి, ఇంట్లో భయట ఆమె ఎదుర్కొంటున్న విమర్శల నుండి, తల్లిని గౌరవించని బిడ్డల నుండి ఆమె మంచి తనాన్ని సొమ్ము చేసుకోవాలని చూసే వారినుండి ఆమెను ఏ విధంగా కాపాడగలవు? మరియలాంటి భార్య దొరికితే మంచిదనుకుంటాం. అలాగే యోసేపు లాంటి భర్తలు కావాలనుకోవడం కూడా సహజమే. అయితే మనం యోసేపులా మారితేనే మన భార్యలు మరియలవలె మారుతారు.

## ఎ. త్యాగపూరితమైన ప్రేమంటే ఏమిటి?

భర్తలందరు యోసేపువలె ఉండాలని దేవుడు కోరుతున్నాడు. యేసు వారిని ప్రేమిస్తున్నట్టుగా వారి భార్యలను ప్రేమించాలి అని ఆజ్ఞాపించబడ్డారు. “పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి, అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి... దాని కొరకు తన్ను తాను అప్పగించుకొనెను” (ఎఫెసీ 5:25).”

మెట్టుకు మీలో ప్రతి పురుషుడును తననువలె తన భార్యను ప్రేమింపలెను, భార్యయైతే తన భర్తయందు భయము కలిగియుండునట్లు చూచుకొనవలెను” (ఎఫెసీ 5:33). ఇదొక ఆజ్ఞ, దానికి లోబడకపోతే వారు దేవునికి అవిధేయత చూపుచున్నారని అర్థం.

**భేషరతు ప్రేమ - నిర్వచనము :** నూతన నిబంధనలో ప్రేమను వర్ణించుటకు రెండుపదాలు వాడారు. ఒకటి, ‘ఫిలియో’ – గ్రీకు భాషలో ఈ పదానికి అర్థం. ఒక వ్యక్తి చేసే దానిని బట్టి లేదా చేయని వాటిని బట్టి ఇష్టపడడం. ఇది షరతులతో కూడిన ప్రేమ. వారు చేస్తున్న దానిని బట్టి వారిని మనం ప్రేమిస్తాం. ఈ రకమైన ప్రేమను అనేక మంది భార్యభర్తల మధ్య చూస్తాము. వారు గాయపరచబడినప్పుడు లేదా నిర్లక్ష్యానికి గురైనప్పుడు వారిద్దరి మధ్య ఏ మాత్రం ప్రేమ ఉండదు. దేవుడు మనపట్ల చూపించిన ప్రేమ ఇలాంటిది కాదు. ఇలాంటి ప్రేమతో వివాహబంధం గట్టిపడదు. పాప స్వభావం ఇంకా మనుష్యుల్లో వుంది గనుక పొరపాటు చేస్తారు, ఒకరినొకరు గాయపరచుకుంటారు, మన స్పర్థలు తలెత్తుతాయి. ఇలాంటి వున్నప్పటికీ దేవుడు ఎలాగు వారిని ప్రేమిస్తున్నాడో ఆ విధంగా భర్తలు భార్యలను ప్రేమిస్తూ ఉండాలి.

గ్రీకు భాషలో ప్రేమకు వాడబడిన మరోపదం ‘అగాపే’ భేషరతు ప్రేమ. ఒక వ్యక్తి ఏమిచేసినా, చేయకపోయినా, పాపంలోవున్నా, ఓటమిపాలైనా ప్రేమించేది అగాపే. అందరిపట్ల దేవుడు చూపించే ప్రేమ అగాపే ప్రేమ (1 యోహాను 4:8–16).

పాతనిబంధనలో, భేషరతు ప్రేమను హోషేయ అనే ప్రవక్త గోమేరు అనే స్త్రీని పెండ్లిచేసుకొని చూపించాడు. అతడు ఆమెను ఎంతో నమ్మకంగా ప్రేమించినప్పటికీ, ఆమె అతని విడిచి వెళ్లింది (హోషేయా 1–2 అధ్యా).

పరపురుషుల వలన పిల్లలను కని, ఇతర పురుషులతో జీవించింది. కొంత కాలానికి ఆమె బానిసగా మారింది. హోషేయా ఈ విషయాన్ని తెలుసుకొని, ఆమె యొద్దకు వెళ్లి, ఆమెను తిరిగి తన భార్యగా చేర్చుకున్నాడు. ప్రజలు పాపం చేసి, తనను విడిచివెళ్లినప్పటికీ, దేవుడు వారిని ఏ ప్రేమతో ప్రేమిస్తున్నడో చూపించేందుకు హోషేయాను వాడుకున్నాడు. వారు దేవుని ప్రేమించేలా పునరుద్ధరిస్తాడు. ఇదే భేషరతు ప్రేమ, తన ప్రజలను దేవుడు ప్రేమించే విధమిది. భార్య భర్తల మధ్య ఇలాంటి ప్రేమే ఉండాలని దేవుడు కోరుతున్నాడు.

నీ భార్యను భేషరతుగా ప్రేమించుట అనగా మరే స్త్రీతోగాని, నీ తల్లితోగాని ఆమెను పోల్చకండా ఉండుట. నిన్ను మరో పురుషునితో ఆమె పోల్చితే నీ కిష్టం ఉండదు కదా! ఆమె రూపు రేఖలనుగాని మరో స్త్రీతో పోల్చి చూడకూడదు. ఆమె ఎలాగుంటే అలాగే ఆమె ఎలా వండితే ఆ వంటనే ప్రేమించాలి, అదే భేషరతు ప్రేమ. యేసు నిన్ను ప్రేమించేది అలాగే, ఆయన నిన్ను మరో క్రైస్తవునితో పోల్చిచూడదు, వారికంటె నిన్ను ఎక్కువగాగాని తక్కువగాగాని ప్రేమించడు.

భేషరతుగా ఆమెను ప్రేమించుట అంటే, నీ వలె ఆమె ఆలోచించాలి, పనిచేయాలని అని భావించకుండుట. స్త్రీలు పురుషులకంటె భిన్నంగా ఉంటారు. (1 పేతురు 3:7–'బలహీనమైన ఘటం'). వారి అవసరాలు, విశేషంగా ఉ ద్వేగపరమైనవి, భిన్నంగా ఉంటాయి. వారి కుటుంబాలను నడిపించుటలో తమ భర్తలు దేవుని నడిపంపును అనుసరిస్తున్నారని భార్యలు గ్రహించాల్సిన అవసరం ఉంది. తాము ప్రేమించబడుచున్నారని, తమకు ప్రాధాన్యత ఉందని వారికి తలియాల్సిన అవసరం ఉండాల్సిన అవసరం ఉంది. వారి భర్తలు వారిని సంరక్షిస్తారని, శ్రద్ధ చూపిస్తారని గ్రహించాల్సి ఉంది. వారు మాట్లాడేటప్పుడు శ్రద్ధగా వింటారు అనే సంగతి వారికి తెలియాల్సిన అవసరం ఉంది. ఆమె అవసరాలు నీ అవసరాలకంటె భిన్నంగా ఉంటాయి. ఆమె వాస్తవముగా ఎలాగుందో అలాగే అర్థం చేసుకోవాల్సి వుంది.

**భేషరతు ప్రేమ వర్ణించబడింది:** 1 కొరింథీ 13:4–7 వచనాలలో దేవుడే ఇలాంటి ప్రేమను వర్ణించాడు. "ప్రేమ దీర్ఘకాలము సహించును, దయచూపించును, ప్రేమ మత్సరపడదు; ప్రేమ డంబముగా ప్రవర్తింపదు; అది ఉప్పొంగదు; అమర్యాదగా నడువదు; స్వప్రయోజనమును విచారించుకొనదు; త్వరగా కోపపడదు; అపకారమును మనస్సులో ఉంచుకొనదు; దుర్నీతి విషయమై సంతోషపడక

సత్యమునందు సంతోషించును. అన్నిటిని తాళుకొనును, అన్నిటిని నమ్మును, అన్నిటిని నిరీక్షించును; అన్నిటిని ఓర్చును" భేషరతుల ప్రేమంటే ఇదే.

మొదటిగా, ప్రేమ సహించును, ఎదుటి వారు పరిపూర్ణంగా ఉండాలని కోరదు, దేవుడు సహించినట్లు సహించును దయచూపించును, మంచి సమరయుని ఉపమానంలో (లూకా 10:30-37) యేసు బోధించిన విధంగా ఒక వ్యక్తి మన సహాయానికి పాత్రుడా, అపాత్రుడా అని ఆలోచించకుండా మంచి చేస్తూ పోతుంది భేషరతు ప్రేమ. భేషరతు ప్రేమ మత్సరపడదు లేదా అసూయపడదు. వారి జీవితంలో వివాహంలో దేవుడు సమకూర్చిన వాటితో సంతృప్తి చెందుతుంది. డంబముగా ప్రవర్తించదు ఎందుకంటె, స్వార్థపూరితమైనదికాదు, డంబము లేదు గనుక నేను మంచి భర్తను లేదా భార్యను అని ఒకరునొకరు గొప్పలు చెప్పుకోదు. అయితే భేషరతు ప్రేమ యేసువలె దీనత్వాన్ని కలిగి ఉంటుంది (ఫిలి 2:3-4) తమనే పట్టించుకోవాలని కోరుకోరు. అదనంగా, ప్రేమ ఉప్పొంగదు. మర్యాదగా నడుచుకుంటుంది, బంగారు నియమంతో నడుచుకుంటుంది. "మనుష్యులు మీకేలాగున చేయవలెనని మీరు కోరుదురో అలాగు మీరును వారికి చేయుడి" (లూకా :6:31). భేషరతు ప్రేమ స్వప్రయోజనాన్ని కోరుకోదు. స్వార్థపూరితంగా వ్యవహరించదు. దానికి బదులు సేవకునిలా, తనకు ఇతరులు ఏమి చేయగలరు అని ఆలోచించకుండా తాను ఇతరులకు ఏమిచేయగలనో ఆలోచిస్తుంది. ఇది వివాహంలో విశేషంగా నిజము -భార్య భర్తలు ఒకరి అవసరాలకంటే ఇంకొకరి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. దేవుని అగాపే ప్రేమ త్వరగా కోపపడదు. తన పంతాన్ని నెగ్గించుకొనుటకు ఇతరులను గాయపరచదు. తమకు కావలసిన వాటిని పొందుటకు తల్లిదండ్రులు కోపాన్ని వాడటాన్ని అనేకసార్లు చూస్తాము. బిడ్డలు కూడా అలాగే చేయాలని అనుకుంటారు గాని దేవుడు మనతో అలా వ్యవహరించడు. దేవుడు వ్యవహరించినట్లు మనం కూడా వ్యవహరించాలి. మనం కోరిన విధంగా పరిస్థితులు తీసినప్పుడు మనం వ్యక్తిని క్షమించి, అవకాశాన్ని మనసులో పెట్టుకోకూడదు. మనం అడగకముందే దేవుని ప్రేమ క్షమించినట్లు ఆయన మన పాపాలను జ్ఞాపకం పెట్టుకోడు (యిర్మీయా 31:34; హెబ్రీ 8:12, 10:17). వాటిని భవిష్యత్తులో వాడడు. మనం యేసువలె ఉండాలి, మన జీవిత భాగస్వామి చేసిన తప్పిదాలను జ్ఞాపకం పెట్టుకోకూడదు. నిజమైన ప్రేమ దుర్నీతి విషయంలో సంతోషపడదుగాని సత్యమునందు సంతోషించును(6వ). మనలను

గాయపరచిన వారికి ఏదైనా చెడు జరిగితే మనం సంతోషించకూడదు. మన జీవిత భాగస్వామి తప్పుచేసిన, ఓటమిపాలైనా సంతోషించకూడదు. దేవుడు మనపట్ల అలాగు వ్యవహరించడం లేదు. దేవుడు ప్రేమించిన విధంగా ప్రేమించాలి, నిజమైన ప్రేమ సంరక్షిస్తుంది. యోసేపు మరియను సంరక్షించినట్లు పొలములో పనిచేస్తున్నప్పుడు (రూతు 2:5-17) బోయజు రూతును సంరక్షించినట్లు, ప్రేమ ఎల్లప్పుడు, కొన్నిసార్లు కాదు, సంరక్షించును, తేలికైనప్పుడు, తీరికైనప్పుడు కాదు. భేషరతు ప్రేమ ఎలాంటి పరిస్థితిలో కూడా సంరక్షిస్తుంది. మరో విషయం ఏమిటంటే, భేషరతు ప్రేమ నమ్ముతుంది. ఒక వ్యక్తితో వున్న మంచిని నమ్ముతుంది, ప్రోత్సహిస్తుంది, మెచ్చుకుంటుంది. ఎల్లప్పుడు నిరీక్షిస్తుంది, శ్రేష్ఠమైన వాటికోసం వెదుకుతుంది. మరో అవకాశాన్నిస్తుంది. ఆశవదులుకోదు, తుదివరకు కనిపెడుతుంది. ఎలాంటి సమస్యను, కష్టాన్నైన ఎదుర్కొంటుంది. నీ జీవిత భాగస్వామి కష్టసమయాల్లో ఉంటే మరింత సన్నిహితంగా ఆదరించాలి. ఎందుకంటె ప్రేమ ఎప్పుడు ఓడిపోదు. నీవు ప్రేమించే వారిని నిరాశపరచదు. దానికి బదులు, బలపరుస్తుంది, ప్రాధాన్యతనిస్తుంది. అనగా, వారు ఎలాగున్న వారిని ప్రేమిస్తూ ఉండాలి. ప్రేమతో ఎలాంటి వివాహ సంబంధాన్నైనా బలపరుచుకోవచ్చు ఎందుకంటే ప్రేమ నైపుణ్యంకంటే శిక్షణకంటె, తలాంతులకంటే, సామర్థ్యంకంటె ముఖ్యమైనది. ప్రేమే అన్నిటికంటే శ్రేష్ఠమైనది (13వ) యేసు నిన్ను ప్రేమించుచున్నట్లు నీ భార్యను ప్రేమింపుము. - "పురుషులారా, మీరు మీ భార్యలను ప్రేమించుడి; క్రీస్తు సంఘాన్ని ప్రేమించి తనకు తాను అప్పగించుకొనిన విధంగా (ఎఫెసీ5:25). యేసు సంఘాన్ని ప్రేమించడం మాత్రమే కాదు దాని కోసం తనకు తాను అప్పగించుకొనెను" (ఎఫెసీ 5:25). తన వధువైన సంఘం కోసం సమస్తాన్ని ధారపోశాడు. భర్తలు కొన్నిసార్లు స్వార్థపరులు, అహంభావులుగా మసలుకుంటారు. ఎప్పుడు తమ సుఖాన్నేకోరుకుంటూ, భార్యలు తమకు సేవచేయాలనుకుంటారు. అలా నడుచుకోకపోతే వారు ఫిర్యాదు చేస్తారు. నా భార్య మంచిగా నడుచుకుంటేనే నేను మంచిగా ఆమెతో నడుచుకుంటాను అని కొందరు భర్తలు అంటారు. ఇలా గుండాలని యేసు మనకు బోధించలేదు. ఆయన మనలను ఎంతో ప్రేమించాడు. గనుకనే సమస్తాన్ని ధారపోశాడు. ఆయన మన కోసం తన ప్రాణాన్ని సహితం ఇచ్చేశాడు. భార్యకోసం ఎంత త్యాగం చేస్తే భర్త అంత ప్రేమను కనబడరుస్తున్నట్లు యేసు మనకోసం సమస్తాన్ని

వదులుకున్నాడు, అలాంటి మాదిరినే భర్తలు తమ భార్యలపట్ల అనుసరించాల్సివుంది.

కొన్నిసార్లు, వారి భార్యల కోసం తాముకూడా త్యాగం చేస్తున్నాము అని అనుకుంటారుగాని మన భార్యలకు అవసరమైనదానితో మరియు యేసు మన కోసం చేసిన దానితో పోల్చిచూస్తే అది చెప్పుకోదగినదికాదు. దేవుడు మనపట్ల చూపించే ప్రేమతో ప్రేమిస్తున్నాము అంటే, దేవునిలాంటి ప్రేమను మనం కలిగి ఉండాలి. యేసు "తనకు తాను మనకోసం అప్పగించుకొనెను" ఎఫెసీ 5:25). పరలోకాన్ని విడిచి, మనకోసం శ్రమలనుభవించుటకు, మనం పొందవలసిన నిత్యనరకం నుండి మనలను తప్పించుటకు సిలువపై బలియైయ్యాడు. నిజమైన త్యాగం అంటే అది. ఆయన తన కోసం కాక మనకోసం చేశాడు. దాని నుండి తానేమో పొందుతానని కాదు ఆయనను ప్రేమించేందుకు మన మేమి చేయకముందే దానిని మనకోసం చేశాడు. కాబట్టి పురుషులారా, మనం కూడా అలాంటి ప్రేమనే చూపించాలి, మీ భార్యలు దానికి పాత్రులు అని భావించక ముందే ఆ పనిచేయాలి.

సిలువపై బలియాగం కావాలనుకోలేదు యేసు, దానికి భిన్నంగా భావించారు (మార్కు 14:36; లూకా 22:42). తమ భార్యలపట్ల భేషరతు, త్యాగపూరిత ప్రేమను చూపించాలనే భావన కలిగేంతవరకు భర్తలు వేచిచూడకూడదు. ఏది ఏమైనప్పటికీ అలాంటి ప్రేమను చూపిస్తూనే ఉండాలి. నీవు ప్రేమించే విధంగా నీ భార్య యేసు ప్రేమను చూస్తుందా? నీవు ఆమెను ప్రేమించే విధానం చూస్తే ఆమె పట్ల యేసు ప్రేమను సరిగ్గా అర్థం చేసుకోగలుగుతున్నాను అని ఆమె అనగల్గుతుందా? దేవుడు భర్తల నుండి ఆశించేది అదే. కాపరిగా ఉండుట కంటె అలాంటి భర్తగా ఉండడమే దేవునికి ఇష్టం. వాస్తవానికి, మనం ఆ విధంగా చేయలేకపోయినా, చేయుటకు ఇష్టపడకపోయినా, మనం కాపరులుగా ఉ ండకూడదు. (1 తిమో 3:2, 4-5; తీతు 1:6; 2-6; ఎఫెసీ 5-22-23; 1 పేతురు 3:1-7; ఆది 2:23-24). తన్నుతాను తగ్గించుకునే ప్రేమ త్యాగానికి దీనత్వానికి అవసరాలు- మనకోసం తనకుతాను త్యాగం చేయుటకు యేసు తన్నుతాను తగ్గించుకొనెను. ఆయనే మన మాదిరి." క్రీస్తు యేసునకు కలిగిన ఈ మనస్సు మీరును కలిగియుండుడి ఆయన దేవుని స్వరూపముకలిగిన వాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడదని భాగ్యమని యెంచుకొనలేదుగాని, మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపము ధరించుకొని

తన్నుతానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను" (ఫిలి 2:5-8). యేసు నీ కోసం త్యాగం చేసిన వాటన్నింటిని గురించి తలపోయుము. నీవు నీ భార్యకోసం చేసిన త్యాగం దానితో పోల్చితే ఎంత? నీ భార్య నిన్ను వివాహం చేసుకున్నందుకు ఎంత త్యాగం చేసింది? మనకోసం మన భార్యలు వారికోసం మనం చేసిన దానికంటె అధిక త్యాగం చేయాలని తరచుగా మనం కోరుకుంటాం. అయినా, దేవుడు తనలా మనము ఉండి సమస్తాన్ని విడిచిపెట్టాలని కోరుతున్నాడు.

మన కోసం చనిపోయేటంతగా యేసు మనలను ప్రేమించాడు. ఆమె కోసం నీవు చనిపోయేటంతగా నీ భార్యను నీవు ప్రేమిస్తున్నావా? ఆమె కోసం అనుదినం త్యాగం చేస్తూ ఉండగా ప్రతిరోజు కొంచెం కొంచెం చనిపోయేటంతగా ఆమెను నీవు ప్రేమిస్తున్నావా? యేసు మనకోసం సమస్తాన్ని త్యాగం చేసినప్పుడు, ఆ విషయమే మనకు తెలియదు, దాని ఖరీదెంతో ఇప్పటికీ మనకు తెలియదు. ఆమెకోసం నీవెంత త్యాగం చేస్తున్నావో నీ భార్యకు తెలియకపోవచ్చు అయినా, యేసుకు తెలుసు, మనకు కావలసింది అదే కదా! తన భార్యకు భేషరతు ప్రేమను చూపిస్తూ, త్యాగ పూరితంగా ప్రేమిస్తున్న వ్యక్తిని దేవుడు ఘనపరుస్తాడు. యేసు తనతో వ్యవహరించు తీరును తన భార్యతో వ్యవహరిస్తూ తనకుటుంబంతో దేవుని సేవించు వ్యక్తి దేవుడు గౌరవిస్తాడు. దేవుడు భిన్నతంగా చెబుతున్నాడు. యేసు మలను సేవిస్తున్నట్లు మన భార్యలను సేవించాడు. ఘనమైన విషయము అలా చేయుట మనం ఆయలా మారుతాం. భార్యకు సేవచేయడం అవమానకరము భార్యే భర్తకు సేవచేయాలని కొందరనుకుంటారు. కొన్ని సంవత్సరాల క్రితం అమెరికాలో గొప్ప ప్రఖ్యాతిగాంచిన, జయశీలిమైన వ్యక్తి పరిచర్య చేస్తుండెను. అతని భార్య అల్జిమేర్స్ అనే రోగంతో బాధపడుతూ మంచం పట్టింది. జ్ఞాపకశక్తిపూర్తిగా దెబ్బతింది, తన భర్తను కూడా గుర్తుపట్టలేని దుస్థితిలో ఆమె ఉండెను. అయినా ఆ సేవకుడు అతి ప్రాముఖ్యమైన పరిచర్యకు రాజీనామా చేసి ఆమెతో ఉండిపోయాడు. ఆమెకు పరిచర్య చేయసాగాడు. తాను తన భర్తయని ఆమెకు తెలియకపోయినా, అతడు ఆమె కోసం సమస్తాన్ని విడిచిపెట్టాడు. అలా ఎందుకు చేశావు అని అడిగితే, తన భార్యకు పరిచర్య చేయడం ఘనమైనపని అని బదులిచ్చాడు. అతడు యేసు మాదిరిని అనుసరించాడు. మంచికాపరిగా ఉ

ండుట కంటె మంచి భర్తగా ఉండుట ముఖ్యమని అతనికి తెలుసు.

నిన్నువలె నీ భార్యను ప్రేమించుము."మెట్టుకు మీలో ప్రతి పురుషుడును తనను వలె తన భార్యను ప్రేమింపవలెను" (ఎఫెసీ 5:33). మనలను మనం భేషరతుగా ప్రేమించుకుంటాం. మనమేదైనా తప్పుచేస్తే, పొరపాటు చేస్తే, బాధపడతాము, కాసేపటికి మరిచిపోయి ముందుకు సాగిపోతూ ఉంటాం. మనమేది చేసినప్పటికీ మనలను మనం ఆమోదించుకుంటాం అలాగే మనవలె మన భార్యలను మనం ప్రేమించాలి (ఎఫెసీ 5:33). మన భార్యల లోటుపాట్లు తెలియదన్నట్లుగా నటించడం కాదు, వాటిని గుర్తెరిగినవారమై ప్రేమించాలి. వారేమై వున్నప్పటికీ ప్రేమిస్తూనే ఉండాలి. మన భార్యలను ఎల్లప్పుడు ఇష్టపడాలని దేవుడు ఆజ్ఞాపించడం లేదు. ఎందుకంటే కొన్నిసార్లు వారు చేస్తున్నది మనకు ఇష్టం ఉండదు. అయితే ఎల్లప్పుడు వారిని ప్రేమించమని చెబుతున్నాడు. మనం చేస్తున్న వాటిని దేవుడు ఎల్లప్పుడు ఇష్టపడదు గాని ఆయన మనలను ఎప్పుడూ ప్రేమిస్తున్నాడు. నిన్నువలె ఆమెనుతో వ్యవహరించాలి. ఇతరులు ఏ విధంగా వ్యవహరించాలని నీవు కోరుకుంటావో, వారితో కూడా నీవు ఆ విధంగా వ్యవహరించాలి (లూకా 6:31).

స్త్రీ స్పందిస్తుంది. ఆమెను ప్రేమపూర్వకంగా, దయతో చూసుకుంటే ఆమె కూడా అలాగే స్పందిస్తుంది. ఒకవేళ ఆమె గాయపరచబడితే, నిర్లక్ష్యం చేస్తే ఆమె కూడా అలాగే స్పందిస్తుంది. వారి భార్యల విషయమై దేవుడు భర్తలనే బాధ్యులంగా ఎంచుతారు. ఒక పురుషుడు తన భార్యను ప్రేమతో, గౌరవంతో వ్యవహరిస్తే, ఆమె అదే విధంగా వ్యవహరిస్తుంది. మనలను ప్రేమించుటకు యేసు ముందు చొరవచూపినట్లు ఆయనను మనం ప్రేమ చూపిస్తూ స్పందించునట్లు మనలను ఏ విధంగా చేరుకున్నాడో, అదే విధంగా, భర్తలైన వారు భేషరతు, త్యాగపూరితమైన ప్రేమతో భద్రతా భావనను కలిగించేందుకు చొరవచూపాలి. అప్పుడు వారు కూడా అదే మాదిరి స్పందిస్తారు. గుర్తుంచుకొనుము –"భార్య దొరికినవానికి మేలు దొరికెను. అట్టివారు యెహోవా వలన అనుగ్రహము పొందిన వాడు"(సామె 18:22). "యెహోవా యందు భయభక్తులు కలిగిన స్త్రీ కొనియాడబడును"(సామెత 31:30). "గుణవతియైన భార్య దొరుకుట అరుదు అట్టిది ముత్యముకంటె అమూల్యమైంది" (సామెతలు 31:10). నీ కోసం ఆమె ఎలా మారగలదు అని భావించకుము. ఆమె కోసం నీవు ఎలా మారగలవో అది ఆలోచించుము.

## బి. ఎందుకు త్యాగపూరిత ప్రేమను చూపించాలి?

వారి భార్యలపట్ల భర్తలు త్యాగపూరిత ప్రేమను చూపించాలని కోరుతూ అనేక కారణాలను చూపిస్తున్నాడు.

**భర్త మేలు కోసమే:** కాపరి తన గొర్రెలను సంరక్షించాలి, నడిపించాలి, మార్గదర్శకం చూపించాలి ఇది కాపరి బాధ్యత. నీ సంఘంలో వున్న ప్రజలే నీ గొఱ్ఱెలు అయినా నీ ముఖ్యమైన గొఱ్ఱె ఎవరో నీకు తెలుసా? ఎక్కువ డబ్బు ఇచ్చేవారు లేదా ఎక్కువగా ఫిర్యాదు చేసే వారుకాదు. ఆమె నీ భార్య! ఆమె యే నీ మొట్టమొదటి గొఱ్ఱె (1తిమో 3:2; 4-5; తీతు1:6; 2:6; ఎఫెసీ 5:22-23; 1 పేతురు 3:1-7; ఆది 2:23-24). ఒకవేళ ఒక వ్యక్తి మంచి భర్తకాకపోతే అతడు కాపరిగా పనికిరాడు!

సంఘ నాయకుల అర్హతలు పట్టికలో పౌలు కాపరి ఎలాగుండాలో వివరించాడు. తన ఇంటివారిని బాగుగా ఏలువాడై యుండవలెను (1 తిమో 3:4-5). సంఘం కంటె నీ ఇంటిని నడిపించుటే కష్టమైన పని. యేసువలె మారుటకు భర్తలకు శిక్షణ ఇచ్చుటకు, బోధించుటకు నీ కుటుంబంలోని సంబంధాలను విశేషంగా నీ భార్యతో గల సంబంధాన్ని దేవుడు వాడుతాడు. పురుషులు ప్రేమను, సహనాన్ని, త్యాగాన్ని వివాహంలోనే నేర్చుకుంటారు.

సంఘపరిచర్యకంటె కుటుంబమే అతి ప్రాముఖ్యమైనదని దేవుడు చెప్పడానికి కారణం, మన జీవితంలో దేవుడు ముఖ్య లక్ష్యం మనలను యేసు సారూప్యంలోనికి మార్చుటే. పరిచర్యలో దేవుని కొరకు ఒక పాస్టర్ చేయు వాటన్నింటి కంటె ఇది ముఖ్యమైనది. మనం చెప్పేది, చేసేది క్రీస్తులా మారేటందుకు ఉపయోగపడకపోతే ప్రపంచంలోనే శ్రేష్ఠమైన సంఘం ఉండుటలో ప్రయోజనం ఏమి ఉండదు. భేషరతు ప్రేమను చూపించుటకు ఒక కాపరి తనకు తాను త్యాగం చేసుకున్నప్పుడు, తనను గాయపరచినందుకు తన భార్యను శిక్షించాల్సివచ్చినప్పుడు, ఆమె అవసరాలకే మొదటి ప్రాధాన్యత నిచ్చినప్పుడు యేసులా ఉండేందుకు నేర్చుకుంటున్నాడు. మన పరిచర్యలో వాటిని అన్వయించుకునేలా వీటిని వివాహంలో నేర్చుకోవలసింది ఉంది. మన భార్యలతో గల సంబంధంలోనే వీటిని నేర్చుకోగలము. కాబట్టి ఆ విధంగా, యేసువలె మారుతాము.

నీ భార్యతో నీవు వ్యవహరించిన విధంగానే నీ సంఘంతో నీవు వ్యవహరిస్తావు.

నీవు యజమానిగా నీ ఇంటిని ఏలుచుంటే సంఘాన్ని కూడా ఆ విధంగా ఏలుతావు. సరైనది చేయకుండా, ఇతరులు ఏమనుకుంటారో అనే భయంతో నీవు మసలుకుంటే సంఘంలో కూడా ఆ మాదిరిగా ఉంటావు. నీవనుకొనిన విధంగా పరిస్థితులు ఉండకపోతే నీవు కోపగించుకుంటే సంఘంలో కూడా ఆ విధంగానే మసలు కుంటావు.

పురుషుని జీవితంలో భార్య ఎంత ముఖ్యమైన భాగమంటే, ఆమెను ప్రేమతో చూసుకుంటే తన్నుతాను ప్రేమతో చూసుకున్నట్లే అనికూడా దేవుడు చెబుతున్నాడు (ఎఫెసీ 5:28). ఆమె ఎంత బలమైన, పరిపక్వత చెందిన క్రైస్తవురాలైతే, భర్తకు ఆమె వలన అంత లాభం చేకూరును, కాబట్టి, ఆమె ఎదుగుదలకు సహాయపడుట భర్తకు ఎంతో లాభం.

అంతేగాక, యేసు నిన్ను ప్రేమిస్తున్నట్లు నీవు నీ భార్యను ప్రేమిస్తే, క్రీస్తులా మారుటకు సహాయపడటగలదు (ఎఫెసీ 5:26-27). దేవుడు కోరిన విధంగా భర్త తన భార్యను ప్రేమిస్తే భర్త యేసువలె ఎదుగుతాడు. చూడవలసిన విధంగా భర్త తన భార్యను చూడకపోతే, అతని ప్రార్థనలకు అంతరాయం కలుగును అని పేతురు  చెబుతున్నాడు (1 పేతురు 3:7) నీతో, నీ భార్యతో నీ సంబంధాలు సరిగ్గా లేకపోతే అవి దేవునితో కూడ సరిగ్గా ఉండవు. యేసు వారిని ప్రేమిస్తున్న రీతిగా భర్తలు తమ భార్యలను ప్రేమించుట లేదు గనుక అనేకమంది పురుషులు ఆధ్యాత్మికంగా ఎదుగలేకపోవుచున్నారు. శారా అవసరాల కంటె తన అవసరాలకే ప్రాధాన్యత నిచ్చినంతకాలం అబ్రాహాముకు  ప్రాధాన్యత లేదు. కట్టాల్సిన విధంగా అతడు దేవుని బలిపీఠాలు కట్టలేదు గనుక అతడు ఆధ్యాత్మికంగా ఎదుగలేకపోయెను.

ఒకవేళ నీ భార్య ఆధ్యాత్మికంగా ఎదుగలేకపోతే, నీకు ఆమె ఆటంకం అని నీవు చెప్పొద్దు . ఎందుకంటే ఆమె ముందుకు వెళ్లుటకు ప్రోత్సహించాల్సిన బాధ్యత నీదే. ఆమె ఎదుగుతూ లేకపోతే, నిన్ను నీవు పరిక్షించుకుని, ఆమెతో నీవు ఎలా వ్యవహరిస్తున్నావో గమనించుము. యేసు ఎలా ఆమెతో వ్యవహరిస్తాడో ఆ విధంగా నీవు ఆమెతో వ్యవహరిస్తే  అప్పుడు ఆమె ఆధ్యాత్మికంగా ఎదుగుట ఆరంభిస్తుంది.

దేవుడు నన్ను అద్భుతమైన భార్యతో దీవించాడు. ఆమె లేకపోతే, నేనీ స్థితిలో ఈ నాడు ఉండేవాడినికాదు. మా వివాహం జరిగి ఎన్ని రోజులు ఎక్కువ గడుస్తుంటే

అంత ఎక్కువగా ఆమెలోని సుగుణాలను ప్రశంసించగల్గుతున్నాను, అంత ఎక్కువగా ఆమెలాంటి విశేషవరాన్ని బట్టి దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. ఆమె తెరవెనుక వుండి ఎంతో నమ్మకంగా పనిచేస్తూ వుంటుంది. నా జీవితానికి, పరిచర్యకు ఆమె సహాయం అమూల్యమైనది. ఆమె నా ప్రార్థన సహాయకురాళ్లలో గొప్పది. ఆమెనుండే నేను నా పట్ల దేవుని భేషరతు ప్రేమను గురించి నేర్చుకున్నాను. ఎందుకంటె నా పట్ల ఆ ప్రేమను ఆమెయందు ప్రదర్శింపబడెను. క్షమాపణను గురించి పలుమారులు ప్రదర్శించి చూపించింది గనుక దేవుడు తప్పక క్షమిస్తాడు అని నేను గ్రహించాను. ఆయన నమ్మకత్వంనందు నేను నమ్మిక యుంచగలను ఎందుకంటే ఆమె జీవితంలో ప్రదర్శించి చూపించింది. కుటుంబభారం, భార్య లేకపోతే జీవితంలో ఎంతో సాధించి ఉండేవారము అని కొన్నిసార్లు అనుకుంటాం వారు మన సమయాన్ని హరించి వేస్తున్నారని కోపగించుకోవచ్చును. అది నిజం కాదు. మన భార్యలే మన అతి ముఖ్యమైన పరిచర్య ఆమె అవసరాలను గురించి నేర్చుకోవడం వలన అది నా పరిచర్య నుండి దూరం చేయదు, అందుకు భిన్నంగా నన్ను పరిపక్వతలోనికి తీసికొని వచ్చుటకు అది దోహదం చేస్తుంది. ఆమె కోసమై నేనేది పెట్టుబడిపెట్టినా అనేకరెట్లు తిరిగి నేను పొందుకుంటాను. నాకంటె మరొకరికి ప్రాధాన్యత నిచ్చుట అంత తేలికైన పనికాదుగాని వివాహంలోను, పరిచర్యలోను అది ప్రాముఖ్యమైనది. నా జీవితంలో నేను నేర్చుకున్న ముఖ్యపాఠం, నేను జీవితంలో అనుభవించిన అతి గొప్ప ఆధ్యాత్మిక, ఉద్వేగపరమైన విషయం నా వివాహం నుండే కలిగింది. అవి అంత సులభం కాదు, పరిపూర్ణమైనవి కావు. ఇప్పటికీ కూడాను దీనత్వం, సేవ, విశ్వాసాన్ని గురించి సరైన వివరణ ఇవ్వగలగడం, క్షమించడం, క్షమాపణను అంగీకరించడం లాంటి వాటిని నేర్పించుటకు మాలోని అసంపూర్ణతలను దేవుడు వాడతాడు. ఈ విషయాలు పుస్తకాల నుండి నేర్చుకోలేం. కేవలం జీవితంనుండి మాత్రమే నేర్చుకోగలము.

భిన్నంగా వున్న ఇద్దరి వ్యక్తులను ఎప్పుడు చూసినా కూడా, ఘర్షణలు ఉ ంటాయి. అదే విధంగా స్త్రీ పురుషులు ఇద్దరు భిన్నమైన వారు, వ్యక్తిత్వాలు, భిన్నమైనవి, మనలో పాప స్వభావం ఇంకా క్రియాశీలకంగా ఉంది. కాబట్టి సంఘర్షణ తప్పదు. జీవితం, ప్రేమ, ఎదుగుదలలో నేను నేర్చుకున్న ముఖ్యపాఠాలు నా వివాహం, కుటుంబం ద్వారానే సాధ్యమైంది. నా పరిచర్య ద్వారా కాదు. నా విషయంలో మంచి భర్తగా, తండ్రిగా ఉండడం మంచి కాపరిగా ఉండుటకంటె

కఠినమైనది. ఇతరులను తేలికగా ప్రభావితం చేయవచ్చును. నా నుండి వారు ఎక్కువగా ఆశించరు. వారిని దూరంగా ఉంచగలను కూడా అయితే భార్య, బిడ్డల విషయంలో అలాగు చేయలేము.

ఒకరిని బట్టి ఒకరం, ఎలాగు బంధాన్ని కలిగి ఉన్నామో అనుదినం ఎంతో అన్యోన్యంగా నేను నా భార్య ఎదుగుతూ ఉండడాన్ని చూస్తే నాకే ఆశ్చర్యమేస్తుంది. ఎన్నో మధురానుభూతులను ఇద్దరం పంచుకుంటాం. ఒకరినొరం గాయపరచుకున్నవే మాకున్న అతి బాధాకరమైన విషయాలు అయినా వాటికి మించినవి ఆనందపు ఘడియలు నేను ఎదుగుచున్నా కొద్దీ, నా జీవితంలో, పరిచర్యలో, గుణవతియైన భార్య దొరుకుట అరుదు, అట్టిది ముత్యము కంటె శ్రేష్ఠమైనదని నేను గ్రహించాను. అలాగే మంచి భర్త దొరకడం కూడాను (సామె 31:10-12; 30-31; 1 పేతురు 3:7).

భార్య కోసమేగాక, తన కోసం కూడా భర్త ప్రేమించే వానిగా ఉండాలి అని దేవుడు కోరుతున్నాడు. భర్తల యొక్క భేషరతు ప్రేమ భార్యలుగా, క్రైస్తవులుగా ఎదగడానికి కావలసిన సురక్షితమైన పునాదిని సమకూర్చుతుంది. యేసు ప్రేమను బట్టి ఏ విధంగా భద్రతను కలిగి ఉంటారో భర్తల ప్రేమ విషయంలో కూడా నిశ్చయత ఉండాలి. ఎందుకంటే వారి భర్తలను సంపూర్ణులుగా నమ్మి తమకు తాము వారికి అప్పగించుకో గలుగుతారు. తమ భర్తలను ప్రేమించమని దేవుడు భార్యలకు చెప్పడు ఎందుకంటే అది సహజంగా వస్తుంది. గాని ప్రేమించడం, ప్రేమను చూపించడం భర్తలకు కష్టతరమైనది గనుకనే ప్రేమించమని దేవుడు భర్తలకు ఆజ్ఞాపిస్తున్నాడు. మీ భార్యలు యెక్కువ బలహీనమైన ఘటమని భార్యను సన్మానించి, జ్ఞానము చొప్పున వారితో కాపురము చేయుడి అని పేతురు చెబుతున్నాడు (1 పేతరు 3:7). అనగా వారిని సంరక్షించాల్సిన బాధ్యత మనది, వారి కాపరిగా ఉండాలి. కఠినమైన నిర్ణయాన్ని మనం తీసికోవాల్సి వుంది. అయితే వారితో ఈ విషయాలను చర్చించాలి వారి సలహాలను, అభిప్రాయాలను మొదట వినాలి. స్త్రీగా ఉండుటకు నీవు ఇష్టపడుచున్నావా? నీ భార్యతో స్థలాల మార్పు వ్యాపారం చేయాలనుకుంటున్నావా? బహుశ దానికి ఇష్టపడకపోవచ్చును. జీవితంలో వారి పాత్ర అంత తేలికకాదని మనకు తెలుసు. కాబట్టి తేలిక చేయటానికి కావలసినంత మనం చేయాలి. ఆమెను ప్రోత్సహించాలి, కృతజ్ఞతలు తెలపాలి, ఆమె కోసం ప్రార్థించాలి, ఆమెను ఇంట్లో మరియు ఇతరుల ఎదుట మెచ్చుకోవాలి.

కాపరి దేవుని పనిలో తీరిక లేకుండా ఉండి, కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయవచ్చును. ఇతరులకు సహాయం చేయుటవలన ప్రశంసలు, పేరు ప్రతిష్ఠలు పొందవచ్చును. అయితే ఇంట్లో అలా జరగదు కదా! వారు ఎలాంటి వారో వారి భార్యలకు తెలుసు. ఎందుకంటే వారితో కాపురం చేస్తున్నారు గనుక, కొన్నిసార్లు వారి స్వంత ఇంట్లోనే యేసు మాదిరిని పోలినడుచుటలో విఫలులౌతారు. సంఘ సభ్యులకంటె ఎక్కువగా కాపరి భార్యకు కాపరి అవసరత వుంటుంది. నీ భార్యకు ఎన్నటికీ నీవొక్కడివే కాపరివి. ఆమె నీ జీవితకాలమంతా నీతోనే ఉంటుంది. ఇతరులు నీ సంఘానికి వచ్చి పోతూ ఉంటారుగాని నీతోనే ఎన్నటికి ఉండిపోయేది నీ భార్యే. మంచి భర్తగా, తండ్రిగా ఉండని వాడు మంచి కాపరిగా ఉండలేడు అని దేవుడు చెప్పుటలో ఒక కారణం ఇది.

దేవుని సేవలో ఇతరులకు సహాయపడుతూ భర్త తీరిక లేకుండా వున్నాడని భార్య ఫిర్యాదు చేయుట ఎంతో కష్టతరమే. టి.వి. చూస్తూనో, నిద్రపోతూకాలం గడిపే భర్తకు బాధ్యతలను జ్ఞాపకం చేయవచ్చునుగాని, అతడు దేవుని సేవిస్తున్నాడు గనుక, ఫిర్యాదు చేయాలనుకోదు అందుకే కాపరులు ఈ విషయాన్ని సాకుగా చూపెట్టి, తమ కుటుంబాలను లక్ష్యపెట్టక ఇతరులకు పరిచర్య చేయడంలో తలమునకలై పోతారు. అయితే దేవుడు కాపరులనుండి ఆశించేది ఇదికాదు. దేవుడు ఆశించేది ఏమిటంటే, తమ భార్యలనే వారి మొట్టమొదట గొఱ్ఱెనిగా చేసుకొని వారి కుటుంబాలకు పరిచర్య చేయమని.

పాతనిబంధనలో, భార్య అవసరాలను తీర్చే బాధ్యత భర్తది. భర్త భార్య అవసరాలను తీర్చకపోతే, ఆమె అతని విడిచి వెళ్లిపోవచ్చును అని ధర్మశాస్త్రం సెలవిస్తుంది (నిర్గమ 21:10-11). భర్త భార్య అవసరాలను తీర్చే విషయంలో దేవుడు అంత తీవ్రంగా ఉన్నాడన్నమాట. నీవు జీవిస్తున్న చోట ఆ చట్టం వర్తింపజేస్తే, నీ భార్య నిన్ను వదలి వెళ్తుందో? ఆమె విడిచి వెళ్లలేదు గనుకనే నీతో ఉంటుందా? నీతో కలిసి ఉండుట సంతోషంగా ఆమెకుందా లేదా తప్పనిసరి పరిస్థితిలో ఉ ంటుందా? నీ కుమార్తెలు ఇలాంటి వివాహ బంధాన్ని కలిగి ఉండాలని కోరుకుంటావా?

**ఇతరుల కోసం** -దేవుడు మనము త్యాగపూరితమైన ప్రేమను మనకోసం, భార్యలకోసము ఇతరుల కోసం చూపించాలని కోరుతున్నాడు. క్రీస్తువధువైన మన కోసమైన ఆయన ప్రేమను లోకానికి చూపించుటకు దేవుడు ఎంపిక చేసుకున్న

విధానం, వివాహం (ఎఫె 5:22-23; 1 పేతురు 3:1-7). దైవికమైన వివాహం లోకానికి నీ అతి గొప్ప సాక్ష్యం - సంఘం కొరకై యేసు యొక్క భేషరతు, త్యాగపూరితమైన ప్రేమను భర్త ప్రతిబింబిస్తూ, ఆమె విశ్వాసంతో ఆయనకు లోబడుతూ, నమ్ముతూ, ప్రేమిస్తూ ఉండే సాక్ష్యం. ఇలాంటి మాదిరి విశేషంగా కొన్నిచోట్లు అత్యవసరం. ఎవడైతే మహిళలను పురుషులతో సమానంగా పరిగణించని చోట్ల కాపరుల కుటుంబాలలో, జీవితాలలో యేసు తెచ్చిన మార్పును వారి చుట్టూ వున్న లోకం, మిగతా క్రైస్తవులు మరియు వారి బిడ్డలు చూడగలిగాలి. ఆ విధంగా దైవిక వివాహం అంటే ఏమిటో, వారు కూడా దేవుడు ఆశించినట్లు భర్తలుగా, భార్యలుగా ఎలాగుండాలో నేర్చుకుంటారు.

సంఘాన్ని స్థాపించుటకు చాలా కాలం ముందే పాపం ప్రవేశించకముందే, దేవుడు వివాహవ్యవస్థను ఏర్పాటు చేశాడు. కుటుంబాలు ఎంత పటిష్ఠంగా ఉంటే సంఘం అంత పటిష్ఠంగా ఉండగలదు. దేవుడు బలిష్ఠమైన కుటుంబాల ద్వారా బలిష్ఠమైన సంఘాలు వర్ధిల్లేలా సహాయాన్ని అనుగ్రహించును గాక!

### సి. త్యాగపూరితమైన ప్రేమను ఏ విధంగా చూపించగలము?

దేవుడు ఆజ్ఞాపించినది, త్యాగపూరితప్రేమను చూపించమని, అయితే దీనిని మనం ఎలా చేయగలం? అనేక మంది తమ తల్లుల పట్ల తమ తండ్రులు ఇలాంటి ప్రేమను చూపించడం చూడలేదు, వీరు చూపిద్దాం అనుకుంటే ఎలా చూపించాలో తెలియకుండా లేదు. త్యాగపూరిత ప్రేమను చూపించుట అంటే ఏమిటి? ఇక్కడ కొన్ని ఉదాహరణలు చూద్దాం.

**భార్యను సహాయం చేయనియ్యుడం ద్వారా :** ఆదికాండలో దేవుడు ఇలా చెప్పాడు "... దేవుడైన యెహోవా - నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు; వానికి సాటియైన సహాయమును వానికొరకు చేయుదుననుకొనెను.... అయినను ఆదామునకు సాటియైన సహాయము అతనికి లేకపోయెను" (ఆది 2:18,20). "మంచిది కాదని" మొట్టమొదట సారి చెప్పబడింది ఇక్కడే. పాపం ఇంకా ప్రవేశించనులేదు, ఆదాము దేవునితో నడువగల్గుతున్నాడు. అయితే ఏదో ఒక లోపం ఉంది. నరునికి ఒక సహాయం అవసరమైఉంది. సహాయం అనగా ముగించేది, ఒకడు మొదలు పెట్టిన పనిని సంపూర్ణం చేసేది. 'ఖాళీ స్థలాన్ని నింపగల్గేది' ఆమె కేవలం భోజనం వడ్డించేది, ఇంటిని శుభ్రపరిచేది, పిల్లలను

కనేది కాదు. ఆమె సృజింపబడినప్పుడు ఇవి చేయవలసిన అవసరం కూడా లేకుండెను. ఆమె అతనిలో వుండాల్సివుంది, అతనిలో నున్న లోపాన్ని పూడ్చేది. గమనించండి, దేవుడు తల్లిదండ్రులను, బిడ్డలను, సంఘాన్ని లేదా మరో నరుని సృజించలేదుగాని నరుని అవసరాన్ని తీర్చుడానికి ఒక స్త్రీని (భార్యను) సృజించాడు. ఆమె మాత్రమే అతనికి సరిపోవును, అన్ని విధాల ఆదాముకు సంపూర్ణంగా సరిపోయే స్నేహితురాలు, సహచరి ఆమె. దేవుని దృష్టిలో స్త్రీలు పురుషులతో సమానులు (గలతీ 3:28).

ఆది 2:18, 20లో వున్న 'సాటియైన సహాయం' అనే పదాన్ని కొందరు 'రక్షకుడు' అనే అర్థంతో అనువదిస్తారు. ఎందుకంటే భార్య పురుషుని ఒంటరితనం నుండి, శూన్యత నుండి కాపాడుతుంది. ఆదాము దేవునితో నడిచేవాడు, మాట్లాడేవాడు అయినా కేవలం స్త్రీ మాత్రమే తీర్చగల అవసరాలు అతనికి వుండెను. స్త్రీ కేవలం పురుషుని కొరకే సృజింబడెను. (1 కొరింథీ 11:8-9), ఎందుకంటే ఆమె లేకుండా అతడు అసంపూర్ణుడు (సామె 31:11). అతనికి కావలసినవి ఆమె యొద్దనున్నవి. ఆమె కూడా పురుషుడు లేకుండా సంపూర్ణురాలు కాలేదు. వారు కలిసి సంపూర్ణతను, సంతృప్తిని పొందగలరు.

నేటి దినాలలో అనేకమంది పురుషులు వారు ఎదగాల్సినంతగా, వారు కోరుకున్నంతగా సాధించలేకపోవుచున్నారు ఎందుకంటే వారు తమ భార్యలను తక్కువగా అంచనా వేస్తూ, వారి జీవితాలలో భార్యలు పోషించాల్సిన పాత్ర విషయంలో వారికి అనుమతి నివ్వడం లేదు. ఈ పురుషులు దేవుడు వారికందిస్తున్న రెండవ అతి గొప్ప బహుమానాన్ని తృణీకరిస్తున్నారు. కేవలం యేసు మాత్రమే భార్యకంటె గొప్ప దేవుని బహుమానం. తన జీవితంలో భార్యకూడా ఒక భాగమని తలంచినప్పుడు పురుషుడు తన భార్యను ప్రేమిస్తాడు. తన్నుతాను ప్రేమించుకుంటాడు. సలహాలకు సూచనలకు ఆమెను సంప్రదించి, స్వప్నాలను భయాలను ఆమెతో పంచుకోవాలి. ఆమెను ఒక మంచి స్నేహితురాలినిగా చూడాలి. ఇద్దరు కలిసి జీవితాన్ని ఎదుర్కోవాలి.

**తల్లిదండ్రులను విడిచి, భార్యను హత్తుకొనుట ద్వారా :** దేవుడు ఆది 2:24లో ఈ విధంగా చెబుచున్నాడు–" కాబట్టి పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారు ఏక శరీరమై యుందురు"

ఈ మాట బైబిలులో నాలుగుచోట్ల పేర్కొనబడింది గనుక ఇది అతి ప్రాముఖ్యమైనది. యేసు ఈ మాటలనే వక్కానించాడు (మత్త 19:5-6). పౌలు రెండుసార్లు వక్కానించాడు (ఎఫెసీ 5:3; 1 కొరింథీ 6:15-16). బైబిలులో వివాహం గురించి దేవుడు ఇచ్చిన మొదటి ఆజ్ఞ ఇది, నిర్లక్ష్యం చేయకూడదు. ఈ ఆజ్ఞను పాటించనంత వరకు, బైబిలులో వివాహాన్ని గురించి చెప్పిందేది పనిచేయదు.

'తల్లిని, తండ్రిని విడిచిపెట్టుట' అంటే వారి మీద ఇకమీదట ఆధారపడకూడదని అర్థం. తల్లిదండ్రులను గౌరవించాలి, సహాయం చేయాలి. అయితే మొట్టమొదటి బాధ్యత భార్యే.. అతడు తల్లిదండ్రుల మీద కాక ఆమె మీదే ఆధారపడాలి. సలహాలకై, నడిపింపుకై సహాయానికై, ప్రోత్సాహానికి, స్నేహానికి భార్య అవసరాలను మొదట తీర్చాలి, ఆ తరువాత తల్లిదండ్రులను చూసుకోవాలి అని ఆదాము హవ్వలకు ఆరంభంలోనే, వారికి పిల్లలు పుట్టకముందే దేవుడు చెప్పాడు.

ఆజ్ఞలోని రెండవ భాగము, "తన భార్యను హత్తుకొనవలెను" చర్మము శరీరానికి అంటుకొనియున్నట్లు భర్త భార్యను హత్తుకొని ఉండాలి. అందుకే భార్య భర్తలు కలిసి ఉండాలి. మరణ పర్యంతం ఒకరికోసం ఒకరు కట్టుబడి ఉండాలి. తల్లిదండ్రులు ప్రథమ స్థానంలో వుంటే పురుషుడు తనభార్యను హత్తుకొని ఉండలేడు. అందుకే దేవుడు చెబుతున్నాడు - " తల్లినితండ్రిని విడిచిపెట్టాలి, భార్యను హత్తుకోవాలి" స్నేహం కోసమైన, సహాయం కోసమైనా, మద్దతుకోసమైనా పురుషుడు తన భార్య మీదే పూర్తిగా ఆధారపడి ఉండాలి అని దాని అర్థం. మిగతా స్నేహితులు ఉండొద్దనికాదు, గాని ఆమె అతని ప్రథమ ప్రాధాన్యతై ఉండాలి.

ఎప్పుడైతే పురుషుడు తన తల్లిని తండ్రిని విడిచి, తన భార్యతో ఏకమైపోతాడో, అప్పుడు వారిద్దరు "ఏక శరీరమౌతారు" వారు రెండు వేరు వేరు దేహాలలో జీవిస్తున్నప్పటికీ వారు ఒక వ్యక్తే. ఒకరి లోటును మరొకరు పూడ్చుకుంటూ సంపూర్ణులౌతారు. వేరువేరుగా ఉంటే ఓడిపోతారు గాని ప్రేమలో వారు ఏకమైతే, ఏది ఏమైనప్పటికి వారి బంధం దృఢంగా ఉంటుంది.

అమెరికా పశ్చిమ ప్రాంతాలలో, వందమీటర్ల ఎత్తుపెరిగే ఎర్రచందనం చెట్టు విరివిగా ఉంటాయి. వాటి మందము 8మీటర్ల అంతా కూడా ఉండవచ్చును. అయితే అసాధారణ విషయమేమంటే, అతిచిన్న, సన్నని వేరు వ్యవస్థ ఆ చెట్లకు ఉంటుంది. వేర్లు, వాటికవే ఆ చెట్టుకు ఆధారాన్నివ్వలేవు. అవేమి చేస్తాయంటే,

చుట్టు ప్రక్కల వున్న ఇతర వేళ్లతో అనుసంధానం చేయబడి, అల్లుకొనిపోయి వుండుట వలన ఎంత బలమైన గాలి వీచినా ఆ చెట్లకేమీ కాదు. అవి 700 యేండ్లు బ్రతుకుతాయి, భార్యభర్తలు కూడా ఇలాగే ఉండాలి. జీవితంలో ఎన్ని తుఫానులు వచ్చిన ఎదుర్కొని నిలువబడగల్గేలా స్థిరంగా ఉండాలి. నీ భార్యతో ఇలాంటి బంధం లేకపోతే, సంఘర్షణపడతావు; భేషరతు ప్రేమను, త్యాగపూరిత ప్రేమను చూపిస్తూ దృఢమైన బంధాన్ని అభివృద్ధి చేసుకొనుము.

**దైవభక్తిగల నాయకునిగా ఉండుట ద్వారా:** పురుషుడు తన కుటుంబానికి నాయకుడై ఉండాలి. (ఆది 3:16; 1 తిమోతి 3:4–5; 1 కొరింథీ 11:3; ఎఫెసీ 5:23) గాని నాయకత్వం ప్రేమ పూర్వకమైనదై ఉండాలి. నియంతృత్వం కాదు నాయకత్వం అంటే. తన మాటే నెగ్గాలి అని పురుషాధిపత్యంతో కూడినది కాకూడదు, ప్రేమ పూర్వకమైన నాయకత్వం అంటే, నీ భార్య నిమిత్తం బిడ్డల నిమిత్తం, ఎంత కష్టమైనప్పటికీ సరైన దానిని చేస్తూ ఉండుట

పురుషుడు నాయకుడంటే, స్త్రీ కంటె గొప్పవాడని అర్థం కాదు. దేవుని దృష్టిలో ఇద్దరు సమానమే (గలతీ 3:28, పాలివారు (1 పేతురు 3:7). నీవు ఒకరి క్రింద పని చేస్తూ వుంటే అతడు నీయజమాని అంతమాత్రాన నీకంటె అతడు గొప్పవాడని కాదు అర్థం. నీ బాధ్యత, ఆయన బాధ్యత భిన్నంగా ఉంటుంది అంతే. ఒకరు నాయకత్వం వహించాలి. ఇతరులు అతనిని అనుసరించాలి అప్పుడే పనులు జరుగుతాయి. దేవుని దృష్టిలో అందరికి సమానమైన విలువవుంది. నీ భార్య నీతో సమానురాలనే విషయము భర్తయైన నీవు గుర్తుంచుకోవాలి. ఆమె పోషించాల్సిన పాత్ర భిన్నంగా ఉంటుంది, అయితే ఒక వ్యక్తి దృష్టిలోగాని, దేవుని దృష్టిలోగాని ఆమె ఏ మాత్రం తక్కువది కాదు (గలతీ 3:28).

భర్త తన కుటుంబాన్ని బాగుగా ఏలువాడైయుండాలి అని పౌలు సెలవిస్తున్నాడు (1 తిమోతి 3:4–5). యజమాని అన్ని చక్కగా ఉన్నాయో లేదో అని పర్యవేక్షిస్తూ ఉంటాడు. ఒక స్కూలు ప్రిన్సిపాల్ మాదిరి లక్ష్యాలను నిర్దేశిస్తాడు, వనరులను సమకూర్చుతాడు. అవసరమైనప్పుడెల్లా సహాయం చేస్తాడు. అన్నింటిని పర్యవేక్షిస్తూ ఉంటాడు. ఆ విధంగానే సంఘకాపరి కూడా వ్యవహరించాలి. అదే విధంగా భర్త తన భార్యతో వ్యవహరించాలి. భర్త సమస్తమైనట్టుగా ఉండకూడదు. భార్యలు తమ పాత్రనుపోషించ నివ్వాలి. వారి నైపుణ్యాన్ని కృపావరాలను వాడనివ్వాలి.

భర్త నాయకత్వం వహిస్తాడు, యజమానిగా ఉంటాడు, ఇద్దరు కలిసి పనిచేస్తూ ఉండాలి. భర్త నాయకుడైనడిపించి కుటుంబానికి ఏది శ్రేయస్కరమో దానిని సాధిస్తాడు. కాపరి తన స్వార్థ ప్రయోజనాలను ఆశించి సంఘాన్ని నడిపించకూడదు. అదే విధంగా స్కూలు ప్రిన్సిపాల్ తన స్వార్థప్రయోజనాలను కాక స్కూలు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవాలి. అది వారికి తేలికైనదా, కఠినమైనదా అని ఆలోచించకుండా అది వారి కుటుంబాలకు మేలు చేకూర్చుతుందనుకుంటే భర్తలు దానికోసం కృషి చేస్తారు. యేసును సేవించుటకు యెహోషువా తన కుటుంబాన్ని ఏ విధంగా నడిపించాడో అదే విధంగా భర్తలు తమ కుటుంబాలను నడిపిస్తారు (యెహోవా 24:15) దీనిని దైవికంగా చేయుటకు నీ భార్యపట్ల ప్రేమను కనబరుస్తూ, ఆమెకు సురక్షితంగా ఉందనే భావనను కలిగించాలి.

**నీ భార్యకు సేవకునిగా ఉంటూ:** కాపరులు సేవకులై ఉండాలి (లూకా 22:25-26; మత్తయి 20:26-28). నీ భార్యే మొట్టమొదటి గొఱ్ఱెయైతే, నీవు సేవచేయాల్సిన మొదటి వ్యక్తి ఆమెనే. ప్రేమతో ఆమెకు సేవచేయాలి. ఏదో సేవచేయాలనే చేయకూడదు. నీ భార్యకు ఘనత తెచ్చే విధంగా సేవచేయాలిగాని నీకు నీవే ఘనత తెచ్చుకోవడం కోసం కాదు. సేవ చేయడం అంటే ఇతరులు ఏమనుకున్నాసరే, ఆమెకు ఏది శ్రేయస్కరమో దానిని, సరైన దానిని చేయుట. యేసు సిలువపై చనిపోయి నీ పాపాలకు విమోచన క్రయధనాన్ని చెల్లించుటకు తన్నుతాను రిక్తునిగా చేసుకొనెను. భర్తలు తమ్ముతాము రిక్తులుగా చేసికొని తమ భార్యలకు సేవచేయాలి. యేసును అనుసరించే క్రైస్తవులు సేవకులై ఉండాలి. ఎందుకంటే ఆయన సేవకుడు కాబట్టి (లూకా 22:25-26; మత్తయి 20:26-28). వాస్తవానికి, యేసు సేవకుడు దాసుడు అనే దానికంటె బలమైన పదాన్ని వాడుడు. దాసుడు అనే పదాన్ని వాడాడు.(మత్తయి 20:27). దాసుడు అనగా 'బానిస' అని అర్థం (ఆది 9:25; 24:9; నిర్గమ 21:5; మత్తయి 10:24; లూకా 17:7). ఒకరికి అమ్ముడుబోయిన వ్యక్తి తనకంటె ఎలాంటి హక్కులను కలిగి ఉండడు. తన యజమానుడు ఏది కోరితే దానిని చేయుటకే అతడు జీవిస్తాడు. యేసు సేవకు దాసులుగా భర్తలు యేసునకు విధేయులగుటకే జీవిస్తారు. ఆయన ఇచ్చిన ఆజ్ఞలలో ముఖ్యమైనది ఆయన నీకు సేవచేసిన విధంగా నీవు నీ భార్యకు సేవచేయవలెను. ఇది మానసికవైఖరీ, శారీరక క్రియమాత్రమే కాదు. ప్రేమతో,

భేషరతు ప్రేమతో చేయాలి, ఆయన నీకు చేసిన విధంగా యోసేపు ప్రేమపూర్వకంగా త్యాగపూర్వకంగా మరియను సేవించిన రీతిగా చేయాలి. యేసు తన శిష్యుల పాదాలను ఎలాగు కడగాలో అదేవిధంగా భర్తలు తమ భార్యల పాదాలను కడగాలి (యోహా 13:1-17). భార్య పాదాలను కడగడం అంటే, నీ భార్యను పాపంనుండో లోటుపాట్ల నుండి బయటపడేలా చేసి, ఆమె ఆలోచనలలోను, క్రియలలోను యేసువలె ఎదుగుటకు సహాయపడుట.

యేసు శిష్యుని పాదాలను కడిగాక, మీరుకూడా వెళ్లి ఈలాగు చేయుడి అని సెలవిచ్చాడు (యోహాను 13:14). ఎప్పుడైతే తన భార్యకు సేవచేస్తాడో అప్పుడు భర్త ఆమె పాదాలను కడుగుతాడు. దీనికి చాలా సమయం పడుతుందని నీవు భావించవచ్చునుగాని మనం చేయాలని దేవుడు ఆశిస్తున్నాడు. మనకందరికి రోజుకు 24 గంటల సమయాన్నే ఇచ్చాడు. 25 గంటల పనిని మాత్రం ఇవ్వడం మనమీద సమయంలేనంతగా పని భారాన్ని ఆయన మోపడు. అయితే సమస్యేమంటే, దేవుడు ఆశించింది చేయుటకు మనకు సమయం లేనంతగా, ఇతర పనులలో మనం తీరిక లేకుండా ఉంటాము. మన భర్తలకు సేవచేస్తూ ప్రేమించే నాయకత్వాన్ని చూపించమని దేవుడు మనలను కోరుతున్నాడు.

**నీ భార్య యొక్క అవసరాలను తీర్చుటద్వారా:** వారి అవసరాలను తీర్చుట ద్వారా పురుషులుగా మీ భార్యలకు సేవచేయుడి (ఎఫెసీ 5:25-28) ఈ భార్య అవసరాలేమిటో నీకు తెలుసా? తెలియకపోతే అడిగి తెలుసుకోవడం మంచిది. నీకు తెలియని దానిని నీవు ఎలాగు చేయగలవు? సహాయం అవసరమున్న చోట సహాయపడుట ద్వారా భర్తలు తమ భార్యలకు సేవచేయవచ్చును. వారు చెప్పేది వినుటకు శ్రద్ధ చూపించుట ద్వారా సేవచేయవచ్చును. భయాలు, సంతోషాలు, వారికున్న చింతలను, భాధలను అర్థం చేసికొని సహాయపడాలి. వారికి ఇబ్బంది కల్గించే విషయమేదైనా ఉంటే ప్రేమపూర్వకంగా వారికి సహాయపడాలి. నీ పరిచర్యకు నీకు ఎల్లప్పుడు చేదోడువాదోడుగా ఉండాలని ఆశించక వారి అవసరాలను తెలుసుకొని సహాయపడాలి. నీ ప్రేమను, గౌరవాన్ని చూపించుట ద్వారా నీవు నీ భార్యకు సేవచేయగలవు. బంధువుల విమర్శల నుండి, సంఘస్థుల విమర్శల నుండి నీ బిడ్డల విమర్శల నుండి ఆమెను కాపాడుట ద్వారా నీవు ఆమెకు సేవచేయగలవు. ఏమిచేస్తే ఆమెకు సంతోషాన్నిస్తుందో, వాటిని సమకూర్చుట ద్వారా సేవచేయగలవు. వారితో హుషారుగా సమయం గడుపుట ద్వారా వారికి

సేవ చేయగలవు. మరో మాటల్లో యేసు నీకు ఏ విధంగా సేవ చేస్తాడో ఆ విధంగా నీవు సేవచేస్తావు కుటుంబ ప్రార్థన కూటాన్ని నడిపించుట ద్వారా వారి ఆధ్యాత్మిక అవసరాలను తీర్చుతావు, బైబిలు పఠన, బోధ, దేవుని వెంబడించుటకు పిల్లలకు నేర్పించుట ద్వారా సేవచేయుగలవు. వారికి నీవు ఖేషరతు, త్యాగపూరితమైన ప్రేమను చూపించుట. వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకొనుట ద్వారా, వారి నుండి నేర్చుకొనుట ద్వారా, నీవు నేర్చుకున్నవాటిని వారికి నేర్పించుట ద్వారా వారికి ఏఏ విషయాలు ఆసక్తికరమైనదో వాటిని వారు నేర్చుకునేలా అనుమతించుట ద్వారా నీవు వారికి సేవచేయవచ్చును. వారికి కావలసిన కనీస అవసరాలను, భోజనం, వస్త్రాలను సమకూర్చి వారికి నీ ప్రేమను చూపించుట ద్వారా సేవించువచ్చును.

నీ స్వంత లైంగిక అవసరాలకంటె ముందు నీ భార్య లైంగిక అవసరాలను తీర్చు ట ద్వారా భర్త భార్యకును అలాగుననే భార్యభర్తకును వారి వారి ధర్మములు నడుపవలెను (1 కొరింథీ 7:2-5) అని పౌలు స్పష్టం చేస్తున్నాడు. తమ భార్యలకు కూడా లైంగిక అవసరాలు ఉంటాయని కొంతమంది పురుషులు తలంచరు. లేదా ఆ అవసరాలేవో కూడ తెలుసుకోరు. అయితే మన లైంగిక అవసరాలకంటె ముందు వారి లైంగిక అవసరాలను తీర్చాలని దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడు. నీవు అలాగు చేస్తున్నావా?

నీ భార్యను కాపాడుట ద్వారా నీ భర్త బలహీనమైన ఘటము అని పేతురు చెబుతున్నాడు (1 పేతరు 3:7). కాబట్టి నీవు వారిని కాపాడుతూ ఉండాలి, వారి శారీరక శ్రమలో సహాయపడాలి. సరైన నిర్ణయాలు తీసుకునే నాయకునిలా వారు నీ యందు నమ్మకం ఉంచేలా చూడాలి (యోసేపువలె, అబ్రాహామువలెగాక); కుటుంబాన్ని ఆధ్యాత్మికంగా కుటుంబాన్ని నడిపించుటకు, విమర్శల నుండి కాపాడుటకు, మాటలద్వారా లేదా చర్యల ద్వారా గాయపరచే వారి నుండి కాపాడాలి. నీ స్వంత బిడ్డల నుండి, వారి విమర్శల నుండి భార్యను కాపాడాలి. తమ తల్లిని ఏ విధంగా గౌరవించాలో నీ బిడ్డలకు, నేర్పించాలి. స్త్రీలను ఏ విధంగా గౌరవించాలో బిడ్డలు తమ తండ్రిని చూసి నేర్చుకుంటారు. యేసు స్త్రీలతో వ్యవహరించిన ప్రతిసారి ఎంతో గౌరవంగా మసలుకున్నారు. మనం కూడా యేసువలె స్త్రీల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలి.

నీ బిడ్డలను కాపాడుతూ, వారికి సహాయపడుట ద్వారా నీ బిడ్డలను నీవు

కాపాడుతూ ఉంటే, నీవు నీ భార్య పట్ల ప్రేమను చూపిస్తున్నావు. బిడ్డల సంరక్షణ స్వతహాగా తల్లిలో కనబడుతుంది. ఆమె అనుకున్నట్లుగా తన బిడ్డలను ఎల్లప్పుడు సంరక్షించలేదు గనుక, ఆమె కోసం నీవు తన బిడ్డలను కాపాడాలని కోరుతుంది. నీవు నీ భార్యను ప్రేమిస్తున్నానని చూపుటకు నీ బిడ్డలకు మంచి తండ్రిగా ఉండుము. మన్నించుట ద్వారా "జ్ఞానము చొప్పున వారితో కాపురము చేయుడి" (1 పేతురు 3:7) అని పేతురు ఆజ్ఞాపిస్తున్నాడు. ఆమె భావాలను పరిగణలోనికి తీసుకుంటావు అని నిన్ను గూర్చి నీ భార్య చెబుతుందా? వివాహం అయినప్పటికంటె ఎక్కువగా నీవు ఆమె మాటలను మన్నిస్తున్నావా?

ఆమె మాటలను మన్నించుట అంటే, ఆమె దృష్టికోణంలో జీవితాన్ని చూడాలి, నీ స్వంత దృష్టికోణంతో కాదు. నీ స్వంత అవసరాలకై నీవు ఎంత సున్నితంగా ఉంటావో ఆమె అవసరాలకై అంత సున్నితంగా ఉండాలి. ఆమె కోసం అనుదినం ప్రార్థించుట ద్వారా నీవు ఆమెను ఎక్కువగా ప్రేమించగలుగుతావు. ఆమెను మన్నించుట అనగా, ఆమె మాట్లాడాలనుకున్నప్పుడు మాట్లాడనియ్యాలి, అంతరాయం కలిగించకుండా శ్రద్ధగా వినాలి. ఆమెతో మాట్లాడేటప్పుడు సౌమ్యంగా వ్యవహరించాలి. ఆమె చేసిన దానిని సరిచేయాల్సివస్తే, "ప్రేమతో సత్యమును మాట్లాడాలి" (ఎఫెసీ 4:15), నిన్ను ఎవరైన సరిచేయాల్సి వస్తే ఏ విధంగా వారు మాట్లాడాలని నీవు కోరుకుంటావో ఆ విధంగా ఆమె పట్ల వ్యవహరించాలి. ఆమెను మన్నించుట అంటే నీ కోపాన్ని, తాపాన్ని ఆమె మీద చూపకుండ ఉండుట. ఆమె నుండి అధికంగా ఆశించకుండా ఉండుట, ఆమె నియంత్రణలో లేని వాటికి ఆమెను బాధ్యురాలను చేయకుండా ఉండుట. ఆమెను ప్రశంసిస్తూ ఉండుట, ఆమె నీ కోసం చేసే వాటికై వందనాలు తెలుపుట, ఆమెను నీవు ప్రేమిస్తున్నావు అని చెప్పుట, ప్రోత్సహించుట, ఇతరుల ఎదుట మెచ్చుకోవాలి, అనుదినం ఆమెను పొగడ్తూ ఉండాలి. ఈ విధంగా చేస్తూబోతే నీ వివాహం అద్భుతంగా ఉంటుంది. మీ ఇద్దరి మధ్య ప్రేమ బలంగా, లోతుగా ఎదుగుతూ ఉంటుంది.

**గౌరవించుట ద్వారా** – "మీ భార్యలను గౌరవముగా చూసుకొనుడి" అని పేతురు చెబుతున్నాడు (1 పేతురు 3:7) గౌరవంగా చూసుకొనుట అనగా ఆమెకు విలువనిచ్చుట. ఆమె మంచి భార్యగా ఉండుటకు ప్రయత్నిస్తుందా? ఆమె నిన్ను ప్రేమిస్తుందా? నీ జీవితాన్ని మెరుగుపరచాలని చూస్తుందా? నీ బిడ్డలకు ఆమె

ప్రేమించే తల్లిగా ఉంటుందా? నీ పరిచర్యలో ఆమె నీకు సహాయపడుతుందా? ఆమె నీ కోసం, నీతో కలిసి ప్రార్థిస్తుందా? ఆమె లేకుండా నీ జీవితం ఎలాగు ఉంటుంది? ఒకవేళ దేవుడు అకస్మాత్తుగా ఆమెను పరలోకం తీసికెళ్తే! ఈ ప్రశ్నలకు జవాబివ్వగల్గితే, ఆమె ఏమైఉందో, ఏమి చేస్తుందో తెలుసుకొని ప్రశంసించగల్గుతావు. ఆమె జీవితంలో శ్రేష్టంగా ఉండాలనే ప్రయత్నాన్ని బట్టి ఆమెను గౌరవిస్తున్నావని, ప్రేమిస్తున్నావని ఆమెకు తెలియజేయి.

ఆమె సమయాన్ని, భావాలను గౌరవిస్తున్నావా? ఆమె జీవితంలో పోరాడుతున్నప్పుడు, గాయపరచబడినప్పుడు నీవు సున్నితంగా ఉన్నావా? ఆమె సలహాలను, అభిప్రాయాలను గౌరవిస్తున్నావా? ఏ భర్త తన భార్య అభిప్రాయాన్ని కొట్టిపారేస్తాడో అతడు మూర్ఖుడు. ఎందుకనగా, పురుషులలో లేని జ్ఞానము, తెలివి స్త్రీలలో ఉంటుంది. ఆమెను నమ్ముతావా? ఆమె మీద ఆధారపడగలవా? ఇవన్నియు ఆమెకు గౌరవిస్తున్నాను అని చెప్పే విధానాలు.

**ఆమెను క్షమించుట ద్వారా** - మంచి భర్త క్షమించుటకు వేగిరపడాలి. వివాహంలో క్షమాపణ కఠినంగా అనిపించవచ్చును. ఎందుకంటే మన జీవిత భాగస్వామిచే ఎంతో గాయపరచబడతాం. ఒకరినొకరు నిందించు కోవడము తేలికే, ఆదాము హవ్వను, హవ్వ పామును నిందించి (ఆది 3:12-13). క్షమాపణ లేకుండా వివాహ వ్యవస్థ దృఢంగా ఎదగదు. క్రైస్తవులందరూ క్షమించాలి అని దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడు (ఎఫెసీ 4:26-27; 31-32; 1 కొరింథీ 13:5). యోసేపువలె, పురుషులు తమ భార్యలను వారు గాయపరచిన వెంటనే క్షమించాలి. భార్య క్షమించమని కోరకముందే రోజుకి 490సార్లు (మత్తయి 18:21-35). నీ భార్యను క్షమించుట అంటే ఆమె చేసింది సరైనదని సమర్థించుట కాదా లేదా ఆమె చేసిన దానివలన మనస్సు గాయపరచబడలేదని కాదు, మరోసారి ఆమె ఆపొరపాటు చేయదని కాదు లేదా నీవు దానిని మరచిపోయావనికాదు. క్షమాపణలో ఇవేవియు భాగాలుకావు. క్షమాపణ అనగా, నిన్ను బాధపెట్టినందుకు ఆమె కూడా బాధపడాలనే నీ హక్కును నీవు వదులు కోవడం. గాయాన్ని నీవు సహిస్తావు, ఆమెను తిరిగి గాయపరచవు లేదా ఆమె గాయపరచబడాలని కోరుకోవు. యేసు మనలను క్షమించిన విధము అదే, సిలువ మీద ఆయన మన గాయాలను సహించాడు, అన్నింటిని భరించాడు. మన పాపం విషయమై మనం బాధనొందాలనే హక్కును ఆయన వదలేసుకున్నాడు (రోమా 8:1). మన పాపం విషయంలో

క్షమించమని అడుగకముందే, పాపం చేశామని ఒప్పుకోకముందే, ఆయనే సమస్తాన్ని భరించాడు. యేసు నిన్ను క్షమించిన ప్రకారం నీవు నీ భార్యను క్షమిస్తావా?

తరచుగా, వివాహం క్రొత్తలో, వారి జీవిత భాగస్వామి అద్భుతమైన వ్యక్తియని, ఏ లోటు లేని పరిపూర్ణవ్యక్తియని భావిస్తారు. ఒకరినొకరు సంతోషపరచేందుకు ఎంతో ప్రయత్నిస్తారు, ఒకరినొకరు ప్రభావితం చేసుకుంటారు. వారి బలహీనతలను, పాపాన్ని దాచుకుంటారు. వివాహాన్ని జయప్రదం చేసుకొనుటకు సమయాన్ని, శక్తిని వినియోగిస్తారు. అయితే కాలం గడుస్తున్నా కొద్ది, ఒకరినొకరు గాయపరచుకుంటారు, ప్రమాదవశాత్తు లేదా ఉద్దేశపూర్వకంగా వారు పరిచర్యలో బిడ్డలతో, పనిలో తలమునకలైపోతారు, ఇంతకు ముందువలె ఒకరినొకరు ప్రభావితం చేసుకొనుటకు ప్రయత్నించరు. ఒకరునొకరు వేరువేరుగా ఉంటారు, ఒకే ఇంట్లో ఉంటూరు, కలిసి పనిచేస్తారు, గాని ప్రేమ ఉండదు. స్నేహపూర్వకంగా మెలగరు. ఒకరినొకరు అద్భుతమైనవారని భావించకుండా, ఒకరినొకరి లోటుపాట్లను ఎత్తిచూపుతూ కాలం గడిపేస్తూ ఉంటారు. వారు మొదట ప్రశంసించిన మంచి విషయాలను మరచిపోతారు. క్షమించుకోకుండా అంతం వరకు వివాహం కృంగిపోతూ ఉంటుంది. ఇలాంటి ఎందరో దంపతులను నీవెగురుదువు. వారు ప్రేమను వ్యక్తం చేయడం, ఒకరినొకరు విమర్శించుకుంటూ, తిట్టుకుంటూ ఉంటారు. ఇద్దరికి ఇలాంటి పరిస్థితి ఎంత భయంకరమో సామెతల గ్రంథంలో చూస్తాము (18:21; 25:24 మున్నగున్నవి). భేషరతు, స్వేచ్ఛతోకూడిన సంపూర్ణమైన క్షమాపణే ఈ దుస్థితి నుండి బయటపడేయగలదు.

ఒకవేళ నీ భార్యను నీవు గాయపరిస్తే, ప్రమాదవశాత్తుయైన సరే, నీవు ప్రార్థించుట ఆరంభించకముందు, పరిచర్య చేయకముందు నీ భార్యకు క్షమాపణ చెప్పాలి (మత్తయి 5:23-24).

**నీ భార్య మరియు కుటుంబం కొరకు ప్రార్థించుట ద్వారా:** నీ భార్యకు భేషరతు, త్యాగపూరితమైన ప్రేమను చూపించే మరో విధానం, ఆమెకోసం, నీ బిడ్డలకోసం ప్రార్థించుట. సాతాను నీ కుటుంబం మీద, నీ సంఘం మీద దాడిచేసి నాశనం చేస్తాడు (1 పేతురు 5:7). కాబట్టి, దేవుని సంరక్షణ కోసం అనుదినం వారి గురించి ప్రార్థించుము. యోబు దైవ భక్తిగల భర్త, తండ్రి (యోబు 1:8). తన

కుటుంబ సంరక్షణ నిమిత్తం అనుదినం ప్రార్థించేవాడు. ఆయన బిడ్డలు పెద్దవారై ఆయనకు వేరుగా ఉన్నప్పటికీ (యోబు 1:4-5,10) సాతాను అతని అపవిత్రాత్మలను దూరపరచే బలమైన కంచెను, గోడను తన కుటుంబం చుట్టూ వేయమని దేవుని ప్రార్థించేవాడు యోబు. దైవ భక్తిగల భర్తలు దేవునితో వ్యక్తిగత సంబంధాన్ని కలిగిఉండాలి, ఆయన వాక్యాన్ని చదువుతూ, ప్రార్థిస్తూ. ఆధ్యాత్మికంగా వారు ఎదుగుతూ ఉండాలి. అందులో భాగమే నీ భార్యకోసం, బిడ్డలకోసం, వారి భవిష్యత్ కోసం ప్రార్థించాలి. ఈ విధంగా సమయాన్ని సద్వినియోగపరచుకోవడం, త్యాగపూరిత ప్రేమను కనబరచడమే.

నీ భార్యతో, కుటుంబంతో ప్రార్థించుట ద్వారా పురుషుడు తన కుటుంబాన్ని ఆధ్యాత్మికంగా నడిపించాలి, అందులో ఒక భాగము వారితో కలిసి ప్రార్థించుట. కుటుంబంతో, భార్యతో కలిసి ప్రార్థించుట వలన ఒకరునొకరు దీనత్వాన్ని సంతరించుకునేలా బలవంతం చేస్తుంది మరియు వారి హృదయాలను తెరుస్తుంది. ఆ విధంగా వారి మధ్య ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తుంది (1 పేతురు 3:7) "ఇద్దరు" లేదా 'ముగ్గురి' ప్రార్థన అదనపు ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది (మత్త 18:25). భార్యభర్తలు కలిసి ప్రార్థించుట వలన విశేషమైన నమ్మకం మరియు అన్యోన్యత, ఒక ఆధ్యాత్మిక బంధం వారిరువురి మధ్య ఏర్పడుతుంది. భర్తను దీనున్ని చేస్తుంది భార్యలో భర్త నాయకత్వం క్రింద సురక్షితం అనే భావనను కల్గిస్తుంది. దేవునితోను, ఒకరితోనొకరు రోజును ఆరంభించుకునే విధానం ప్రార్థన. ఎలాంటి సమస్య వున్న లేదా తీరికలేకుండా వున్నా ప్రతిరోజ సమయాన్ని తీసికొని ప్రార్థించుట మానవద్దు. అనుదినం ఈ విధంగా చేయుటద్వారా నీ ప్రేమ, వివాహబంధం కచ్చితంగా వికసిస్తుంది.

**ప్రాణస్నేహితులుగా ఉండుట ద్వారా:** ఏ భార్యాభర్తలైతే ప్రాణస్నేహితులుగా ఉంటారో వారిదే శ్రేష్ఠమైన వివాహబంధం. దేవుడు ఆదామునకు హవ్వను ఇచ్చింది అందుకే భార్యభర్తలు ప్రాణస్నేహితులుగా ఉండి, ఒకరిలోని ఖాళీ స్థలాన్ని మరొకరు పూడ్చుకోవాలనే దేవుడు సృష్టించాడు (ఆది 2:18,20) వారి వివాహానికి ముందు సొలొమోను మరియు షూలమ్మీతీ ఇలాగుండిరి (పరమ 8:1,4-9-12; 5:1). సమ్సోను, డెలీలా ఎలాంటి ఆత్మీయ సంబంధం లేకుండానే శారీరక సంబంధాన్ని కొనసాగించారు. అందువలనే అది నాశనానికి దారితీసింది (న్యాయాధిపతులు 13:16 ఆధ్యా). మంచి స్నేహాన్ని అభివృద్ధి చేసుకొనుట అనగా కలిసి ఎక్కువ

సమయాన్ని గడుపుట. స్నేహంలో ఇలాంటి సమయాన్ని గడుపుట వలన తరువాత వివాహకాలంలో అనేక సమస్యలు గాయాలు నిరోధించబడతాయి. షూలమ్మితీ ప్రపంచంలోనే సుసంపన్నుడు, మహాజ్ఞానమైన సొలొమోను రాజును ఏది అడిగిన పొందగల్గేది, అయితే ఆమె కోరుకుంది అతనితో సమయాన్ని గడుపుతూ, చిన్న చిన్న సమస్యలు పెద్ద సమస్యలుగా మారకుండా చూసుకోవడం (పరమ 2:15-17). ఒక వ్యక్తి వివాహం చేసుకున్నాక యుద్ధానికి పోకూడదు లేదా సంవత్సరాల కొలది ఇంటికి దూరంగా ఉండకూడదు, తన భార్యతో మంచి వివాహ పునాదిని స్థిరపరచుకోవాలి అని తన ధర్మశాస్త్రంలో దేవుడు వ్రాసెను (ద్వితీ 24:5).

తన భార్యపట్ల భేషరతు, త్యాగపూరితమైన ప్రేమను భర్త చూపించేందుకు ఇవి కొన్ని మార్గాలు బహుశా ఇంకా కొన్ని ఉండవచ్చును. నీ భార్యపట్ల పైనపేర్కొనిన వాటిని చేయుటకు నీవు కృషి చేస్తూ ఉండగా దేవుడు నిన్ను నడిపిస్తాడు.

### డి. త్యాగపూరితమైన ప్రేమను ఎలా కలిగి ఉండగలవు?

వారిపట్ల దేవుడు ఎలాంటి ప్రేమను కలిగి వున్నాడో అనే విషయాన్ని మన అధ్యయనం చేయుచుండగా మరో ముఖ్యమైన అంశాన్ని పరిశీలించాల్సిన అవసరం వుంది. ఆ ప్రేమను ఎలా పొందగలరు? అలాంటి ప్రేమను కలిగివున్నామని నటిస్తున్నామా? ఆ ప్రేమ ఎక్కడి నుండి వస్తుంది, దానిని మనం చూపించగలేలా దానిని మన అంతరంగంలో ఎలాగు కలిగి ఉండగలము! మనం మాట్లాడుచున్న ప్రేమను ఏ విధంగా పొందగలమో చూద్దాం.

**దేవునితో అన్యోన్య వ్యక్తిగత సంబంధాన్ని కలిగి ఉండుట ద్వారా:** నీ జీవితంలో ఎలాంటి పాపం లేకుండా జాగ్రత్త పడుము. నీవు చెప్పే దాని విషయంలో, చేసే విషయంలో, దేవునికి విధేయత చూపుతూ ఆధ్యాత్మికంగా ఎదుగుతూ ఉండుము. అప్పుడే నీ జీవితంలో ఆయన శక్తిని నడిపింపును నీవు కలిగి ఉంటావు.

ఆత్మఫలముచే నింపబడుట ద్వారా గలతీ 5:22-24ఈ విధంగా చెబుతుంది. - ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహం, వీటికి విరోధమైన నియమమేది లేదు. ఆత్మఫలములో మొట్టమొదటి ఫలము ప్రేమ, అలాగే ప్రేమ - దేవుని భేషరతు ప్రేమ ఆయన ఆత్మ మనలో పనిచేసేలా మనం అనుమతించినప్పుడు దేవుడు మనలో పుట్టించేది ఈ ప్రేమ- మనంతట మనమే

ఈ ప్రేమను కలిగివున్నాము అని నటించలేము. మన జీవితంలో పాపం లేకపోతే దేవునికి విధేయులమై జీవిస్తూ ఉంటే అనుదినము ఆయనతో మనం సమయాన్ని గడుపుతూ ఉంటే, మనం చేసే దాన్నంతటితో ఆయనను సంతోషపరచుటకు ప్రయత్నిస్తే, ఆయన పరిశుద్ధాత్మ మనలను నింపుతాడు, మనలో ఆత్మ ఫలాన్ని పుట్టిస్తాడు. ప్రేమ మొట్టమొదటి ఫలము. నీ భార్య పట్ల నీలో ఇలాంటి త్యాగపూరిత ప్రేమను పుట్టించమని ప్రతిరోజు దేవుని అడుగుము.

దేవుడు నీ భార్యను ఏ చూపుతో చూస్తాడో అదే చూపుతో నీవు కూడా చూసేలా సహాయం చేయమని అడుగుము. ఆయన ఏ విధంగా ఆమెను ప్రేమిస్తున్నాడో – భేషరతు, త్యాగపూరితమైన ప్రేమతో నీవు కూడా ఆమెను ప్రేమించేలా సహాయం చేయమని అడుగుము. ఇలాంటి ప్రేమ కేవలం దేవునినుండే వస్తుంది (1యోహాను 4:7). మన పట్ల ఆయన ప్రేమ ప్రతిబింబము అది. అలాగే ప్రేమతో మనలను నింపేందుకు దేవునికి అనుమతినిచ్చిన కొద్ది నీ భార్యపట్ల ఇలాంటి ప్రేమ అత్యధికంగా విస్తరిస్తూ ఉంటుంది (1 థెస్స 3:12; 4:9-10)

**యేసు మాదిరిని అనుసరించుట ద్వారా:** మన భార్యల పట్ల సహజాతీతమైన ప్రేమను దేవుడు మన హృదయాలలో ఉంచినప్పుడు దానిని మనం ఏ విధంగా వాడాలి? ప్రేమను చూపించుటకు మనం యేసుమాదిరిని అనుసరిస్తాము (మత్త 10:24-25; యోహాను 13:1-17). ప్రేమతో ఉబ్బితబ్బిబైపోవడం గొప్ప విషయమే, దానిని చూపించాలనుకోవడం గొప్ప విషయమేగాని కొన్నిసార్లు కఠినంగా ఉన్నప్పటికీ లేదా ప్రేమను చూపించాలని మనకు అనిపించకపోయినప్పటికీ, మనం చూపించాలి. ఎందుకంటే యేసు మనపట్ల తన ప్రేమను చూపించాడు. అది కఠినమైనప్పటికీ, చూపించాలని అనిపించనప్పటికీ, సిలువకు వెళ్లినప్పుడు (మార్కు 14:36; లూకా 22:42) బావి దగ్గర ప్రేమతో ఏ విధంగా వ్యవహరించాడో యేసు మాదిరిని స్పష్టంగా మనం చూస్తాము (యోహాను 4 అధ్యా). దైవభక్తిగల భర్తల కోసం యేసు నుండి కొన్ని పాఠాలు :

**1) క్రీస్తులాంటి భర్తల చొరవ చూపాడు (యోహాను 4:5-6):** యేసు ఆమె యొద్దకు వెళ్లాడు, మొదట ఆయనే చొరవచూపాడు. భర్త అలాగే చేయాలి. సమస్య ఉన్నప్పుడు భర్తే చొరవచూపాలి, మొట్టమొదట క్షమాపణ అడగాలి, పరిస్థితికి తగినట్టుగా ప్రార్థనను సూచించాలి. ఆమెను ప్రోత్సహించాలి, ఆమెకు వందనాలు

చెప్పాలి. భర్తలు ఆమెకు ప్రాధాన్యతనిచ్చినప్పుడు భార్యలు స్పందిస్తారు. యోసేపుపట్ల మరియ వ్యవహరించినట్లు యేసు పట్ల వారు ఏ విధంగా స్పందిస్తారో ఆ విధంగా తమ భర్తల పట్ల స్పందించాలనే విషయం యొక్క ప్రాధాన్యతను దైవభక్తిగల భార్యలు నేర్చుకుంటారు.

**2) క్రీస్తులాంటి భార్యలు సేవచేస్తారు (యోహాను 4:7-8):** యేసు కొరకు నీళ్లు ఇచ్చేందుకు స్త్రీ ఇష్టపడింది. ఆమె ఇంకా క్రైస్తవురాలు కాకపోయినప్పటికీ, ఆమె సేవచేసే హృదయాన్ని కలిగి వుంది. ఆమె సేవను యేసు స్వీకరించాడు. స్త్రీలు తమకు ప్రాధాన్యత నివ్వాలని కోరుకుంటారుగాని తమను వాడుకోవాలని కోరుకోరు. భర్తను సేవించడం అంటే యేసు ప్రభువును సేవించుటే భార్య తన భర్తకు సేవచేస్తుందంటే, ఆమె యేసును సేవిస్తున్నట్లే.

**3) క్రీస్తులాంటి భర్తలు తమలాగానే తమ భార్యలను అంగీకరిస్తారు (యోహాను 4:9-10):** ఆ రోజుల్లో యూదులు సమరయగుండా వెళ్లేవారుకాదు, స్త్రీలను చూడడంగాని, వారితో మాట్లాడడంగాని చేసేవారు కారు. ఇంకా, ఆమె యూదురాలు కాకపోతే ఆమె ఇచ్చేనీళ్లను కూడా త్రాగేవారు కారు. వ్యభిచారం చేసే స్త్రీ విషయంలో మరింత నిష్ఠగా వ్యవహరించేవారు. అయినా యేసు ఆమెను యథాతథంగా అంగీకరించాడు. ఆమె పాపియైనప్పటికి, ఆమెతో మాట్లాడుట అవమానకరమైనప్పటికీ, తన భేషరతు ప్రేమతో ఆమెను ప్రేమించాడు. ఆమెను ఇతర స్త్రీలతో పోల్చలేదు లేదా ఆమె మార్పుచెందాకే ప్రేమిస్తానని అనుకోలేదు. ఆయన ఆమె హృదయాన్ని చూశాడు, ఆమె చేసిన క్రియలను చూడలేదు. తమ భార్యల పట్ల భర్తలు వ్యవహరించాల్సిన అద్భుతమైన మాదిరి ఇది.

**4) క్రీస్తులాంటి భార్యలు క్రీస్తులాంటి పురుషులను నమ్ముతారు (యోహాను 4:11-15):** ఇతర పురుషులచే ఆమె గాయపరచబడింది. యేసు ఆమెను ఏ మాత్రం గాయపరచడు అని ఆమె ఎరగాల్సి వుంది. యోసేపువలె తమ భర్తలు తమకు ఏది శ్రేష్ఠమైనదో దానినే చేస్తారు అని నమ్మకం ఉంచాలి. వారి నమ్మకాన్ని ఏ మాత్రం వమ్ముచేయకుండా భర్తలు సమస్త విషయాల్లో నమ్మకంగా వ్యవహరించాలి. వారు తమ భార్యల అభిప్రాయాలను వినాలి. పొరపాటు జరిగినప్పుడు వారు క్షమాపణ కోరాలి. మరోసారి పొరపాటు జరగకుండా జాగ్రత్తపడాలి.

**5) క్రీస్తులాంటి భర్తలు మృదువుగా ఉంటారు (యోహాను 4:16-18):** యేసు ఆమె భర్తను గురించి అడిగాడు, ఆమెకు ఐదుగురు భర్తలని, ఇప్పుడు ఆమె ఉంటున్న వ్యక్తి ఆమె భర్తకాదని యేసుకు తెలుసు. యేసు ఆమెను ఇబ్బందికి గురిచేయలేదు. అవమానపరచలేదు, 'బలహీనమైన ఘటముగా' (1 పేతురు 3:7) ఆమెతో వ్యవహరించాడు. నీ భార్య విషయంలో ఆతీతంగా వ్యవహరించుము. ఆమెకు సహాయంచేయుము. ఆమెతో మర్యాదగా వ్యవహరించుము. ఆమె ఏమి చేసినప్పటికీ గౌరవంగా సంబోధించుము. స్త్రీ పట్ల యేసు వ్యవహరించిన తీరు అది, మనం కూడా అలాగే వ్యవహరించవలెను.

**6) క్రీస్తులాంటి స్త్రీలు ఉద్వేగాలను బట్టికాక ఆలోచనను బట్టి నడుచుకుంటారు (యోహాను 4:19-25):** ఆమెను దోషభావంతో సంభాషణను ముగించనియ్యలేదు. ఆమె భావోద్వేగాలు ఆమెను నడిపించేలా అనుమతించలేదు. ఆమె ఆలోచనలకు పదును పెట్టింది. మెస్సీయాను గురించి మాట్లాడం ఆరంభించింది. స్త్రీలు భావోద్వేగాలకు గురై నడుచుకుంటారు అని భర్తలు తెలుసుకోవాలి వారి ఉద్వేగాలను గౌరవించాలి గాని స్త్రీ పురుషులు గ్రహించాల్సిందేమిటంటె, స్త్రీ ఒక భావనను కలిగి వున్నంత మాత్రంగా అది నిజమని కాదు. ఆదాముకు పండును ఇచ్చేటప్పుడు హవ్వ మంచి భావనతోనే ఉంది (1 తిమోతి 2:13-15). యేసువలె భర్తలు తమ భార్యల ఉద్వేగాలను గౌరవించాలి గాని వాటిని బట్టి భయపడకూడదు. పురుషులుగా, నాయకులుగా దేవుడు వారిని ఏమిచేయమని కోరుతున్నారో దానిని చేయకుండా భయాన్నిగాని లేదా కోపాన్నిగాని అనుమతించకూడదు. ఓపికతో వ్యవహరించి ప్రతి ఒక్కరికి ఏది శ్రేష్ఠమో చేయుటకు స్థిరులైయుండాలి.

**7) క్రీస్తులాంటి భర్తలు మరియు భార్యలు ఒకరినొకరు పరిచర్య చేసుకుంటారు మరియు ఇతరులకు పరిచర్యచేస్తారు (యోహాను 4:26-29):** యేసు సమరయ స్త్రీతో తానెవరో చెప్పాడు. ఆమె ఆ విషయాన్ని తన గ్రామస్తులకు తెలియజేసింది. కొంత సేపు వారికి బోధిస్తూ యేసు అక్కడే ఉన్నాడు. దైవ భక్తిగల భర్తలు, భార్యలు ఆధ్యాత్మిక కూడా ఒకరినొకరు సహాయం చేసుకుంటూ, ఇతరులకు సహాయపడు నిమిత్తం కలిసినట్టుగా ఏర్పడతారు.

దైవభక్తిగల వానిగా యేసుతో నిన్ను నీవు పోల్చుకుంటే నీ స్థానమెక్కడ? ఆయన మాదిరిని అనుసరించుటకు మెరుగుపరచుకోవలసిన విషయాలు

నీలోఏమైనా యున్నాయా? ఉంటే ఆ విధముగా చేయుము!

**ముగింపు:**

పురుషుల నుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడో, దానిని ఏ విధంగా చేయాలో ఇప్పటికీ నీవు తెలుసుకున్నావు. యేసు మాదిరిని అనురిస్తూ, ఆత్మఫలముతో యేసు ప్రతి ఒక్కరి పట్ల చూపించినట్లు పురుషులు వారి భార్యలపట్ల త్యాగపూరితమైన భేషరతు ప్రేమను చూపించాలి.

ఇప్పుడు భార్యలనుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడో చూద్దాం. భర్తలారా, తరువాత ఆధ్యాయాన్ని చదవడం కూడా ప్రాముఖ్యమైన విషయమే. అది కేవలము నీ భార్యలకు మాత్రమే కాదు.

**నా భార్య నుండి...**

"–నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణమనుస్సుతోను, నీ పూర్ణశక్తితోను, నీ పూర్ణవివేకముతోను ప్రేమింపవలెననియు, నిన్నువలె నీ పొరుగు వాని ప్రేమింపవలెననియు వ్రాయబడియున్నదని చెప్పెను"

యేసు మరింత సరళతరం చేశాడు. నీ మొట్టమొదటి, సన్నిహితమైన పొరుగువారు నీ కుటుంబమే మరి విశేషంగా నీ భార్యే.

మార్కు 8:36 ఈ విధంగా చెప్పుచున్నది– "ఒకడు సర్వలోకమును సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొనుట వానికేమి ప్రయోజనము?"

నేను కూడా చెప్పాలని ఇష్టపడేది – ఇతరులకు సహాయపడుతూ, సేవచేస్తూ తన స్వంత కుటుంబాన్ని నిర్లక్ష్యం చేస్తే ఆ మనుష్యునికి ఏం ప్రయోజనం? భర్త, తండ్రి అవసరంతో నీ భార్య బిడ్డలు బిక్కుబిక్కుమంటూ వుంటే నాన్సీస్మేయర్ ఇతరులను నీవు దీవిస్తూ ఉంటే అది మంచిది కాదు. అతి సరళంగా ఉంచుము. సరైన విధంగా వ్యవహరించు.

# 11. భార్యలు - లోబడే నమ్మకం

**ముఖ్య ఆలోచన:** యేసు కోసం వారు ఎలాంటి లోబడే నమ్మకాన్ని కలిగివున్నారో అదే విధంగా భార్యలు తమ భర్తల పట్ల కలిగి ఉండాలని దేవుడు కోరుతున్నాడు.

యేసు వారిపట్ల ఎలాంటి త్యాగపూరితమైన ప్రేమను కలిగివున్నాడో అలాంటి ప్రేమనే భర్తలు తమ భార్యలపట్ల కలిగి ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడని ఇంతకు ముందు మనం చూశాం. ఇప్పుడు భార్యల నుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడో చూద్దాం. యేసు పట్ల వారికున్న లోబడే నమ్మకాన్ని వారి భర్తల పట్లకూడా చూపించాలి. భార్యలారా, మీరు దీనిని చదువుతూ వుంటే, భర్తల కోసం వ్రాయబడిన మొదటి అధ్యాయాన్ని చదవకపోతే, దయచేసి ముందు ఆ అధ్యాయాన్ని చదవండి. అప్పుడు ఈ అధ్యాయం చక్కగా అర్థమగును.

**ఎ. లోబడే నమ్మకం అంటే ఏమి?**

**లోబడే నమ్మకం యొక్క నిర్వచనం:** పౌలు, పేతురు ఇద్దరు వారి భర్తలపట్ల లోబడే నమ్మకాన్ని కలిగి ఉండాలి భార్యలకు ఆజ్ఞాపించారు. “స్త్రీలారా, ప్రభువునకువలె మీ సొంత పురుషులకు లోబడియుండుడి. క్రీస్తు సంఘమునకు శిరస్సైయున్న లాగున పురుషుడు భార్యను శిరస్సైయున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడైయున్నాడు. సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా భార్యలు కూడా ప్రతి విషయములోను తమ పురుషులకు లోబడవలెను (ఎఫెసీ 5:22-24).

“అటువలె స్త్రీలారా, మీరు మీ స్వపురుషులకు లోబడియుండుడి, అందువలన వారిలో ఎవరైనను వాక్యమును అవిధేయులైతే, వారు భయముతో కూడిన మీ పవిత్ర ప్రవర్తన చూచి వాక్యము లేకుండనే తమ భార్య నడవడి వలన రాబట్టుబడవచ్చును” (1 పేతురు 3:1).

‘లోబడుట’ అనే పదం గ్రీకు భాషలో అధికారినికి స్పందించుట అనే అర్థంతో వాడబడింది. స్త్రీ స్పందించేది ఆమెను ప్రేమతో, మృదువుగా లాలిస్తే, ఆమె అలాంటి ప్రేమతోనే స్పదిస్తుంది. ఆమెపట్ల దురుసుగా వ్యవహరిస్తే ఆమె కఠినురాలైపోతుంది, ముడుచుకొని కూర్చుంటుంది.

యేసు పట్ల వారు ఏ విధమైన స్త్రీలు వారి స్వంత పురుషులకు లోబడే నమ్మకాన్ని కలిగి ఉండాలని అని పౌలు చెబుతున్నాడు (ఎఫెసీ 5:22). నడిపించుటకు, సమకూర్చుటకు పురుషుడు సృష్టింపబడ్డాడు. దేవుడు చేయమని

ఆజ్ఞాపించింది కూడా అదే అలా చేయాలంటే, స్త్రీ ఆ పురుషునికి అనుమతించాలి, అందుకే లోబడియుండాలి అని ఆజ్ఞాపించబడింది. స్త్రీకి భేషరతు ప్రేమ, భద్రత అవసరమై ఉన్నది. అందుకే పురుషులు తమ భార్యల పట్ల త్యాగపూరిత ప్రేమను కలిగి ఉండాలని ఆజ్ఞాపించబడెను.

అమెరికా రాష్ట్రాలలో స్త్రీలు 'లోబడుట' అనే మాటంటే ఇష్టపడరు. ఎందుకంటే ఈ మాట స్త్రీలను నియంత్రించుటకు, తమకోసం వాడుకొనుటకు వాడబడింది. స్త్రీకి ఎలాంటి హక్కులు లేవని, తనకు ఇష్టం వచ్చినట్లు వాడుకునే భర్త నియంత అనే అర్థాన్నిస్తుంది ఆ పదం. అయితే ఆ మాటకు అర్థం అది కాదు. మొట్టమొదట భర్త తన భార్యపట్ల భేషరతు త్యాగపూరితమైన ప్రేమను చూపించాల్సి వుంది, యోసేపు మరియకు చూపించినట్లు దీనికి స్పందనగా భార్యలోబడే నమ్మకాన్ని కనబరచాలి. యోసేపు పట్ల మరియ చూపించినట్లు సమరయ స్త్రీ పట్ల యేసు వ్యవహరించిన మాదిరి భర్తలు తమ భార్యల పట్ల వ్యవహరించాలి. ప్రేమలో భద్రతను భర్త భార్యకు కలిగించినప్పుడు, ఆమె తన భర్తను నమ్ముతుంది, లోబడుతుంది. అబ్రాహాము మరియు శారాలవలె ఉండకూడదు.

నీ భర్తకు నీవు స్పందించాలి. భూమిలో విత్తనంలా భర్తపట్ల భార్య లోబడే స్పందన ఉంటుంది. విత్తనం ఎదగాలంటే నీరు, పోషణకావాలి. వీటిని ఎంత పుష్కలంగా సమకూర్చితే అంత ఏపుగా ఎదుగుతుంది. ఇవి లేకుండా యొక్క ఆరోగ్యంగా, దృఢంగా ఎదగదు. వివాహం విషయంలో కూడా ఇది వాస్తవమే. భర్త భేషరతు, త్యాగపూరితమైన ప్రేమను తన భార్యపట్ల చూపించినప్పుడు, భార్యలోబడే నమ్మకం ఎదుగుతుంది. భర్త ఎంత ఎక్కువగా ప్రేమను చూపిస్తే, అంత ఎక్కువగా నమ్మకాన్ని చూపిస్తుంది. అది ఆమె బాధ్యత అయితే భర్తే తన వైఖరిని బట్టి కఠినపరుస్తాడు లేదా తేలికగా చేస్తాడు. భర్తలారా, ఒకవేళ మీ భార్యలు మీకు లోబడకుండా ఉండలేకపోతే, అందుకు కారణం మీరు వారికి ఇవ్వవలసిన ప్రాధాన్యత ఇవ్వడం లేదేమో? ఆమె నమ్మకాన్ని కలిగిఉండేలా నీవు నిరూపించుకుంటున్నావా? లేదా కేవలం ఆజ్ఞాపిస్తున్నావా? నీరు లేకుండా, పోషణ లేకుండా ఎదగాలి అని నీవు ఆశిస్తున్నావా?

ఒకవేళ భర్తను భార్య నమ్మకపోతే ఏమిటి మరియ యోసేపును నమ్మడం తేలికే అయినా, అబ్రాహామును నమ్మడం శారాకు తేలికైన విషయం కాదు. ఆమె ఆయనకు లోబడలేదు, అది పాపము. అతడు ఆమె అవసరాలకు ప్రాధాన్యత

ఇవ్వకపోయినప్పటికీ భార్య తన భర్త యెడల లోబడే నమ్మకాన్ని కలిగి ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడు. ఎందుకంటే ఆమె తన భర్తను నమ్మినప్పుడే, వాస్తవంగా ఆమె యేసును నమ్ముతుంది. భార్య లోబడేది దేవునికే, ఎందుకంటే ఆమె భర్త చేసేదానికి ఆయనే కారకుడు. భర్త లేని స్త్రీలకు భర్తగా ఉండి సంరక్షిస్తానని దేవుడే వాగ్దానం చేశాడు. ఆమె వివాహితయైతే, యేసులా భర్త ఆమెను చూడక పోతే ఎవరు చూస్తారు? భర్త నిర్లక్ష్యానికి గురైన భార్య ఆధ్యాత్మిక విధవరాలు, దేవుడు ఆమెను సంరక్షిస్తాడు (యిర్మీయా 49:11). ఆమె తన భర్తకు లోబడుట ద్వారా ఆమె దేవునికి లోబడుతుంది. నమ్మడం ద్వారా, ఆమె దేవునిని నమ్ముతుంది. ఆయన ఆమెతో ఉండి సంరక్షిస్తానని దేవుడు వాగ్దానం చేశాడు. ఒకవేళ ఆమె భర్త సంరక్షించకపోయినా, కాబట్టి, నీ భర్తకు నీవు లోబడితే, నీవు నిజంగా దేవునికి లోబడుచున్నావని గ్రహించుము. నీ భర్తను నమ్మకపోయినా దేవుని యందు నమ్మికముంచుము. లోబడి, నమ్ముట కఠినంగా అనిపించవచ్చును గాని నీ భర్త హృదయాన్ని మార్చుటకు దేవుడు దానిని వాడుతాడు. ఆయన యందు నమ్మకం ఉంచేలా అబ్రాహాము ఆమెకు ప్రాధాన్యతనిచ్చేదాక శారా ఓపిక పట్టలేకపోయింది. చివరికి, ఆమె లోబడేందుకు నేర్చుకుందనుకోండి. అబ్రాహామును మార్చేందుకు దేవుడు దానిని వాడాడు (1 పేతురు 1-6).

**నీ భర్తకు మాత్రమే లోబడుము, పురుషులందరికి కాదు :** భర్తకు భార్య లోబడాలని బైబిలు చెబుతుంది. స్త్రీలందరు పురుషులందరికి లోబడి ఉండాలని చెప్పుటలేదు. పురుషుడు నాయకత్వం వహించి, స్త్రీ స్పందించే ప్రేమపూర్వక వివాహ సంబంధాలలో ఇది ఒక భాగము. స్త్రీలు పురుషులందరికి లోబడాల్సిన అవసరంలేదు. అయితే వారి స్వంత పురుషులకు లోబడాల్సివుంది. అవివాహిత లేదా మరో పురుషుని భార్య తనకు లోబడాలని పురుషుడు ఆశించకూడదు. దేవుని దృష్టిలో ఇద్దరు సమానులుగా, ఒకరినొకరు సేవచేసుకోవాలి (ఎఫెసీ 5:21; గలతీ 3:28). ఒక స్త్రీ ప్రతి పురుషునికి లోబడదు లేదా స్పందించదు, కేవలం తన భర్తకే. భార్య భర్తల సంబంధంలో ఆమె లోబడుతుంది.

"ప్రభువునకు లోబడినట్లు"- "స్త్రీలారా, ప్రభువునకువలె మీ సొంత పురుషులకు లోబడియుండుడి" (ఎఫెసీ 5:22). ప్రభువునకువలె అనే మాటలో ఎంతో అర్థముంది. అమెరికాలో లోబడివుండుట అనేది భార్యలకు ఇష్టముండదు. ఇతర దేశాలలో, ముఖ్యంగా భారతదేశంలో, చిన్నప్పటి నుండి బాలికలకు తమ భర్తలకు,

లోబడి ఉండాలని నేర్పిస్తారు. కొంతమందయితే తమ భర్తలు తమకంటే శ్రేష్ఠులు అని భరిస్తారు ఆయన చెప్పిన మాటకు లోబడితే పుణ్యము దక్కుతుందని భావిస్తారు. ధిక్కరించేందుకు తరచుగా భయపడతారు, ప్రేమతో, నమ్మకంతో గాక, భయంతో వారు లోబడతారు. అయితే బాహ్యంగా లోబడినట్లు నటిస్తే దేవునికి ఇష్టముండదు, గాని హృదయాంతరంగంలో నుండి, యేసు పట్ల లోబడిన విధంగా లోబడాలి. క్రైస్తవుడు దేవునికి భయంతోగాక ప్రేమతో, నమ్మకంతో లోబడతాడు. ఇష్టపూర్వకంగా, ప్రేమ పూర్వకంగా, ఉచితంగా, సంపూర్ణ నమ్మకంతో 1 పేతురు 3:1-6లో వర్ణించబడిన అంతరంగ సౌందర్యం ఇది. బాహ్య సౌందర్యంకంటే దేవుని దృష్టిలో ప్రాముఖ్యమైనది అంతర్ సౌందర్యం.

భర్త తన భార్యను పాపం చేసేలా ప్రేరేపిస్తే, భార్యలు కూడ ప్రతి విషయములోను తమ పురుషులకు లోబడి ఉండవలెను అని ఎఫెసీ 5:24 చెబుతుంది. అయితే భర్త పాపం చేయుటకు భార్యను ప్రేరేపిస్తే? ఆమె తన భర్తకు లోబడాలా? లేదా దేవునికా? ఎఫెసీ 5:24లో మిగతా భాగం ఇలా చెబుతుంది. "సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా" యేసు క్రైస్తవుడు పాపం చేయాలని కోరడు. మనకేది మంచిదో దానినే చేయాలని ఆయన కోరుతాడు. తన భార్యపైన భర్త నాయకత్వం ఎలాంటిదంటే క్రైస్తవుల మీద క్రీస్తునాయకత్వం లాంటిది. వాస్తవానికి, తాను ఏ విధంగా వ్యవహరిస్తానో మీరుకూడా మీ భార్యల పట్ల వ్యవహరించుడి అని దేవుడు కోరుతున్నాడు. కుటుంబాన్ని నడిపించే విధానంలో వారు యేసు ప్రతినిధులుగా ఉంటూ, తమ భార్యలు లోబడిఉండాలని భర్తలు ఆశించడం సబబు. పురుషునికి దేవుడు అధికారాన్ని ప్రాతినిధ్యంగా ఇచ్చాడు. అతని భార్య జీవితంలో తన ప్రతినిధిగా ఉండమని చెప్పాడు. అతడు దేవుని ప్రతినిధిగా ఉండనంత కాలం, దేవునికి వ్యతిరేకంగా ఉన్నంతకాలం, ఆమె మీద అతనికి అధికారం ఉండదు. దేవుని ధిక్కరించమని ఆజ్ఞాపించుటకు పురుషునికి దేవుడు అధికారం ఇవ్వలేదు. సైన్యంలో చేరిన సైనికుడు తనపై అధికారి ఆజ్ఞను లోబడాలి ఎందుకంటే, పై అధికారికి ప్రభుత్వం అధికారం ఇచ్చింది. అయితే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రవర్తించమని పై అధికారి సైనికునిగా ఆజ్ఞాపిస్తే, పై అధికారి ఆజ్ఞకు లోబడాల్సిన అవసరం సైనికునికి లేదు. ఎందుకంటే పై అధికారి తన అధికార పరిధిని దాటాడు గనుక. దేవునికి వ్యతిరేకంగా అధికారాన్ని వాడే భర్త విషయంలోకూడా ఇది సత్యము.

తల్లిదండ్రులకు బిడ్డల మీద అధికారం ఉంది. బిడ్డలు తమ తల్లిదండ్రులకు లోబడాలి. ఎందుకంటే వారి జీవితంలో తల్లిదండ్రులు దేవుని ప్రతినిధులు, తల్లిదండ్రులు దేవుని ప్రతినిధులుగా లేనప్పుడు, దేవునికి లోబడేందుకు బిడ్డలు నేర్చుకోవాలి. ప్రభుత్వం విషయంలో కూడా ఇది నిజం– దేవునికి వ్యతిరేకంగా ఉంటే ప్రభుత్వాన్ని ప్రక్కనపెట్టి దేవునికి లోబడాలి. ఆయన అధికారాన్ని వ్యతిరేకించేందుకు దేవుడు ప్రభుత్వాలను నియమించాడు. పాపం చేయాలని కోరుకునే ప్రభుత్వానికి మనం లోబడాల్సిన పనిలేదు. ప్రకటించకూడదని ప్రభుత్వం పేతురుకు ఆజ్ఞాపిస్తే, పేతురు ఇలా బదులిచ్చాడు. "మనుష్యులకు కాదు దేవునికే మేము లోబడవలెను గదా" (అ.కా. 5:29).

భార్య తన భర్తకు లోబడకుండ ఉండాల్సిన సందర్భాలు కొన్ని ఉంటాయి. వష్ఠి మహారాణి నైతిక కారణాలను బట్టి తన భర్త కోరికను ధిక్కరించింది (ఎస్తేరు 1 అధ్యా). ఆమెకు విన్నవించుకునేందుకు కూడా హక్కు లేని దానిగా ఆమె చేయాలని అడిగాడు. తన సహోదరి అని చెప్పమని అబ్రాహాము శారాను కోరెను. ఆమె దానికి సంబంధించిన పర్యవసానాలను అనుభవించింది. సప్పీరా తన భర్తకు లోబడింది. సంఘానికి ఇచ్చిన డబ్బు విషయంలో అబద్ధమాడింది (అపొ.కా. 5:1–10) పాపాన్ని బట్టి ఆమె కూడా చనిపోయింది. ఆమె భర్త చేయమన్నాడు అని చెప్పి ఎలాంటి మినహాయింపు లేదు. అయితే అబీగయీలు తన భర్త పాపంలో ఉన్నప్పుడు అతనికి మద్దతు తెలుపలేదు. ఆమెను బట్టి దేవుడు అనేకులను కాపాడాడు (1సమూ 25 అధ్యా). ఎవరైనా మనలను పాపంలోకి నడపించుటకు ప్రయత్నిస్తే, క్రైస్తవులముగా మనం, దేవునికే లోబడాలిగాని మనష్యులకు కాదు (అపొ.కా. 5:29).

**లోబడుట అంటే మౌనంగా ఉండుట కాదు:** నీ భర్త నీవు తప్పుఅనుకున్నది చేస్తూ వుంటే తోటి క్రైస్తవరాలుగా, ప్రేమ పూర్వకంగా అతనితో నీవు మాట్లాడాలి (ఎఫెసీ 4:15). నీ భర్త పాపంలో పడిపోకున్నప్పటికి, అది కేవలం అభిప్రాయ భేదం అయినప్పటికీ, నీ అభిప్రాయాన్ని ప్రేమ పూర్వకంగా, గౌరవంగా తెలియజేయాలి. ఒక్కసారి నీ అభిప్రాయాన్ని వ్యక్తం చేయి అంతేగాని నసపెట్టొద్దు (సామె 25:24). నీ భర్తకు జ్ఞానమిమ్మని దేవునికి ప్రార్థించుము. నీవనుకున్నది సరైనది కావచ్చు లేదా కాకపోవచ్చును. అవసరమైన చోట దేవుడే అతని ఒప్పింపజేయనిమ్ము నీ అభిప్రాయాలను, భావాలను నీ భర్తకు మృదువుగా, ప్రేమ

పూర్వకంగా తెలియజేయాల్సిన అవసరం నీకుంది (ఎఫెసీ 4:15; గలతీ 3:3–4).

**ఒక వేళ భార్యను భర్త కొడితే?**

దేవుడు విడాకులను ద్వేషిస్తాడు (మలాకీ 2:16). గాని పాపం వివాహం మీద చూపే ప్రభావాన్ని బట్టి విడాకులను తీసుకునే వెసులుబాటును దేవుడు కల్పించాడని యేసు సెలవిచ్చెను (మత్తయి19:3–9; మార్కు 10:4–9). నిర్లక్ష్యానికి గురైన భౌతికంగా వేదించబడుచున్నను భార్య క్షేమం దృష్టిలో ఉంచుకొని అలాంటి ఏర్పాటు చేయబడింది. భక్తి హీనుడైన భర్త క్రూరత్వానికి ఆమె బలికాకుండా ఉ ఒడేందుకు అలాంటిది ఉంది. వివాహం విషయంలో పౌలు మరికొంత వివరణ ఇస్తూ, ఈ సూత్రాన్ని వ్రాశాడు “ఉభయులు సమ్మతితో ఉండాలి” (1 కొరింథీ 7:5). విడాకులు ఫర్వాలేదని పౌలు చెప్పడం లేదు. తన భర్త వలన తనకు లేదా తన బిడ్డలకు ప్రాణహాని ఉందని నిర్ధారించుకున్న భార్య విడిపోవుటకు అనుమతినిచ్చాడు. దేవుని ప్రతినిధిగా ఉండని భర్తకు భార్యలోబడి ఉండాలని దేవుడు కోరడం లేదు. అలాంటి భర్తతో విడిపోవుట ద్వారా ఆమెయు ఆమె బిడ్డలు సురక్షితంగా ఉండగలరు. ఇలా భార్య బిడ్డలు దూరమౌవడాన్ని బట్టి భర్తలో పశ్చాత్తాపం కలుగవచ్చును. విడాకుల విషయంలో రెండు సందర్భాలలో వ్యభిచార కారణాన్ని బట్టి అనుమతించ వచ్చును (మత్తయి 5:31–32; 19:3–9; మార్కు 10:4–9) అని యేసు చెప్పెను.

**బి. లోబడే నమ్మకం ఎందుకుండాలి?**

లోబడే నమ్మకం అంటే ఏమిటో అర్థం చేసుకొనుట ప్రాముఖ్యమైనదే, గాని అంత ప్రాముఖ్యమైనది మరోటి ఉంది – అదేమిటంటే స్త్రీ లోబడే నమ్మకాన్ని ఎందుకు కలిగి ఉండాలని దేవుడు కోరుతున్నాడో అనే విషయం. ‘లోబడు’ అనే మాట ఆజ్ఞ, అది నిరంతరం చేయవలసిన విధి, ఒక్కసారి చేసే సంఘటన కాదు. బైబిలులో వ్రాయబడిన విధం చూసినట్లయితే, ఏ భార్యయైతే లోబడుతుందో, ఎంతో ప్రయోజనం పొందుతుంది. ఆమె తన భర్తకోసం చేసేది కాదు. ఆమె బాగుకొరకే, ఆమె పొందే ప్రయోజనాలేవి?

**భార్య నిమిత్తం:** నాయకత్వం వహించుటకు భార్య తన భర్తకు అనుమతించినప్పుడు, గతంలో దైవభక్తిగల స్త్రీల మాదిరిని ఆమె అనుసరిస్తుంది (1 పేతురు3:5). ఆమె దేవునికి విధేయంగా జీవిస్తుంది, ఆమె పట్ల దేవుని చిత్తాన్ని నెరవేరుస్తుంది.

దేవుడు స్త్రీ, పురుషులను భిన్నంగా సృజించాడు. పురుషులలో చాలా మంది హేతుబద్ధంగా ఆలోచించి జీవితంలో సాధించాలనే తపన కల్గి ఉంటారు. స్త్రీలలో చాలామంది ఉద్వేగాలకు లోనౌతూ వారు సంబంధ బాంధవ్యాలకు అధిక విలువ నిస్తారు. పురుషులు సాధించాలని ఉవ్విళ్లూరుతారు. ఇతరులతో కాలం గడపడాన్ని ఆస్వాధిస్తారు. స్త్రీలు పురుషులకంటె ఎక్కువగా మాట్లాడుతారు ఎందుకంటే అధికంగా మాట్లాడుట ద్వారానే ఇతరులతో వారు సంబంధాన్ని కలిగి ఉంటారు. పురుషులు అంత ఎక్కువగా మాట్లాడరు. పురుషులు వారి భావోద్వేగాలను చూపెట్టరు. నాయకత్వపు పాత్రను పోషించుటకు, సమకూర్చుటకు పురుషులు సృష్టింపబడ్డారు. ఈ విషయంలో వారు రాణిస్తారు. ఇతరుల అవసరాలు, భావాలకు సున్నితంగా ఉండరు. స్త్రీలు ఈ విషయంలో ముందు ఉంటారు. స్త్రీలు సహజ తల్లులు. దేవుడు వారికి భిన్నమైన పాత్రలను ఇచ్చినప్పటికీ, స్త్రీ, పురుషులు దేవుని దృష్టిలో సమానులే. కుటుంబాన్ని నడిపించుటకు పురుషునికి హేతుబద్ధమైన పనేగాని వారికి సహాయం చేయుటకు స్త్రీ ఇతరుల అవసరాల విషయంలో సున్నితంగా ఉంటుంది. పురుషుల గుంపులో స్త్రీల యొక్క లాలత్వం, మృదులత్వం లోపిస్తుంది. దేవుడు స్త్రీని, పురుషుని ప్రత్యేకపాత్ర నిమిత్తం సృజించెను కాబట్టి పురుషుని యొక్క ఖాళీ స్థలాన్ని స్త్రీ పూడ్చును అని దేవుడు చెప్పినప్పుడు (ఆది 2:18,20) ఆయన ప్రేమ, సున్నితత్వం, ఉద్వేగాలు, మృదులత్వం మరియు మాతృత్వమూర్తి నైపుణ్యం మున్నను వాటిని గురించి ఆయన మాట్లాడుచున్నాడు (తీతు 2:3–5). ఆమె పురుషునిలోని ఖాళీస్థలాలను పూడ్చుతుంది. అలా చేయుట ద్వారా ఆమెలో వున్న ఖాళీ స్థలాలు కూడ నింపబడతాయి. అయితే ఆమె నాయకురాలు కాకూడదు. సంరక్షించడం, సమకూర్చడం పురుషుని బాధ్యత ఆమె ఖాళీ స్థలాలు అవి వాటిని పురుషుడు పూడ్చాలి. నడిపించుట ద్వారా ఆమెలో వున్న ఖాళీ స్థలాలు పూడ్చబడునట్లు ఆమె లోబడాలని దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడు (ఆది 3:16; ఎఫెసీ 5:23). దేవుడు భర్త ద్వారా కుటుంబాన్ని నడిపిస్తాడు గనుక స్త్రీ ప్రయోజనం పొందుతుంది. అంతేగాక నాయకునిగా తన బాధ్యతలను నెరవేర్చేలా అనుమతిస్తుంది. ఆమె ప్రయోజనం పొందుతుంది. ఎందుకంటే, యోసేపులో మరియ వ్యవహారంలో భావించినట్లు తన భర్త ద్వారా దేవుడు తన కుటుంబాన్ని నడిపిస్తున్నాడు అనే వాస్తవంలో ఆమె భద్రతా భావనపొందుతుంది.

భార్య ఇలాంటి వైఖరీని కలిగివున్నప్పుడు, ఆమె తన భర్తకోసం అనుదినం ప్రార్థిస్తుంది. అతడు నాయకుడు గనుక ఆమెకంటె ఈయన గొప్పవాడు అని అనిపించవచ్చును గాని, దేవుని అనుసరించాలనుకునే పురుషునికి, ఇది భారంతో కూడిన బాధ్యత. దేవుని అనుసరించడం అతనికి ఎంతో ముఖ్యము. దేవుడు అతనికి జ్ఞానము నడిపింపు ఇచ్చులాగున ప్రార్థించాలి. దైవభక్తి గల వ్యక్తిగా ఉండడం తేలికకాదు. చాలా మంది పురుషులు వారి జీవితంలో దైవభక్తి గల వ్యక్తుల మాదిరిని అనుసరించారు. అది ఎంతో కఠిన మనిపిస్తుంది. దేవుడు కోరిన విధంగా అతడు ఉండేలా దేవుడు నీ భర్తకు సహాయపడులాగున ప్రార్థించుము. ఇది ఉభయులకు శ్రేయస్కరము.

నీ భర్తకు లోబడుతూ, సేవచేస్తూ ప్రేమపూర్వకంగా నమ్మకంతో వ్యవహరించడం వలన దేవుని నుండి నీ భర్త నుండి గొప్ప ఘనతను పొందుతావు. సిప్పోరా మోషేకు లోబడలేదు (నిర్గమ 4:18–26). యెజెబేలు ఆహాబుకు లోబడలేదు (2 రాజులు 21 అధ్యా ) గోమెరు హోషేయకు లోబడలేదు (హెూషెయా 1–3). వారు ఎంతగా ఇబ్బందుల పాలయ్యారో మనకు తెలుసు.

**భర్త నిమిత్తం:** భర్త నడపింపుకు అనుమతించడం ద్వారా, దేవుడిచ్చిన పాత్రను అతడు పోషించగలడు మరియు నాయకత్వం వహించాలనే కోరికను తీర్చుకోగలడు (ఆది 3:16). స్త్రీ ప్రేమను పొందాలనే అవసరాన్ని కలిగి ఉంటుంది. పురుషుడు అవసరాన్ని తీర్చాలను కుంటాడు. అతడేమైవున్నాడో, అతడేమి చేస్తున్నాడో దానిని బట్టి తనను గౌరవించాలని పురుషులు కోరుతారు. కుటుంబం కోసం అతడెంత కష్టపడుతున్నాడో అందుకు నీవు కృతజ్ఞత భావనను కనబడాలని అతడు కోరుతాడు. అతనికి నీవు ఒక స్నేహితురాలిగా వుండి, అతనిని ఏవి సంతోషపరుస్తాయో వాటిని చేయాల్సిన అవసరం వుంది. అతడు ఇంటికి రావడం నీకెంతో సంతోషాన్నిస్తుందని అతడు తెలుసుకోవలసిన అవసరం ఉంది. జీవితం కఠినమైనదనిపించినప్పుడు, నీ ప్రోత్సాహం, నీ మద్దతు అతనికి అవసరం ఆయన నాయకత్వానికి లోబడుట ద్వారా తన భర్తకు ఏది అవసరమో దానిని భార్య సమకూర్చడం ఎంతో ప్రాముఖ్యమైన అంశము అతని కోసం దైవభక్తిగల స్త్రీ మాదిరిని కనబరచుట ద్వారా భార్య తన భర్త ఆధ్యాత్మికంగా ఎదుగుటలో సహాయపడగలదు (1 పేతురు 3:1). అతని యందు నమ్మికయుంచుట ద్వారా అతని పట్ల ప్రేమను చూపిస్తూ, ప్రోత్సహిస్తుంది. అతడు తన భార్యను బట్టి, తన

కుటుంబాన్ని బట్టి గర్వించగలడు. తన దైవభక్తిగల కుటుంబాన్ని బట్టి ఇతరుల నుండి గౌరవాన్ని, ఘనతను పొందుతాడు.

**ఇతరుల కోసం -** భర్తల గురించి మాట్లాడుచున్నప్పుడు చెప్పినట్లే, దైవభక్తి గల కుటుంబం లోకానికి దేవుని ప్రేమను క్రైస్తవులు ఆయన ప్రేమ ఏ విధంగా స్పందిస్తారో దానిని కూడ కనబరుస్తుంది. కుటుంబంలో వున్న బిడ్డలకు, సంఘంలో వున్న బిడ్డలకు ఒక ముఖ్యమైన మాదిరి ఇది నమ్మకంతో లోబడే స్త్రీ తన బిడ్డలకు, మరియు సంఘంలో సమాజంలో వున్న ఇతర స్త్రీలకు ఒక సుందరమైన మాదిరి.

**సి- లోబడే నమ్మకాన్ని ఎలా చూపించాలి?**

తమ భర్తలకు లోబడే నమ్మకాన్ని చూపించుట భార్యలకు ఎంతో ముఖ్యమని మనకు తెలుసు. వారి వివాహ జీవితంలో దీనిని చూపించే కొన్ని విధానాలేవి?

**నడిపించుటకు ఆయన యందు నమ్మకముంచుట ద్వారా-** ఇంతకు ముందే చెప్పినట్లు నమ్మకంలో లోబడుటద్వారా, దేవుని ఆజ్ఞను నెరవేర్చుటకు మరియు తన కుటుంబాన్ని నడిపించాలనే అంతరంగ కోరికను తీర్చుకునేలా అనుమతి దొరుకును.

**పవిత్రమైన జీవితాన్ని జీవించుట ద్వారా-** భార్యలు పాపరహితమైన పవిత్రమైన జీవితాన్ని జీవించాలి (1 పేతురు 3:2). నీ ఆలోచన, భావన మాట, క్రమంలో యేసువలె ఉండేలా ప్రయత్నించాలి నీ జీవితంలో ఆత్మఫలం స్పష్టంగా కనబడాలి (గలతీ 5:22-24). యేసుకు విధేయతతో కూడిన జీవితాన్ని నీవు జీవిస్తూవుంటే, నీ భర్తను యేసు కోరిన విధంగా జీవించేలా చేయుటకు తేలిక పరచును. నీ భర్త దేవుని అనుసరిస్తున్నాడా లేదా అన్నది కాదు ముఖ్యం, భార్య అనుదినం బైబిలును పఠించాలి, ప్రార్థించాలి, యేసుకు విధేయురాలై ఆయనను అనుకరించి జీవించాలి.

**గౌరవం, భక్తిభావన ద్వారా -** భక్తి భావనతో భార్యలు జీవించాలి అని పేతురు చెబుతున్నాడు (1 పేతురు 3:2) మరియు భార్యలు తమ భర్తలను గౌరవించాలి అని పౌలు చెబుతున్నాడు (ఎఫెసీ 5:33). ఈ రెండింటి అర్థం ఒక్కటే. ప్రతి భర్త తన భార్యచే గౌరవించబడాలని కోరుకుంటాడు. స్త్రీలకు ప్రేమ అవసరం నీ భర్త ప్రేమ పూర్వకంగా వ్యవహరించకపోతే నీకు ఎలా అనిపిస్తుందో భార్యా, ఒకసారి ఆలోచించుము. నీవు నీ భర్తను గౌరవించకపోతే అతడు అలాగు బాధపడతాడు. వారి గాయాలను లోపలే దాచుకునే స్వభావం భర్తలది, కొన్నిసార్లు

కోపపడడం, ఇతరులను గాయపరచడం కూడా దానివల్లే చేస్తూ ఉంటారు. భర్తలకు గౌరవం అవసరం ఉంది. తన కుటుంబాన్ని నడిపించడం, వారికి కావలసిన వాటిని సమకూర్చడం ద్వారా మంచిపని చేస్తున్నారు అనే భావన భర్తకు కలగాలి. ఏ విషయంలోనైనా నీవు నీ భర్తకు చెందవలసిన గౌరవాన్ని ఇవ్వడం లేదేమో అడిగి తెలుసుకొని సరిదిద్దుకొనుము గమనించండి. తన భర్తను ప్రేమించాలి అని బైబిలు భార్యను ఆజ్ఞాపించడంలేదు, అది సహజంగానే జరుగుతుంది. దానికి ఆజ్ఞ అక్కర్లేదు. అయితే దేవుని సహాయంతోనే భర్తను గౌరవించగలదు, తరచుగా అది ఎంతో కష్టమనిపిస్తుంది. విమర్శించుట ద్వారా కాక ప్రశంసించుట ద్వారా అతనికి గౌరవించుము. ఇతరుల యెదుట అతని పొగడుము మంచి భర్తగా ఉండుటకు ఎలాగు అతడు ప్రయత్నిస్తున్నాడో మెచ్చుకొనుము అతడు చెప్పేది శ్రద్ధగా వినుము. అతని భయాలను అర్థం చేసికొనుము. అతడు చెప్పేది నీకు అర్థం కాకపోతే వివరణ కోరుము. నీ స్వంత అవసరాలకంటే ముందు అతని అవసరాలకు ప్రాధాన్యత నిమ్ము. ఇతరులతో అతని పోల్చకుము; నిన్ను మరో స్త్రీతో పోల్చితే నీకు నచ్చదు గదా! అతని ప్రోత్సహించుటకు చేయవలసినందంతా చేయుము. అనుదినం దయగలమాటలనే పలుకుము. అతని యందు నీవు నమ్మికముంచావని అతడు ఎరిగేలా చేయుము. నిన్ను గూర్చి, నీ బిడ్డలను గూర్చి నీ భర్తకు అంతా తెలుసు అని భావించకూడదు. గౌరవంగా, ప్రేమ పూర్వకంగా అతనికి విషయాలను తెలపాల్సి వుంది. నీవు ఏ విషయంలోనైన సమ్మతించకపోతే, గౌరవంగా చెప్పుము. తన కుటుంబాన్ని చంపుటకు దావీదు వస్తున్నప్పుడు అబీగయీలు దావీదును సముదాయించింది, అయితే ఆమె ఎంతో మృదువగా, జాగ్రత్తగా చేసింది (1 సమా 25 అధ్యా). నీ కంఠస్వరం తీవ్రతను అదుపులో ఉంచుకొనుము. గొంతు చించుకొని అరవద్దు (సామె 18:21). నీవు గమనించకపోవచ్చును. పురుషులు తమలో దాగివున్న కోపాన్ని ఎప్పుడైనా వెళ్లగక్కగలరు. నీవు కోపంతో మాట్లాడకుండా జాగ్రత్త పడుము. ఆ విషయంలో ప్రార్థించి, ప్రభువుతో సరిచేసుకొని ఆ తరువాత మాట్లాడుము – గుర్తుంచుకొనుము, వాదిస్తే, ఇద్దరు ఓడిపోతారు. గెలిచేది అపవాది. నీ భర్తతో, ప్రేమ పూర్వకంగా సత్యమునే పలకాలి. అబీగయీలు దావీదుతో పలికినట్లు (1 సమూ 25 అధ్యా) అయితే విమర్శించవద్దు, నసపెట్టవద్దు (సామె 25:24, 18:21). ప్రోత్సహించుటకు, మద్దతు తెలుపుటకు భర్తలకు భార్యలు కావాలి. చాలా మంది

భార్యలు తమలో వున్న బలహీనతలు ఎరిగి ఉంటారు. వాటిని వారు ఏ మాత్రం ఇష్టపడరు. వీటిని అధిగమించుటకు నీ సహాయాన్ని వారు కోరుతున్నారు. బలహీనతలు ఎత్తిచూపే వారంటే అసహ్యం.

దేవుడు నీపట్ల ఎంత సహనాన్నిచూపిస్తున్నాడో నీవు నీ భర్త పట్ల అంతటి సహనాన్ని చూపించాలి (మత్తయి 7:5). నీ ఆలోచలు, భావాలు నీ భర్తకు తెలుసును అని భావించుము, అతనికి అవేవియు తెలియవు ఒకవేళ నీవు అతనికి తెలియజెప్పిన సరిగ్గా అర్థం చేసుకోలేకపోవచ్చును లేదా మరచిపోవచ్చును నీవు అనేకసార్లు గుర్తు చేసినప్పటికీ అతడు మాట్లాడుచుండగా ఓపికతో వినుము. అది ఇంతకు ముందే చెప్పిన విషయమైనప్పటికీ అతని గురించి నీవు శ్రద్ధ కలిగివున్నావని, అతడంటే నీకు గౌరవమని, ఇష్టమని అది చూపిస్తుంది.

**అతని స్నేహితురాలుగా ఉండుట ద్వారా:** కొంతమంది స్త్రీలు, స్త్రీలనే స్నేహితులుగా కోరుకుంటారు. ఎందుకంటె, వాళ్లయితే ఆలోచనలను, భావాలను సరిగ్గా అర్థం చేసుకుంటారు అని వారి ఆలోచన అయితే భార్యభర్తలే మంచి స్నేహితులుగా ఉండాలని దేవుడు కోరుతున్నాడు. అందుకే పాపం లోకంలోనికి ప్రవేశించకముందే ఆయన ఆదాము హవ్వలను సృజించాడు.

**మృధువుగా సాధువుగా ఉండుట ద్వారా:** ఎక్కువగా, గట్టిగా మాట్లాడే స్త్రీని ఎవరూ ఇష్టపడరు. ఆమె క్రీస్తును అనుకరించుట లేదని స్పష్టమవుతుంది. స్త్రీలు సాధువైనట్టియు, మృధువైనట్టియు గుణమును కలిగి ఉండాలని పేతురు చెబుతున్నాడు (1 పేతురు 3:4) నీ భర్తను సరిద్దేటప్పుడు లేదా అతనితో సమ్మతించనప్పుడు కూడా దయగలిగి, మృధువుగా ఎల్లప్పుడు నడుచుకొనుము. అతని బలహీనతల మీదే దృష్టిని పెట్టవద్దు. ఇంట్లోకూడా. బయట వ్యవహరించినట్లే వ్యవహరించాలి. అతడు చేసిన పొరపాట్లను అపజయాలను గురించి కాక అతడు చేసే మంచి పనులను గురించి ఆలోచించుము (ఫిలి 4:8).

**లైంగిక కలయికకు అనుమతినిచ్చుట ద్వారా:** తమ భర్తలను అదుపు చేయుటకు కొందరు స్త్రీలు లైంగిక కలయికను అడ్డం పెట్టుకుంటారు. ఆ విధంగా వారిని శిక్షిస్తారు. వారికిష్టమైన దానిని చేయకపోయినా, అయిష్టమైన దానిని చేసినా, దెలీలా సమ్సోనుతో వ్యవహరించినట్లు నీవు చేయకూడదు. యూదాతో తామారు చేసినట్లు చేయక నీ దేహం నీది కాదు నీ భర్తది అని దేవుడు చెబుతున్నాడు. నీ

భర్తనే దేహాన్ని ఏ విధంగా ఆస్వాధిస్తున్నాడో ఆ విధంగా నీ భర్తదేహాన్ని నీవు ఆస్వాదించాలి (1 కొరింథీ 7:25) లైంగిక కలయిను ఆపుకోవలసిన అవసరం లేదు. లైంగిక కలయికలో పాల్గొని, భర్తతో పాటు సుఖాన్ని ఆస్వాదించాలి. దేవుడే లైంగిక కలయికను సృజించి భార్యభర్తలు ఆనందించడానికి ఇచ్చాడు. దేవుని వివాహ బహుమతి లైంగిక కలయిక. దానిని మనం ఆస్వాదించినప్పుడు దేవుడు ఎంతో సంతోషిస్తాడు.

**భయపడకుండా ఉండుట ద్వారా:** భార్యలకు వ్యతిరేకంగా సాతానుడు వాడే అతి పెద్ద ఆయుధం భయం(1 పేతురు 3:6) సరైన దానిని చెప్పుటకు లేదా చేయుటకు భయపడకూడదు. విఫలం చెందుతాననో లేదా అవమానం పాలౌతానేమో అని భయపడొద్దు. యేసు కోరిన విధంగా నీవు చేస్తూ, ఆయనను అనుసరిస్తున్నాను అని నీవు ఎరిగినంత వరకు ఇతరులు ఏమనకుంటారో అనే విషయమై భయపడకూడదు. నీ భర్త దేవుని సరిగ్గా అనుసరించకపోతే నీకేమి జరుగుతుందోనని భయపడొద్దు దేవుడు ఇంకా నీ జీవితాన్ని, నీ కుటుంబ నియంత్రణలోనే ఉంచుకున్నాడు , సమస్తం సమకూడి మేలే జరుగును (రోమా 8:28). నీ అవసరాలను నీ బర్త తీర్చకపోతే ఏం జరుగతుందో అని భయపడవద్దు. నీ అవసరాలను యేసయ్యకు తెలియజేయుము. ఏ వ్యక్తి కూడ తన భార్య అవసరాలన్నింటిని తీర్చలేడు. వాటన్నింటిని దేవుడే సమకూర్చుతాడు తన భర్తలు తీర్చలేని అవసరాల నిమిత్తం భార్యలను తన యొద్దకు రావాలని దేవుడు కోరుతున్నాడు, ప్రార్ధించుము, బైబిలును క్రమంగా పఠించుము. ఆధ్యాత్మికం ఎదుగుతూ ఉండుము. ఏది ఏమైనా దైవభక్తితో జీవించుము. ఇతరుల పాపాలు నిన్ను పాపం చేసేలా ప్రేరేపించనీయకుము. నీ తీరని అవసరాలను యేసునొద్దకు తీసుకొని పోయి వాటిని తీర్చమని అడుగుము.

**నీ భర్తను క్షమించుట ద్వారా:** గాయపరచే లేదా కృంగదీసే పనిని నీ భర్త చేస్తే, ఎంత త్వరగా అయితే అంత త్వరగా అతని క్షమించుము, అలాగే భర్త కూడా తన భార్యపట్ల చేయాలి (ఎఫెసీ 4:26-27; 31-32). దైవభక్తి గల భార్య మంచి క్షమించేదై ఉండాలి, రోజుకు 490సార్లు అయినా (మత్త 18:21-35) భార్యలు యేసువలె ఉండాలి , కాబట్టి ఆయన క్షమించినట్లే వారు క్షమించాలి.

## డి. లోబడే నమ్మకాన్ని ఎలా పొందగలరు?

భార్య తన భర్త పట్ల లోబడే నమ్మకాన్ని కలిగి ఉండాలని దేవుడు కోరుతున్నాడు. భర్త మీద నమ్మకం పెట్టుకొని అధారపడడం భార్యకు అంత సులభం కాదు ఏదో ఉద్వేగపరంగా చేయకుండా యేసుకు లోబడుతూ తన భర్త పట్ల నమ్మకాన్ని, ప్రేమను ఎలా ఆమె కలిగి ఉండగలదు? దేవునితో అన్యోన్య వ్యక్తిగత సంబంధాన్ని కలిగి ఉండుటవలన – యేసు బలంతోనే దీనిని చేయగలదు. అనుదినం ప్రార్థిస్తూ, వాక్యాన్ని చదువుతూ ఆయనతో సమయాన్ని గడపాలంటే నీ జీవితంలో పాపం లేకుండా చూసుకో. నీవు ఇతర పనులు చేస్తున్నప్పుడు కూడా నీవు ప్రార్థించవచ్చును రోజంతా. నీ జీవితంలో దేవుని కృప, కనికరాల మీద ఆధారపడుతూ జీవించుము. నీ భర్త తీర్చలేని అవసరాన్ని నీవు కలిగివుండే, దాని గురించి నీ భర్తతో మాట్లాడుము. అదే సమయంలో దేవునితో విన్నవించుకొనుము. నీ అవసరాలు తీర్చబడుతాయని నమ్ముము. తప్పక తీర్చబడతాయి. ఇంతకు ముందు చెప్పినట్లు, భర్త తీర్చలేని అవసరాలను తీర్చుతాను అని దేవుడే వాగ్దానం చేశాడు (యిర్మీయా 49:11).

**పరిశుద్ధాత్మ ఫలంలో నింపబడుట ద్వారా:** యేసుకోసం నీవు జీవిస్తూ ఉంటే, నీ తలంపులలో క్రియలలో ఆయనకు మొదటి స్థానమిస్తే, ఆయన తన పరిశుద్ధాత్మతో నింపుతాడు, ఆయన ఫలం నీలో పుడుతుంది – ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహం, వీటికి విరోధమైన నియమమేది లేదు (గలతీ 5:22–24), నీ హృదయమంతటితో ఆయనను ప్రేమించు, నమ్ము, కేవలం నటించవద్దు, భావన చెందొద్దు. నీలో దేవుడు ఈ లక్షణాలను పుట్టించునట్లు అనుదినము ప్రార్థించుము.

**యేసు మాదిరిని అనుసరించుట ద్వారా:** యేసు తన పరలోకతండ్రికి ఏ విధంగా లోబడ్డాడో ఏ విధంగా నమ్మకముంచాడో అదే మాదిరిని భార్యలు తమ జీవితంలో అనుసరించాలి (మత్తయి 20:26–28; 10:24–25; యోహాను 13:1–17) యోసేపుతో మరియ మాదిరిని కూడ అనుసరించుము. నీకు పరిచయమైన వారిలో యేసును అనుసరించే స్త్రీని అనుసరించుము. ఆమెను నీతో కలిసి ప్రార్థించమని ఈ విషయంలో సహాయం చేయుమని అడుగుము. ఇరువురికి ప్రోత్సాహకరంగా ఉండగలదు.

## ముగింపు :

నీ భర్తకై దేవునికి వందనాలు చెల్లించు ఆయన కోసం ప్రార్థించు. నీకోసం ప్రార్థించు.. గుర్తుంచుకొనుము, నీ భర్త నీకేమి చేయగలడు అని ఆలోచించక, నీ భర్త కోసం నీవేమి చేయగలవో ఆలోచించుము. ఆయన అవసరాలకు నీవు ప్రాధాన్యతనిస్తే, నీ అవసరాలకు అతడు ప్రాధాన్యతనిస్తాడు. అప్పుడు మీ వివాహం దేవుడు కోరిన విధంగా ఉంటుంది.

యేసుతో ఎలాంటి సంబంధం ఉందో అలాంటి సంబంధాన్ని మీరు కలిగి ఉంటారు. అందుకే యేసు తనకు తానే పెండ్లికుమారునిగా, మనలను ఆయన పెండ్లి కుమార్తెగా పిలుచుచున్నాడు.

భార్యల నుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడో, ఏ విధంగా దానిని చేయాలో ఇప్పటి వరకు తెలుసుకున్నావు. నీ భర్త యెడల లోబడే నమ్మకాన్ని చూపించగలుగునట్లు యేసు మాదిరిని అనుసరించి, ఆత్మఫలం మీద ఆధారపడుము. ఇప్పుడు, పరిచర్యలో వున్నవారి వివాహాలు ఏ విధంగా ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడో చూద్దాం!

### నా భార్య నుండి...

“దేనిగూర్చియు చింతపడకుడిగాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనలచేత కృతజ్ఞతా పూర్వకముగా మీ విన్నపములను దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును, మీ తలంపులకును కావాలియుండును” (ఫిలి 4:6–7).

భయపడవద్దని దేవుడు మనలను ఆజ్ఞాపిస్తున్నాడు. స్త్రీలముగా మనము భయపడకూడదని ఎంచుకోవాలి. దీనిని ఎలా చేయాలో పౌలు చెబుతున్నాడు – నీ మనస్సులో దేవుని యందు నమ్మికముంచి, భయపడకూడదని తీర్మానం చేసుకోవాలి, నీ ప్రత్యేకమైన సమస్యను పరిష్కరించుమని దేవుని అడుగుతూ. దేవుడు నీ జీవితంలో చూపిన మంచితనాన్ని బట్టి సంతోషించుము, కృతజ్ఞతలు చెల్లించుము, ఆయన నీ పట్ల కనికరాన్ని ప్రేమను ఎల్లప్పుడూ చూపిస్తూనే ఉన్నాడు. అప్పుడే దేవుని నుండి వచ్చేసమాధానం నీ హృదయాన్ని నింపుతుంది, యేసు సమాధానకర్తయగు అధిపతి అని పిలువబడ్డాడు.

# 111. వివాహము మరియు పరిచర్య

**ముఖ్య తలంపు** : కాపరులు తమ భార్యలతో కలిసి ఒక జట్టుగా పనిచేయాలని, పరిచర్యకంటె ముందు తమ వివాహానికి ప్రాధాన్యత నివ్వాలని, తమ బిడ్డలను నిర్లక్ష్యం చేయకూడదని దేవుడు కోరుతున్నాడు.

ఈ అధ్యాయం కాపరులకు మరియు వారి భార్యల కొరకు వ్రాయబడింది. అయినా సంఘంలో వివిధ విభాగాలలో పనిచేసే వారందరికి, పెద్దలకు కూడా ఇది వర్తిస్తుంది. నీవు ఎలాంటి పరిచర్య చేయక పోయినా ఈ గ్రంథాన్ని చదవడం ప్రయోజనకరమే. క్రైస్తవ వివాహాలన్నింటికి ఇది సహాయకరమైన మరియు విలువైన సమాచారాన్ని అందిస్తుంది.

దేవుడు ఉద్దేశించిన ప్రకారం వివాహాన్ని కలిగివుండడం కఠిన పరిశ్రమే, గాని అది నిజమైన ఆశీర్వాదం. కాపరిగా పనిచేయడం కూడా కఠినమైన పనేగాని అది కూడా గొప్ప దీవెనను తేగలదు. వివాహం, కాపరిగా పనిచేయడం కలిపితే ఇంకా కఠినమైన పరిశ్రమేగాని దాని వలన గొప్ప ప్రతిఫలాన్ని పొందగలం. సాతాను భర్తలపై, తండ్రులపై, క్రైస్తవ కుటుంబాలపై కాపరులపై దాడి చేస్తాడు. ఇవన్నియు నీకు వున్నాయంటే, నీకు తెలుసు నీ మీద దాడి జరుగునని. దైవభక్తి కలిగిన కాపరుల కుటుంబాల మాదిరిని తరచుగా మనం చూడలేము, కాబట్టి అదేలాగుంటుందో మనకు తెలియదు. బైబిలులో అలాంటి కుటుంబమే ఒకటి

ఉంది, దానిని మనం మాదిరిగా వాడుదాం : వారే అకుల ప్రిస్కిల్లాలు.

**అకుల, ప్రిస్కల్లా :** అకుల, ప్రిస్కల్లాలు యూదులు, రోమా పట్టణంలో జీవిస్తున్నారు గాని హింసలు చెలరేగినప్పుడు వారు ఆ పట్టణాన్ని వదలివెళ్లాల్సి వచ్చింది. వారు కొరింథీ పట్టణానికి వచ్చి డేరాలు కుడుతూ బ్రతికేవారు (అపొ.కా. 18:1-2). పరిచర్యకోసం పౌలు కొరింథీ పట్టణానికి వచ్చినప్పుడు, అతడు కూడా డేరాలను కుట్టేవాడు గనుక వీరితో పరిచయం ఏర్పడింది (అపొ.కా. 18:3). వారితో కలిసి ఉండుమని అకుల, ప్రిస్కల్లాలు పౌలును కోరగా వారితో కలిసి డేరాలు కుడుతూ అక్కడే ఉండిపోయెను. ప్రతి సబ్బాతు రోజునా, పౌలు సమాజమందిరంలో మాట్లాడుతూ, యూదులకు, గ్రీకులకు మెస్సీయా వచ్చేశాడు అని బోధించేవాడు (అపొ.కా. 18:4). అకుల ప్రిస్కల్లాలు డేరాలు కుడుతూ పౌలుతో సమయాన్ని గడుపుచుండగా, సమాజమందిరంలో కలుసుకొనుచుండగా, యేసే మెస్సీయాయని

వారికి బోధించెను, ఆ విధంగా వారు యేసునందు విశ్వాసముంచిరి.

ఒక సంవత్సరమున్నర కాలం పౌలుతో వారు మాట్లాడుచుండిరి. ఆ విధంగా పౌలు పరిచర్యకు వారు సహాయపడుచుండిరి. వారికి అనుదినం బోధిస్తూ, వారిని శిక్షణలో నడిపించెను, కొంతకాలానికి దేవుడు తన పరిచర్యకు పిలిచాడని వారు గ్రహించి, సేవకు సమర్పించుకొనిరి.

ఆ తరువాత, మరో పట్టణంలో సేవచేయుటకు దేవుడు నన్ను పిలుస్తున్నాడని పౌలు భావించి ఎఫెసీకి బయలుదేరెను (అపో.కా. 18:18–19) అకుల; ప్రిస్కిల్లాలు అతనితోపాటు వెళ్లిరి. వెంటనే పౌలు వారిని ఎఫెసీలో పరిచర్యను కొనసాగించుటకు విడిచి సిరియాకు బయలుదేరెను. పౌలు లేకుండా వారి మొదటి పరిచర్య అది. అయితే ఇంతకు ముందే వారికి పౌలు శిక్షణ ఇచ్చాడు గనుక ఇబ్బంది లేదు. ఆసియా మైనర్‌లో ఎఫెసీ ఎంతో ప్రభావ బరితమైన పట్టణం. ఆదిమ సంఘానికి ఆ తరువాత కేంద్రబిందువైంది. అకిలా ప్రిస్కిల్లాలు ఆ సంఘాన్ని నడిపించారు. ఆ సంఘం గృహంలో కూడుకునేది (1 కొరింథీ 16:19).

అక్కడ వారున్నప్పుడు జరిగిన ఒక ప్రాముఖ్యమైన సంఘటన ఏదనగా, గొప్ప బైబిలు పండితుడైన అపొల్లోస్ ఎఫెసీ పట్టణానికి వచ్చి యేసును గురించి బోధిస్తూ ఉండెను. గాని ఆయన మరణం పునరుత్థానాలను గురించి అతడు ప్రస్తావించలేదు.. అతడు కేవలం యోహాను బాప్తిస్మము గురించి బోధించెను (అపో.కా. 18:24–26). అకుల ప్రిస్కిల్లాలు అతనిని తమ ఇంటికి ఆహ్వానించారు, అప్పుడు అపొల్లోస్‌కు యేసు మరణ పునరుత్థానాలను గురించి బోధించిరి (అపో.కా. 18:26). అతనిని వారు సత్యంలోకి నడిపించి, స్థిరపరచిరి. అతడు శక్తివంతమైన సంఘ స్థాఃకునిగా అనేక సంవత్సరాల కాలం పాటు పనిచేసెను (అపో.కా. 18:25). ఆ తరువాత, తిరిగి వారు పరిచర్య నిమిత్తం రోమా పట్టణానికి వచ్చారు (రోమా 16:3). బహుశ అక్కడ వారితో ఇంతకు ముందే తెలిసిన యూదులకు బోధ చేయుటకు వచ్చి పౌలు నిమిత్తం, ఇతరుల నిమిత్తం వారి జీవితాలను పణంగా పెట్టడానికి సాహసించారు (రోమా 16:3). అనేక సంవత్సరాల అనంతరం వారి తిరిగి ఎఫెసీకి వచ్చిరి (2 తిమోతి 4:19). వారి కలసి ఫలబరితమైన పరిచర్యను చాలాకాలంపాటు కొనసాగించారు. వారి వివాహాన్ని గమనిస్తే, పరిచర్యకు నేటి పాస్టర్లకు, వారి భార్యలకు పనికొచ్చే కొన్ని సూత్రాలను కనుగొనగలము.

### ఎ) వారు ఒక జట్టుగా కలిసి పనిచేశారు

వారు ప్రయాణం చేసి ఒక జట్టుగా పనిచేశారు. యేసుతో ప్రయాణం చేసేటప్పుడు యేసు శిష్యులు తమ భార్యలను వెంటతీసికొని వెళ్లేవారు (మత్తయి 27:55; మార్కు 15:4; లూకా 23:55); ఆ తరువాత, వారు వివిధ పట్టణాలలో నూతన సంఘాలను ప్రారంభించినప్పుడు కూడా ఆ విధంగా చేసిరి (1 కొరింథీ 9:5). పేతురు ఆ విధంగానే చేసెను (1 కొరింథీ 9:5). వారి పరిచర్యలో ఈ స్త్రీలు అత్యవసరమైన వారు, పరిచర్యకు ఎంతో దోహదపడిరి. అకుల ప్రిస్కిల్లాలు భార్యభర్తల జట్టు, పట్టణాలను దర్శిస్తూ, కలిసి ప్రయాణం చేస్తూ, కలిసి సువార్తపని చేశారు.

పరిచర్య పనిలో పాస్టర్లు తమ భార్యలను కూడా నిమగ్నులను చేయాలని దేవుడు కోరుతున్నాడు. ఈ పుస్తకంలో చూసినట్లు, సంపూర్ణులగుటకు భర్తలకు భార్యలు అవసరం ఉంది (ఆది 2:18,20).

రెండు దేహాలలో ఒక వ్యక్తిగా ఉండాల్సి వుంది (ఆది 2:24). అత్యవసరమైతే తప్ప వారు వేరు వేరుగా ఉండకూడదు. (1 కొరింథీ 7:5) అది కూడా స్వల్పకాలం వరకే. పాస్టర్లకు మంచి స్నేహితురాలు, ప్రార్థన భాగస్వామి, ఆలోచనలను పంచుకునేది భార్యే. పాస్టర్లకు కావలసిన ప్రోత్సాహాన్ని అందించేది వారి భార్యలే. వారికున్న కృపావరాలను సంపూర్ణం చేయుటకు భార్యలకు దేవుడిచ్చిన కృపావరాల అవసరం ఎంతో ఉంది. వారి వ్యక్తిగత బలం మరియు వారి పరిచర్య పరిపుష్టి కొరకు కాపరులు తమ భార్యలతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది.

వారి ఒకరి కొకరు సహాయపడుచుండిరి; అపొ.కార్యాన్ని గ్రంథంలో అకిలా ప్రిస్కల్లాలను గురించి ఆరు సార్లు పేర్కొనబడింది. అకుల పాస్టరు, ప్రిస్కల్లా అతని భార్య రెండుసార్లు అకుల పేరు మొదట పేర్కొనబడితే నాలుగుసార్లు ప్రిస్కిల్లా పేరు మొదట పేర్కొనబడింది. ఆమె పేరు మొదట పేర్కొనబడిన నాలుగుసార్లు దేవుడు ఆమెకిచ్చిన తలాంతాలను వాడుతూ ఆమె సంఘాన్ని నడిపించేదేమో, బోధించే వరాన్ని ఆమె కలిగి ఉండెను. మంచి బోధకురాలు ప్రిస్కిల్లా. కొంతమంది భావన ఏమిటంటే, హెబ్రీ పత్రికను ఆమె వ్రాసిందేమో ఎందుకంటె పౌలు శైలిలో అది వ్రాయబడింది. ఆమెకు బోధించినది కూడా పౌలే. అయితే ఇంకొకరెవరో వ్రాసినట్టుగా తోచే విధంగా భిన్నంగా ఉంది. ఈ హెబ్రీ గ్రంథానికి రచయిత పేరు లేదు. ఒక స్త్రీ రాసిందంటే అభ్యంతరం వ్యక్తం

చేస్తారు అని పేరు వ్రాయలేదేమో. ఆమెనే హెబ్రీ పత్రికను వ్రాసిందేమో, దేవుడు ఒక స్త్రీని ఏర్పాటు చేసికొని వ్రాయించాడని కొందరు నమ్మరు, వారి వలన సమస్య రాకూడదనే, ఇప్పుడు కొందరు పురుషునితో పాటు స్త్రీ కలసి పనిచేయకూడదనే వాదనతో వస్తున్నారు. స్త్రీకి పురుషునిపై అధికారం లేదు, పురుషుని అధికారం క్రిందే స్త్రీ ఉండాలి అని వారు వాదిస్తారు గాని, పరిచర్య కోసం వారిద్దరు వారి వారి కృపావరాలను వాడాలి అని పౌలు చెబుతున్నాడు (1 తిమో 2:11-15). వారు ప్రయాణిస్తుండగా, పరిచర్య చేస్తుండగా కచ్చితంగా ప్రిస్కిల్లా తన భర్త అధికారం క్రిందే ఉంది. డెబోరా యూదులను నడిపించింది కాని బరాకు అధికారం క్రింద (న్యాయాధి 4-5 అధ్యా). నేడు తన భర్తతో కలిసి పనిచేసే పాస్టర్ల భార్యల విషయంలో కూడా ఇది నిజము.

తనకులేని వరం తన భార్యయగు ప్రిస్కిల్లాకు ఉందని అకుల గ్రహించి పరిచర్యలో ఆమెను వాడుకున్నాడు. ఆమెను బట్టి అసూయచెందలేదు, పరిచర్యకు అడ్డుగా తన గర్వాన్ని రాకుండా చూసుకున్నాడు. ఒక వ్యక్తిగా కాపరిగా సంపూర్ణునిగా ఉండుటకు ఆమెను దేవుడు ఇచ్చాడు. ఆమె చక్కటి పనితనాన్ని ప్రదర్శించింది. నేటి పాస్టర్ల భార్యల విషయంలోను అది నిజము. తమ భార్యలకున్న వరాలను భర్తలు గుర్తించి, వారిని తన పరిచర్యలో వాడుకోవాలి. ఆ విధంగా చేస్తే రెండంతలుగా పరిచర్యను కొనసాగించ వచ్చును. ఈ విధంగా ఒక జట్టుగా కలిసి పనిచేయడంవలన వివాహం ఎంత బాగా గట్టిపడుతుందో చెప్పడానికి ఇదొక మంచి ఉదాహరణ.

**భార్య సహాయ కాపరి కాదు, సహాయకురాలు:** తరచుగా, తమ భార్యలు పరిచర్యలో పాస్టర్లకు సహాయపడినప్పుడు, ఎవ్వరు చేయుటకు ముందుకురాని కఠిన పనిని వారికి అప్పగిస్తూ ఉంటారు. కృపావరం పొందిన పాస్టరు భార్య చేయవలసిన పని ఇది అని దేవుడుచెప్పలేదు. కాపరులు ఎలాంటి పరిచర్య చేయాలని పిలువబడ్డారో, వారి భార్యలు కూడా అలాంటి పరిచర్యనే చేయాలని దేవుడు పిలిచాడు. ఇతరులు చేయదగని పనిని వారు చేయకూడదు లేదా వారు ఏ పని చేయుటకు కృపావరాన్ని ఇచ్చాడో దానిని చేయుటకు తీరిక లేని విధంగా చిన్న చిన్న పనులలో నిమగ్నం కాకూడదు. కాపరులు సేవ నిమిత్తం ఇతరులకు శిక్షణ ఇవ్వాలి (ఎఫెసీ 4:12). ఇతరులు చేయగల పనిని ప్రిస్కిల్లాకు అకుల అప్పగించలేదు. లేదా తాను చేయుటకు ఇష్టపడని పని ఆమెకు అప్పగించలేదు.

ఆమె అధిక పనివత్తిడికి గురికాకుండా కాపాడాడు. ఏ పనినైతే ఆమె మాత్రమే చేయగలదో ఆ పని నిమిత్తం ఆమెను వాడుకున్నాడు. మిగతా పనులను ఇతరులకు అప్పగించాడు అకుల. నీ భార్య ఆధ్యాత్మిక వరాలు ఏవో నీకు తెలుసా? వాటిని వాడుకొనుటకు నీవేమి చేస్తున్నావు?

ఇద్దరు కలిసి చర్చించుకోవాలి, ధ్యానించాలి : అకుల, ప్రిస్కిల్లాలు ఇద్దరు కలిసి బైబిలు అధ్యయనాన్ని, ప్రార్థనను కొనసగించేవారేమో. భర్త చొరవ చూపి నడిపించాలి గాని భార్యకూడా తనకు దేవుడు బోధించిన సత్యాలను పంచుకోవాలి. యేసులో భార్య భర్తలు ఆధ్యాత్మికంగా సమానులే (గలతీ 3:28).

**ఆమె జ్ఞానాల్ని, అంతర్‌దృష్టిని నమ్ముము:** ఆమె సూచనను, గమనికలను, అంతర్‌దృష్టిని భర్త పరిగణలోనికి తీసుకోవాలి. తాను చూడని వాటిని ఆమె చూడగలదు. గమనించగలదు. నా సందేశాలకు నా భార్య అద్భుతమైన ఆలోచనలను చేర్చుతుంది. సందేశాన్ని మెరుగుపరచడానికి కావలసిన సూచనలను ఆమె అందిస్తుంది. బోధించే, కౌన్సిలింగ్ చేసే నా కృపావరానికి ఆమె సౌవార్తీకరణ, ప్రార్థన వరాలు ఎంతో సహకరిస్తాయి. ఒక జట్టుగా మేము కలిసి ప్రార్థిస్తాము. కలిసి పనిచేస్తాము. ఆమె అవసరం నాకెంతో వుంది. ఆమె లేకుండా నేను ఇప్పుడున్నట్లుగా ఒక వ్యక్తిగా లేదా ఒక కాపరిగా ఉండేవాన్ని కాదు. సామెతలు 31:10-31లో స్త్రీ కొనియాడబడింది. ఆమెకున్న వరాలను వాడుటకు ఆమె భర్త అనేక అవకాశాలను ఇచ్చాడు. ఆమె నిజంగా అతనికి దీవెనకరంగా ఉ ండెను. స్త్రీలు ఆమెవలె ఉండాలంటే ప్రోత్సహించే భర్తలు ఉండాలి. ఆమె వరాలను వాడుకునేలా అవకాశాలను ఇచ్చే భర్తలు కావాలి.

భార్యలు దేవునికి అతి సమీపంగా ఉంటూ వారిచ్చే సూచనలను బట్టి వారి భర్తలు మార్గం వైదొలగకుండా ఉండాలి. హవ్వవలె ఉండకూడదు (1 తిమోతి 2:11-15). యోబు భార్యవలె ఉండకూడదు (యోబు 2:9) యెజెబేలు రాణివలె ఉండకూడదు (1 రాజు 21:7-16) లేదా సిప్పోరావలె ఉండకూడదు (నిర్గమ 4:25-26). భర్తలు కూడా, తమ భార్యలకు సరైన నడిపింపు ఇవ్వకపోవచ్చును అబ్రాహామువలె శారాకు (ఆది 12:13-19; 20:5-12) లేదా అననీయ సప్పిరాకు ఇచ్చినట్లు (అపొ.కా.5:2) కొన్నిసార్లు భార్యలు ఇచ్చిన మంచి సలహాలను కూడా నిర్లక్ష్యం చేయవచ్చును పిలాతు వలె (మత్త 27:19).

## బి. వారు వివాహానికి ప్రాధాన్యత నిచ్చారు

**మొదటి ప్రాధాన్యత:** బైబిలును చదవడం, ప్రార్థించడం కాపరుల మొదట ప్రాధాన్యత, అదనంగా వారి శారీరక ఆరోగ్యం విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. ఆ తరువాత తన భార్యకు ప్రాధాన్యత నివ్వాలి. ఆ తరువాత బిడ్డలు, తరువాత సంఘము, తన తల్లిదండ్రులు, వివాహం పరిచర్యకంటె ప్రాధాన్యమైనది.

ఒక కాపరి భార్య మొదటి ప్రాధాన్యత, ఆమె స్వంత ఆధ్యాత్మిక, ఉద్వేగపరమైన శారీరక ఆరోగ్యం. ఆ తరువాత తన భర్త అవసరాలను తీర్చుట, తరువాత తన బిడ్డల అవసరాలను తీర్చుట. ఆఖరుకు, తన సంఘు అవసరాలు తన అవసరములను, తన బిడ్డల అవసరాలను ప్రక్కన పెట్టేలా సంఘు కార్యక్రమాలలో భార్యను నిమగ్నం చేయొద్దు. అందరికి ప్రయోజనకరంగా సమతుల్యతను పాటించాలి. ఆకుల ప్రిస్కిల్లా కలిసి చాలా కాలం పాటు పరిచర్య చేశారు. ఆ విధంగా చేయాలంటే దేవుడు ఆశించిన విధంగా వివాహం కొనసాగించబడినప్పుడే ఇది సాధ్యమగును. అనగా వారి పరిచర్యకంటె వివాహానికి ప్రాధాన్యత నివ్వడం. కాపరులు తమ వివాహాలను, తన బిడ్డలను పరిచర్య కోసం త్యాగం చేయాలని దేవుడు కోరడం లేదు, ఒక వేళ అలా చేస్తే, వారు కాపరులుగా ఉండుటకు అర్హులు కారు (2 తిమోతి 3:4-5). ఇలా జరుగకుండా చూసుకోవలసిన బాధ్యత భర్తదే, అతడు నాయకుడు గనుక అతడే బాధ్యత వహించాల్సిఉందని దేవుడు చెబుతున్నాడు. కాపరి చనిపోయి దేవుని యెదుట నిలిచినప్పుడు, అతడు ఎంత బాగా కాపరిపని చేశాడో అని చూడడు. ఎలాంటి భర్త, ఎలాంటి తండ్రి అని చూస్తాడు. మంచి భర్తగా తండ్రిగా పేరుపొందితే, మంచి కాపరిగా అతడు ప్రతిఫలం పొందుతాడు.

**అన్నింటికంటె ముఖ్యంగా స్నేహితులు:** అకుల ప్రిస్కిల్లా కలిసి డేరాలను కుట్టేవారు ఇంట్లో పనిచేసుకునే వారు మరియు పరిచర్య చేసేవారు ఇద్దరు కలిసి పనిచేశారంటే వారు మంచి స్నేహితులై ఉండవచ్చును. కాపరి, అతని భార్య మంచి స్నేహితునిగా ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడు. భర్తలను పరిపూర్ణం చేయుటకు దేవుడు భార్యలను సృజించాడు. (ఆది 2:18), అతనిలోనున్న ఖాళీని పూడ్చడానికి (ఆది 2:24). అలాగే భార్యలో వున్న ఖాళీని భర్త పూడ్చుతారు. స్నేహితులు తమ భావాలను, ఆలోచనలను పంచుకుంటారు. ఒకరినొకరు ప్రోత్సహించుకుంటారు, మద్దతు తెలుపుకుంటారు. కలిసి నవ్వుకుంటారు. ఉ

ల్లాసంగా గడుపుతారు. ఒకరినొకరు అందుబాటులో ఉంచుకుంటారు. అవసరాలను తీర్చుకుంటారు. మరియ, యోసేపుల కథను మనం చూస్తే, తనతోపాటు బెత్లేహేముర్మని మరియను అడగ్గానే, తొమ్మిది మాసాల గర్భిణి అయినప్పటికీ, ఆమె వెళ్లవలసిన అవసరం లేదని చట్టం చెబుతున్నప్పటికీ, స్నేహితులుగా కలిసిఉన్నారు గనుక భార్యా భర్తలుగా ఆనందాన్ని ఆస్వాదించారు గనుక కలిసివెళ్లారు. ఒక వేళ నీ భార్య నీ మంచి స్నేహితురాలు కాకపోతే నీవు ఏదో ముఖ్యమైన దానిని పోగొట్టుకుంటున్నావు.

నీ వివాహంలో సమయాన్ని వెచ్చించుము; నీవు డబ్బును సంపాదించినప్పుడు, దానిలో అధిక భాగం ఆహారం, నివాసము, ఇతర బిల్లులు కట్టడానికి వెచ్చిస్తావు. అంతా ఖర్చుచేయం గదా! భవిష్యత్ కోసం అందులో కొంత భాగాన్ని బ్యాంకులో పెట్టబడి పెడతాము, ఆ విధంగా అది రెట్టింపవుతుంది, దానిని తరువాత కాలంలో వెనక్కి తీసుకోవచ్చును. దేవుడు మనకు పరిమితి మొత్తంలో డబ్బును ఇస్తాడు. కాబట్టి తెలివిగా దానిని ఖర్చుచేయాలి. చాలా బాగం పరిచర్యకోసం, దానిలో మనుగడ కోసం ఖర్చుచేస్తాం. అందులో కొంత భాగాన్ని వివాహం నిమిత్తం వెచ్చించాలి. భార్యతో సమయాన్ని గడపడం, భవిష్యత్కై డబ్బును బ్యాంకులో పెట్టడం లాంటిది. వివాహం, స్నేహం అభివృద్ధిచెందాలంటే నీ భార్యతో సమయాన్ని గడపాలి. మాట్లాడుకొనుటకు, వినుటకు నీకు సమయం కావాలి. ప్రార్థించుటకు, నవ్వుకొనుటకు, భవిష్యత్కై కలలుగనుటకు, ఏకాంతంగా ఇద్దరు కూర్చొని, ఆనందంగా గడపడానికి సమయం కావాలి. దేవునితో మన సంబంధం మెరుగుపడాలంటే ఆయనతో మనం సమయం గడపాలి గదా! అదే మాదిరి మన జీవిత భాగస్వామితో గల సంబంధం విషయంలో కూడా నిజం.

**వారానికోసారి సెలవు తీసుకొనుము:** నీ భార్యతో, కుటుంబంతో సమయాన్ని గడిపే ఒక విధానం, వారానికోసారి సెలవు తీసుకోవడమే. మనం ధర్మశాస్త్రం క్రింద లేము గాని ఆరు రోజులు పనిచేసి, ఒక రోజున విశ్రాంతి తీసుకోవడం ధర్మశాస్త్రానికంటె ముందే ఆరంభమైంది. సృష్టితో ఇది ఆరంభమైంది (నిర్గమ 10:8-11). వారంలో మొదటి రోజైన ఆదివారం యేసు మరణించి తిరిగి లేచాడు గనుక ఆరంభ సంఘం శనివారం నుండి ఆదివారానికి సెలవుదినముగా మార్చింది (మార్కు 16:9; అపొ.కా. 20:7). ఇప్పటికీ, అదే సూత్రం ప్రకారం వారానికోసారి పనినుండి ఒక రోజు సెవు తీసుకోవాలని దేవుడు కోరుతున్నాడు.

కాపరులకు ఆదివారం విశ్రాంతి దినము కాదు. ఆదివారమంతటిలో తీరిక లేకుండా ఉండే రోజు మరో రోజున సెలవు తీసికొని భార్యతో, కుటుంబంతో గడపాలి.

యూదులు ప్రతి ఏడు రోజులకోసారి ఒక రోజు సెలవు తీసుకునేవారు, అదే విధంగా ప్రతి ఏడు సంవత్సరాలకు ఒక సంవత్సరం సేద్యం నుండి విశ్రాంతి తీసుకోవాలి. యూదులు 70యేండ్లు చెరలో గడపడానికి ఒక కారణం, 490 సంవత్సరాలు వారు దేవుని ఆజ్ఞను అతిక్రమించారు. కాబట్టి దేవుడు వారిని 70 సంవత్సరాలు విశ్రాంతి తీసుకోవలసిన సమయంలో వారు సేద్యం చేయకుండా, పనిచేయకుండా ఉంచాడు. ఈ ఆజ్ఞను లోబడాలని చెప్పుటలో ఆయన అంత తీవ్రంగా ఉన్నాడు. వారానికోసారి ఒకరోజున ఎంచుకొని, ఆ రోజును నీవు ఏది ఏమైనా అందుబాటులో ఉండను అని ప్రకటించుము. అలా ఎందుకో వారికి బోధించుము అప్పుడు వారు కూడ అలవరచకుంటారు. వంట చేయవచ్చును, ఇల్లు సర్దవచ్చును అయితే పరిచర్య పనులుగాని, ప్రాజెక్టు పనులుగాని చేయవద్దు. వారంలో ఒక రోజు మన మనస్సులు శరీరాలు విశ్రాంతి తీసుకోవాలని దేవుడు చెబుతున్నాడు.

సంవత్సరంలో యూదులు అనేక పండుగలను జరుపుకునేవారు అందుకు వారు అనేక రోజులు సెలవు తీసుకునేవారు నీ భార్యతో, నీ కుటుంబంతో కలిసి ప్రతి సంవత్సరంలో కొద్దిరోజులు సెలవుతీసికొని దూర ప్రాంతాలకు వెళ్లడం ఒక అద్భుతమైన ఆలోచన, దేవుడు తప్పక దీవించే సూత్రం ఇది. దేవుడు సూచించేది లేదా అనుమతించేది కాదు, గాని మనకోసం, మన వివాహాల కోసం అవసరమైనది.

**సెల్‌ఫోన్లను స్విచ్ ఆఫ్ చెయ్యండి:** ఎవరో ఒకరు వచ్చి, నీ జేబులో నుండి పర్స్‌ను తీసుకొని అందులో వున్న డబ్బులో కొంత తీసుకొనిపోతే, మరొకడు కూడా అలాగే చేస్తే నీవు ఊరుకుంటావా? నీవేమి చేస్తావు? నీ డబ్బును అలాగే తీసుకొనిపోనిస్తావా? పోనివ్వవు గదా! అలా చేస్తే, నీకు డబ్బే మిగలదు. దేవుడు కొంత సొమ్మును నీకు ఇస్తాడు, దానిని ఆయన దేనికోసం ఖర్చుచేయమంటాడో దానికే ఖర్చుచేయాలి. నీ సమయం విషయంలో కూడా ఇంతే. దేవుడు మనకు పరమితి గల సమయాన్ని ఇస్తాడు, దానిని ఇతరులు తీసుకునేలా అనుమతినిస్తే, ప్రాముఖ్యమైన విషయాలకు మనకు సమయం ఉండదు. నీవు ప్రార్థిస్తున్నప్పుడు, బైబిలును పఠిస్తున్నప్పుడు నీ భార్యతో లేదా కుటుంబంతో ధ్యానంలో ఉన్నప్పుడు,

లేదా నీ సెలవు రోజున లేదా అలాంటి మరే విశేష సందర్భమైనా, నీ సెల్‌ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేయుము. నీ జీవితంలోకి బయటివారు చొచ్చుకొని వచ్చేలా అవకాశం ఇవ్వకుము. దేవునిలో నీ సంబంధానికి, నీ భార్యలో కుటుంబంలో నీ సంబంధానికి భంగం కలిగించే వారికి అనుమతించకుము. ఇతరులు వేచిచూడగలరు గాని దేవుడు, భార్య, కుటుంబం వేచి ఉండలేరు. ఇతరులను తరువాత పిలువవచ్చును. లేదా అని ప్రాముఖ్యమైతే వారే తరువాత వారు పిలుస్తారు. కాపరి డబ్బు విషయాలలో మంచి గృహనిర్వాహకుడై ఉండాలి. ఇతరులు వచ్చి తీసికొనిపోనీయ కూడదు. అదే విధంగా సమయం విషయంలో కూడా ఉండాలి. సెల్‌ఫోనులు లేనప్పుడు కాపరులుగా చక్కగా పనిచేసేవారు. ఇప్పటికీ వారు చక్కగా చేయగలరు గాని స్విచ్ ఆఫ్ చేసి పెట్టగలిగితేనే. ఒకరినొకరు సంరక్షించుకోవాలి : కాపరిని లేదా అతని భార్యను వాడుకునే స్వభావం సంఘంలో కొంతమంది సభ్యులకు ఉంటుంది. కొందరు సలహాలు, కొందరు సహాయము మరికొందరు డబ్బును సహితం అడుగుతారు. అనగా వాడుకునే ప్రయత్నం చేసే వారి నుండి తన భార్యను కాపరి కాపాడాలి. అదే విధంగా పాస్టర్ తరుపున పాస్టరమ్మ ప్రజలకు నచ్చజెప్పి పనివత్తిడికి గురికాకుండా కాపాడాలి. లైంగిక శోధనల నుండి కూడా ఒకరినొకరు సంరక్షించుకోవాలి. ఉద్వేగపరమైన, లైంగికపరమైన సంబంధాలు గట్టిగా ఉండేలా చూసుకోవాలి.

**సంఘం నుండి తగినంత జీతాన్ని పొందుకొనుము:** అన్ని సంఘాలు కాపరికి మంచి జీవితాన్ని ఇచ్చుకోలేవు, అయితే చెల్లించగలిగితే మంచి జీవితాన్ని కాపరికి ఇవ్వాలి (1 కొరింథీ 9:3-12; 1 తిమోతి 5:17-18). సంఘంలో వున్న వారికంటె తక్కువ స్థాయిలో కాపరి జీవించాలి అని కొందరు భావిస్తారు. అది సరైన పద్ధతి కాదు. పాత నిబంధనలోని యాజకులుగాని, క్రొత్త నిబంధన కాపరులుగాని ఆ విధంగా జీవించలేదు. ఇచ్చేలా కాపరి సంఘానికి బోధించాలి (1 కొరింథీ 9:7) దేవునికివ్వాలి అని కాపరి వారికి బోధించాలి. ఇవ్వకపోతే దేవునికి చెందాల్సిన దానిని దొంగిలిస్తున్నారని చెప్పాలి (మాలాకి 3:8). సంఘంలోని సభ్యుల సరాసరి జీతమంతా కాపరి జీతం ఉండాలి. సంఘం ద్వారా దేవునికి ఇచ్చుటలోని ప్రాముఖ్యతను బట్టి కాపరి జీతము ఇవ్వబడుతుంది. ( 1 కొరింథీ 9:3-12; 1 తిమోతి 5:17-18). భోజనానికి, ఇతర విషయాలకు తగినంత డబ్బులేకపోతే జీవితం దుర్భరమౌతుంది. నీవు నీ జీతాన్ని తీసుకున్న

తరువాత ఆమెకు ఎంత అవసరమో ఆమెను తీసుకోనియ్యండి. నీ కోసం నీ సంఘం కోసం వాడితే, కుటుంబానికి సరిపోయేంత ఆమెకు ఇవ్వలేవు.

**వివాహ తోట:** వివాహాన్ని చక్కగా అర్థం చేసుకోవాలంటే తోటను గురించి ఆలోచించుము. సామె 24:30-34 జీవితం మరియు వివాహాన్ని గురించి మనకు కొన్ని పాఠాలను నేర్పిస్తుంది. "సోమరివాని చేను నేను దాటిరాగా తెలివిలేని ద్రాక్షతోట నేను దాటి రాగా ఇదిగో దాని యందంతట ముండ్ల తుప్పలు బలిసి యుండెను. దూలగొండుదాని కప్పియుండెను దాని రాతిగోడ పడియుండెను. నేను దాని చూచి యోచన చేసికొంటిని దాని కనిపెట్టి బుద్ధితెచ్చుకొంటిని ఇంక కొంచెము నిద్ర యింక కొంచెము కునుకుపాటు పరుండుటకై కొంచెము చేతులు ముడుచుకొనుట వీటి వలన నీకు దరిద్రపరుగెత్తుకొని వచ్చును. ఆయుదస్థుడు వచ్చినట్లు లేమి నీ మీదికి వచ్చును."

తోటను జాగ్రత్తగాను ఉల్లాసంగాను చూసుకోకపోతే దాని వలన ఎలాంటి ఆనందం కలుగదు. అది నిర్లక్ష్యానికి గురైంది. ఇతర పనులో తీరిక లేకుండా పనివారున్నందున అలా తయారైంది. యజమాని సోమరి, దానికోసం శ్రమించడం మానివేశాడు. మన వివాహ సమస్యలలో చాలా భాగం ఏదో ఘోరపాపం కాదు ఇతర పనులలో తీరిక లేకుండా ఉండి వివాహాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాము. ఈ తోటవలె, పట్టించుకోకుండా వదిలేస్తే అంతా సర్వనాశనం మౌతుంది. అయితే ఇది ఒకేసారి జరుగదు నెమ్మది నెమ్మదిగా జరిగిపోతుంది. భార్యభర్తల మధ్య దూరం పెరుగుతుంది. ప్రేమకు బదులు ద్వేషం చోటు చేసుకుంటుంది. ఈ సామెత యొక్క పాఠం ఏదనగా, జాగ్రత్త తీసుకోవలసిన దానిపట్ల శ్రద్ధను కనబరచకపోతే, విచ్ఛిన్నమౌతుంది.

ఇలా జరుగకుండా నివారించబడేది యజమాని తగిన జాగ్రత్తలు తీసుకొని వుంటే అప్పుడు ఆ తోటవలన ఆనందం, ఉల్లాసం పొందేవాడు. వివాహ భాగస్వాములిద్దరు సరియైన జోడిగా ఉండేందుకు, ఒకరినొకరు క్షమించుకొంటూ, ప్రేమిస్తూ, సేవచేసుకుంటూ సమయాన్ని గడపాల్సి వుంది. వివాహంలో ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతున్న లక్షణాలను వెంటనే గుర్తించి పరిష్కరించుకోవాలి. విభిన్నమైన తోటలా మారకుండా మీ వివాహాన్ని కాపాడుకోవాలి.

తోట ఏపుగా ఎదగాలంటే నీరు కట్టాలి, ఎరువు వేయాలి. అదే విధంగా నీ వివాహం కూడా నీరుకట్టుబడాలి, పోషణను సమకూర్చాలి, ఒకరినొకరు కృతజ్ఞతలు

తెలుపుకుంటూ భార్యభర్తలు మెలగాలి, తప్పు జరిగితే ఒకరినొకరు క్షమాపణ అడుక్కోవాలి, ఒకరినొకరు ప్రశంసించేకోవాలి, స్నేహాన్ని వికసింపజేసుకోవాలి, దయతో వ్యవహరించాలి, ప్రేమను ప్రదర్శించాలి, కలిసి ప్రార్థించాలి, అడక్కముందే ఒకరి అవసరాలను ఒకరు తీర్చడానికి ఉత్సాహం చూపాలి. సామె 24 అధ్యాయంలో పేర్కొనబడిన తోట కలుపుమొక్కలతో నిండిపోయింది. కలుపును కావాలని పెంచాల్సిన అవసరం లేదు. తోటపట్ల ఏ మాత్రం అశ్రద్ధ చేసిన కలుపు మొక్కలు పెరుగుతాయి. భూమిలో వున్నప్పుడు మనకు కనబడవు కాని త్వరతగతి పెరిగి అసలు మొక్కల కంటే ఏపుగా ఎదుగుతాయి. నీలోగాని నీ భాగస్వామిలోగాని కనబడకుండా దాగివున్న గాయాలేవైనా వున్నావేమో కనిపెట్టుము. వాటిని క్షమించి, తొలగించుకోకపోతే అవి బలంగా ఎదిగి వివాహంలో వున్న మంచిని చంపేస్తాయి. ఈ కలుపుమొక్కలు లోతైన వేళ్లు కలిగివుంటాయి. వాటిని పెరికి వేయడం చాలా కష్టం. నీ వివాహం తోటలోని ప్రేమనంతటిని అవి చంపేస్తాయి.

**తోట ప్రహారీగోడ :** తోటను కాపాడేది ప్రహారి గోడ గాని అది కూలిపోయింది – ఏదైనా, ఎవరైనా లోపలికి చొరబడవచ్చును. కాపాడబడడానికి నీ వివాహం చుట్టూ బలమైన గోడ ఉండాల్సిన అవసరం వుంది. ఆ గోడకు మరమ్మతులు చేస్తూ ఉండాలి. శోధనల నుండి కాపాడబడడానికి ఈ గోడలు ప్రాకారాలు, నీ సమయాన్ని ఇతరులు దొంగిలించకుండా అవి కాపాడుతాయి. నీకు, నీ కుటుంబానికి వ్యక్తిగత స్వేచ్ఛ ఉండాల్సి వుంది. వారానికోసారి ఒక రోజున సెలవు తీసికొని నీ కుటుంబంతో గడపాల్సివుంది. ఒకరి అవసరాలను ఒకరు తీర్చుకోవాలి.

నీవు దృఢమైన గోడలను కలిగివుండి, కలుపుమొక్కలను ఏరిపారేసి, నీ వివాహాన్ని చక్కగా పోషించుకుంటే, నీ వివాహాన్ని ఆనందమయంచేస్తూ, నీ జీవితాన్ని సంతోషంతో నింపే సమృద్ధియైన ఫలాలను నీవు కోస్తావు. నీకు ఆశీర్వాదకరంగా ఉన్న తోటవలె నీ వివాహం ఉందా? లేదా క్షీణించే విధంగా నిర్లక్ష్యానికి గురైన తోటవలె ఉందా? ఒకవేళ నిర్లక్ష్యానికి గురైతే నీవు దానిని బాగుచేయుటకు అధికంగా శ్రమించాల్సివుంది. అది అంత తేలిక కాదు గాని మెరుగుపరచుకునేందుకు ప్రయత్నం చేయాల్సిందే. అయితే క్షీణదశకు చేరకుండా నిరోధక చర్యలు ముందే తీసుకోవడం మేలు!

### సి. వారు తమ బిడ్డలను నిర్లక్ష్యం చేయలేదు

అకుల, ప్రిస్కిల్లాలకు బిడ్డలు ఉన్నారో లేదో మనకు తెలియదు. తల్లిదండ్రులుగా వారిని గురించి బైబిలు ఏమి చెప్పుట లేదు గాని ఆ రోజుల్లో చాలా మట్టుకు దంపతులు బిడ్డలను కలిగి ఉంటే వారు వారి పరిచర్య అంతటిలో మంచి వివాహాన్ని ఎలా కలిగి ఉండాలో వారికి తెలుసు గనుక, దేవుడు వారి వివాహాన్ని దీవించాడు, వారు మంచి తల్లిదండ్రులైయుంటారని మనం నమ్మవచ్చును. వచ్చే అధ్యాయంలో బిడ్డలను ఎలా పెంచాలో వివరంగా చూద్దాం గాని పాస్టర్ కుటుంబంలో బిడ్డల పెంపకాన్ని గురించి కొన్ని సూత్రాలను ఇప్పుడు చూద్దాం.

చాలా మట్టుకు కాపరి బిడ్డలపట్ల అంత మంచి అభిప్రాయం వుండదు. తిరుగుబాటు చేయువారిగాను దేవుని విడిచి తిరిగేవారిగా పెరుగుతారు. మీరెందుకు అలాగున్నారంటే తరచుగా వారు ఇలాంటి జవాబిస్తారు. మా తండ్రి అధిక సమయాన్ని సంఘ పరిచర్యకే వెచ్చించి మా కొరకు సమయాన్నే ఇవ్వనందుకు అవి. వారు దేవునిపట్ల, సంఘం పట్ల వ్యతిరేక భావనను కలిగి వుంటారు ఎందుకంటే తమ తండ్రిని వారికి దూరం చేస్తున్నందుకు మరికొన్నిసార్లు వారు ఇలా చెబుతారు. మా తండ్రిగారు సంఘంలో దయతో, ఓపికతో వ్యవహరిస్తారు, ఇంట్లో మాత్రం అసహనంతో, కోపంతో ఊగిపోతారు. అతని విశ్వాసం వేషదారునిగా చేస్తే, దానితో వారికి పనేముంటుంది? కాపరులపట్ల ఇలాంటి అభిప్రాయం ఉండడం ఎంతో దురదృష్టకరం.

**బిడ్డలకు సంఘం కంటె ప్రాధ్యాతనివ్వాలి:** భార్యకు మొదటి ప్రాధాన్యత, తరువాత బిడ్డలకు, ఆ తరువాత సంఘానికి, ఆ తరువాత తల్లిదండ్రులకు ప్రాధాన్యత నివ్వాలి. కాపరి కుటుంబంలోని బిడ్డలకు అదనపు ప్రేమ, మద్దతు అవసరం ఎందుకంటే భార్య భర్తలిద్దరు సంఘం పనిలో తీరికలేకుండా ఉంటారు గనుక. సంఘంలో నీవు బోధించే వారందరికంటే వీరికే ఎక్కువగా బోధించాలి. దేవుడు వారికి ఎలాంటి వాడో  ముంచి మాదిరిని కనబరచి చూపాలి. అలా చేస్తే జీవితాంతం వారు నిన్ను ప్రేమించి విధేయత చూపుతారు, దేవుని కూడా ప్రేమించి విధేయత చూపుతారు.

**నీ బిడ్డలను సంరక్షించాలి :** కొన్నిసార్లు సంఘంలోని ప్రజలు కాపరిపట్ల, అతని కుటుంబంపట్ల కౄరంగా ప్రవర్తించవచ్చును, గాయపరిచే మాటలను,

చర్యలను వారు చేపట్టవచ్చును. ఇలాంటి వాటి నుండి వారిని సంరక్షించాలి. నీ బిడ్డల పట్ల అతిగా ఆశపెట్టుకోవద్దు. సంఘంలో వున్న ప్రజలు మంచి తల్లిదండ్రులని మెచ్చుకోవడానికి కాపరులు తమ బిడ్డలు ఏ లోపం లేనివారై ఉండాలని ఆశిస్తారు. నీ బిడ్డలు వారెలాంటి వారో అలాగే ఉండనిమ్ము ఇతర బిడ్డల కంటె భిన్నంగా ఉండాలని కోరవద్దు నీ సంఘంలో వున్న ఇతర బిడ్డలకు ఒక ప్రమాణం నీ బిడ్డలకు మరో ప్రమాణం పెట్టోద్దు. వ్యక్తిగత రహస్యాలను ఇతరులు తొంగి చూడనియ్యరాదు. నీవు చేసే, నీ బిడ్డలు చేసే సమస్తం. అందరికి తెలియాల్సిన అవసరం లేదు.

**సేవ చేసేందుకు ప్రోత్సహించుము:** పాస్టర్ కుటుంబంలో బిడ్డగా పుట్టడం, ప్రత్యేకమైన ఆశీర్వాదం ఎందుకంటే, బిడ్డలు దేవుని గురించి బాగా నేర్చుకొని విశేషంగా ఆయనను సేవించగలరు. వారి తలాంతులను గుర్తించి, వారి ఆసక్తిని గమనించి వారికి తగిన అవకాశాలను కల్పించాలి. ఆ విధంగా వారు సేవలో వాడబడగలరు. ప్రేమలో వారు సేవలో పాల్గొనేలాచేయుము, బలవంతం చేయొద్దు వారు ఆస్వాదించే దానినే చేసేలా ఇష్టపడని పనిని వారికి అప్పజెప్పవద్దు. నీ మాదిరిని అనుసరించేలా బోధించుము.

**నీ బిడ్డల కొరకు ప్రార్థించుము :** అనుదినం పాస్టర్లు, వారి భార్యలతో కలిసి వారి బిడ్డల నిమిత్తం ప్రార్థించాలి. విశ్వాసం నుండి వారిని తప్పించుటకు సాతాను చేయాల్సిదంతా చేస్తాడు. సేవకు ఆటంకం కల్గించే విధంగా సాతాను బిడ్డలను వాడుకొని పాస్టర్లను నిరుత్సాహపరుస్తాడు, వారి దృష్టిని మళ్లిస్తాడు. వారి భవిష్యత్‌కోసం, వారి జీవిత భాగస్వామికోసం వారి జీవితంలో అన్ని ప్రాంతాలలో దేవుని చిత్తం నెరవేర్చబడేలా ప్రార్థించుము ప్రార్థన శక్తివంతమైనది, కాబట్టి నీ కుటుంబంలో ఒక ముఖ్య భాగంగా ప్రార్థన ఉండాలి. అకుల ప్రిస్కిల్లాల మాదిరి నుండి మనం చూస్తే, పాస్టర్లు తమ భార్యలతో కలిసి ఒక జట్టుగా కలిసి పని చేయాలి, వారి పరిచర్యకంటె ముందు వారి వివాహానికి మొదటి ప్రాధాన్యత నివ్వాలి. వారి బిడ్డలను నిర్లక్ష్యం చేయొద్దని దేవుడు కోరుతున్నాడని తెలుస్తుంది. తరువాత అధ్యాయంలో బిడ్డల పెంపకాన్ని గురించి చూద్దాం.

## నా భార్య నుండి...

“నీ దేవుడ ైన ప్రభువును నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణ మనస్సుతోను, నీ పూర్ణశక్తితోను, నీ పూర్ణ వివేకముతోను ప్రేమింపవలెననియు, నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెననియు వ్రాయబడియున్నది” అని యేసు బదులిచ్చెను. (లూకా 10:27).

దేవుని పూర్ణంగా ప్రేమించే సేవించాలని యేసు కోరుతున్నాడు. మనవలె మన పొరుగు వారిని కూడా ప్రేమించాలని కూడా ఆయన చెబుతున్నాడు. మనలను మనం ప్రేమించుకొని, శ్రద్ధ తీసుకోవాలి. భార్యలు, తల్లులు ఇతరుల గురించి శ్రద్ధ తీసుకొని తమను అశ్రద్ధ చేసుకొంటారు. నీ శరీరం, మనస్సు, ఆత్మల పట్ల తగిన శ్రద్ధను కనబరచాలని యేసు కోరుతున్నాడు. ఇలా చేసినప్పుడు, శారీరక బలం, మానసిక ధైర్యం, ఆధ్యాత్మక వివేకం కలిగి వుంటాం. అప్పుడు మన కుటుంబాలకు, ఇతరులకు సహాయపడగలం. ప్రార్థించుము, క్రమంగా బైబిలును పఠించుము, నీ ఆత్మను పోషించుకొనుము.

నీ సంఘంలో నీవు ఎవరికిసహాయం చేయాలో, సేవచేయాలో పాస్టర్ల భార్యలు విశేషంగా దేవుని అడగాలి. కొంత మందికి అనేక అవసరాలు ఉంటాయి, వారికి నీ సహాయం ఎప్పటికి కావాలి, ఇతరులకు నీవు సహాయం లేకుండా సలహా లిస్తే సరిపోతుంది. సమతుల్యత పాటించాలి. ఎక్కువ శ్రద్ధ అవసరమైన వారికి ఎలాగు సహాయం చేయాలో నీ సంఘంలో వున్న ఇతర స్త్రీలకు బోధించుము. సమయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడుము.

# 1V బిడ్డలు

**ముఖ్య తలంపు :** దేవుడు బిడ్డలకు దైవభక్తిలో శిక్షణ ఇవ్వాలని తల్లిదండ్రులను కోరుతున్నాడు. జీవితంలో దేవుని తరువాత స్థానాన్ని భర్త తన భార్యకివ్వాలి, అదే విధంగా భార్య కూడా భర్తకు ఇవ్వాలి. ఆ తరువాత స్థానం బిడ్డలకివ్వాలి. తల్లిదండ్రులైనవారు తమ బిడ్డలకు దైవభక్తిలో శిక్షణ ఇవ్వాలని దేవుడు ఆశిస్తున్నాడు. పరిచర్య పనిలోపడి తమ బిడ్డలను నిర్లక్ష్యం చేయకూడదు. కాపరి దైవభక్తిగల భర్త, తండ్రియై ఉండాలి. అలా లేనప్పుడు కాపరిగా పనికిరాడని దేవుడు చెబుతున్నాడు (1 తిమోతి 3:4-5; తీతు 1:6), ఇతరులకంటె అధికంగా నీవే నీ బిడ్డలను ప్రభావితం చేయగలవు. వారే నీ శ్రేష్ఠమైన శిష్యులు. నీవు వారికిచ్చే శిక్షణ వారి జీవితాంతం వరకు పనికొస్తుంది. తండ్రి ప్రేమ, శ్రద్ధల అవసరత తప్పక తండ్రిగా నీవు తీర్చాలి. నీవు నీ బిడ్లకు తండ్రిగా ఎలాగు కనబరచుకుంటే, పరలోక తండ్రియైన దేవుని గురించి వారు అలాంటి అభిప్రాయాన్నే కలిగి ఉంటారు. నీవు ఎలాగంటే అలాగు తీర్చదిద్దే మెత్తటి మట్టి లాంటివారు బిడ్డలు. నీవు వారిని నిర్లక్ష్యం చేయకూడదు వారు ఇతర పనులకంటె ప్రాముఖ్యమైన వారు, నిన్ను ఇబ్బంది పెట్టేవారిగా భావించ కూడదు. అలాగని వారు అనుకుంటే దేవుని పట్ల కూడా వారు అలాంటి అభిప్రాయాన్నే కలిగి ఉంటారు. వారితో నీ వ్యవహారాన్ని బట్టే దేవునిపట్ల వారు అభిప్రాయాన్ని ఏర్పరచుకుంటారు. నీకెన్ని బాధ్యతలు వున్నా, నీ భార్య తరువాత ప్రాముఖ్యత గలవారు నీ బిడ్డలు; వారి బాగోగులు నీవు చూసుకోవాలి.

యేసు భూమి మీద వున్నప్పుడు ఆయన శిష్యులకే అధిక ప్రాధాన్యత నిచ్చాడు. జన సమూహాలకు కాదు, కార్యక్రమాలు, పథకాలకు కావు. ఆయన తన సన్నిహితులకే, వారి అవసరాలకే మొదట ప్రాధాన్యత నిచ్చాడు. తన శిష్యులలో సమయాన్ని గడిపేందుకు తరచుగా జనసమూహాన్ని పంపివేసేవాడు (మార్కు 6:31; మత్త 14:13) మనం కూడా అదే మాదిరిని అనుసరించాలి.

**పరిచర్యలో నా కుటుంబానికే నా మొదటి ప్రాధాన్యత:** నేను నా జీవితాన్ని ఒక్కసారి తిరిగి చూసుకుంటే, యువకులైన మీలో చాలా మందికి లేని ఆశావాహ దృక్పథాన్ని నేను కలిగివున్నాను. నా ఆరు మంది పిల్లలు పెద్దవారయ్యారు, అందులో నలుగురు పెండ్లి చేసుకున్నారు. వారిక పిల్లలైయ్యారు. వారిమీద నా

ప్రభావం స్పష్టంగా కనబడుతుంది. నా పరిచర్య ఆరంబంలోనే నా కుటుంబానికే అతి ప్రాధాన్యతగల కుటుంబంగా చేసుకునేలా ఒప్పింపజేసినందుకు నేను దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. అనేకులు సంఘానికి వస్తూపోతూ వున్నారు గాని నా కుటుంబం ఎల్లప్పుడు నాతోటే వుంది, ఉంటుంది కూడా. నా బిడ్డలను, భార్యను ప్రభావితం చేసినంత అధికంగా ఇతరులెవ్వరినిచేయలేను. ఇప్పుడు నా బిడ్డలు పెద్దవారైయ్యారు. వారు ప్రభువుని అనుసరిస్తూ, సేవించడం చూస్తే నా జీవితంలో ఎంతో ఆనందం కలుగుతుంది.“నా పిల్లలు సత్యమును అనుసరించి నడుచుకొనుచున్నారని వినుటకంటె నాకు ఎక్కువైన సంతోషము లేదు” (3 యోహాను 4వ).

వారిలో ప్రతి ఒక్కరు దేవునికి నమ్మకంగా ఉండేందుకు హృదయపూర్వకంగా సేవించేందుకు ఎంచుకున్నారు; దానికి నేనే కారకుడనని భావించును గాని అలాగు వారుండడాన్ని బట్టి నేనెంతో సంతోషిస్తాను. అది దేవునికి, వారికి మధ్యవున్న విషయం. అదంతా ఆయన కృప. ఆ సమయంలో నా సామర్థ్యంకొద్దీ, నేను వారిని ప్రేమించాను, దేవుని గురించి బోధించాను అని మాత్రం నేను చెప్పగలను. నేను పరిపూర్ణుడను కాను అని ఖచ్చితంగా చెప్పగలను. వారితో సమయాన్ని నడపడం, ప్రభువు కొరకు పెంచడం వరకు చేశాను. వారు ఇప్పుడున్న స్థితికి దేవుడే కారకుడు. అయితే నేను అనేకమైన చింతలతో జీవించాల్సిన అవసరం లేదు. అందుకు దేవునికి వందనాలు. మరణశయ్యపైన వున్నవాడెవడును పనిచేస్తూ ఎక్కువ సమయాన్ని గడపాలని కోరుకోరు గదా? కుటుంబంతో సమయాన్ని గడపాలని కోరుకుంటారు. ఇప్పుడు, ఎల్లప్పుడు నీ కుటుంబమే ప్రథమ ప్రాధాన్యత స్థానాన్ని కలిగి ఉండేలా శ్రద్ధ తీసుకొనుము (1 తిమోతీ 3:4-5; తీతు 1:6; సామె 22:6).

**ఎ. దైవిక శిక్షణ అంటే ఏమిటి?**

ఆయనకోసం జీవిస్తూ, సేవించాలనే కోరికను కలిగివున్నారు గనుక ఎదిగి, దేవుని వెంబడించేలా బోధించడమే దైవిక శిక్షణ (ఎఫెసీ 6:4). యెహోషువా, అతని కుటుంబం చేసింది కూడా ఇదే “నేనును నా యింటి వారును యెహోవాను సేవించెదము” (యెహోషు 24:15).

**దైవభక్తిగల తండ్రిగా అబ్రాహాము:** అబ్రాహాము మంచి భర్త కాదని మనం చూశాం గాని మంచి తండ్రి. దేవుని అనుసరించేలా అబ్రాహాము తన మొత్తం

కుటుంబానికి, బిడ్డలకు శిక్షణ ఇచ్చాడు అని దేవుడు చెప్పాడు (ఆది 18:19).

**యోసేపు దైవభక్తిగల తండ్రి:** యోసేపు మంచి భర్త, మంచి తండ్రి ఇతర యూదులైన యువకులవలె యేసు యుక్త వయస్సులో పెండ్లిచేసుకోలేదు, వడ్రంగిగా తన తండ్రితో పాటు ముప్పది సంవత్సరాల వయస్సు వచ్చు వరకు పని చేశాడు (లూకా 3:23). ప్రతి రోజు పనిలో, ఇంట్లో మంచి స్నేహితులుగా మాట్లాడుకొనుచుండిరి. యోసేపు యేసును ఎంత చక్కగా మలిచాడు. ఎంతో అద్భుతమైన పనిచేశాడు. మనం మన తల్లిదండ్రుల నుండి నేర్చుకొన్నట్లే యేసు తన తల్లిదండ్రుల నుండి నేర్చుకున్నాడు (హెబ్రీ 5:8). అందుకే దేవుడు యోసేపును తన కుమారినికి తండ్రిగా ఎంచుకున్నాడు. యేసు కాక, యోసేపుకు మరో నలుగురు కుమారులు ఉండిరి. యాకోబు, యోసేపు, సీమోను, యూదా మరికొంతమంది కుమార్తెలు (మత్తయి 13:55-56; 12:46-48; మార్కు 3:31-33; లూకా 8:19-20; యోహాను 2:12; అపొ.కా. 1:14) ఆదిమ సంఘంలో ఇద్దరు గొప్ప వ్యక్తులు యాకోబు, యూదా యోసేపు పెంపక ఫలాలే (గలతీ 1:18 యూదా). వాస్తవానికి యోహాను సహోదరుడైన యాకోబు చంపపబడ్డాక (అపొ.కా. 12:2), యోసేపు కుమారుడైన యాకోబు యెరూషలేములోని ఆదిమ సంఘంలో ఒక దానికి నాయకుడయ్యాడు. (గలతీ 1:19; 2:9; 12, అపొ.కా. 12:17; 15:13; 21:18; 1 కొరింథి 15:7). యాకోబు మరియు యూదాలు క్రొత్తనిబంధనలో చేర్చబడిన గ్రంథాలను వ్రాశారు. యాకోబు పత్రిక నూతన నిబంధనలో వ్రాయబడిన మొదటి గ్రంథం ఆ విధంగా చక్కటి, దైవభక్తిగల కుమారులను పెంచాడంటే యోసేపు మంచి తండ్రి కాబట్టి.

**దేవుని అనుసరించేలా శిక్షణ ఇచ్చుట:** ప్రేమలో దేవునికి లోబడి, సేవించాలి యోసేపు మరియలు యేసుకు బోధిస్తూ పెంచారు. లూకా 2:52 ఇలా చెబుతోంది. ఆయన వయస్సునందును (ఆరోగ్యకరమైన, బలిష్ఠమైన శరీరం), జ్ఞానమందును (వివేకంతో) మనుష్యుల దయయందు (సామాజికంగా, ఇతరులలో సస్సంబంధం కొనసాగిస్తూ) దేవుని దయయందు (దేవునిలో బలమైన సంబందాన్ని కలిగివుంటూ) ఎదుగుచూ వర్థిల్లెను. ఆయా ప్రాంతాలలో కూడా మన మన బిడ్డలకు శిక్షణ ఇవ్వాల్సి వుంటుంది. బిడ్డ పుట్టగానే ఆ పని మొదలు పెట్టాలి. అప్పుడు వాడు ఆ త్రోవనుండి తొలిగిపోడు (సామె 22:6). బాల్యదశలోనే తిమోతికి లేఖన భాగాలను అతని అమ్మమ్మ మరియు అతని తల్లి నేర్పించింది (2 తిమోతి 3:14-15).

### బి. దైవభక్తిలో శిక్షణ ఎందుకు అవసరం?

దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడు – శిశువులుగా ఉన్నప్పటి నుండే దేవుని ప్రేమించి, ఆయనను అనుసరించేలా మన బిడ్డలకు శిక్షణ ఇచ్చుట దేవుని ఆజ్ఞ, తల్లిదండ్రులు ఆ పని చేయాలని దేవుడు ఆశిస్తున్నాడు (ఎఫెసీ 6:4). బిడ్డలకు అవసరం అది దేవుడు ఒక్కో బిడ్డను భిన్నంగా సృజించాడు. వ్యక్తిత్వాల విషయంలో విశిష్ఠంగా ఉంటారు. ఆధ్యాత్మికవరాలు తలాంతుల విషయంలో భిన్నంగా ఉంటారు. ప్రతి బిడ్డ దేవుడు ఉద్దేశించిన రీతిలో పెద్దవారుగా ఎదిగేలా పెంచాలని కోరుతున్నాడు. దైవభక్తి గల కుటుంబం భార్యపట్ల, భేషరతు, ఆరోగ్యపూరితమైన ప్రేమను చూపించే తండ్రి, భర్త పట్ల లోబడే నమ్మకాన్ని చూపించే భార్య, అలాంటి ఇంటిలో ఎదిగే బిడ్డలు దేవుని ప్రేమించుటకు, ఆయన యందు నమ్మికయుంచుటకు నేర్చుకుని భద్రతాభావనను కలిగి ఉంటాడు.

### సి. దైవభక్తిలో శిక్షణను ఎలా పొందాలి?

దైవభక్తిలో తన బిడ్డలను పెంచే బాధ్యత తండ్రిదే (1తిమోతి 3:4,12) అయితే కొంతమంది తండ్రులేమనుకుంటారంటే, బిడ్డలను పెంచే బాధ్యత భార్యలదే ఎందుకంటే తండ్రులైన వారు ఇతర ముఖ్యపనులలో నిమగ్నులైఉంటారు. అయితే వారు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. తండ్రులే తమ బిడ్డల పెంపకాన్ని పర్యవేక్షించాలని ఇతర పనులను చేయొచ్చుగాని తండ్రినే దేవుడు బాధ్యునిగా ఎంచుతాడు (ఎఫెసీ 6:4; కొల్సీ 3:21).

**భేషరతు ప్రేమను చూపించుట ద్వారా:** దేవుని లక్షణాలన్నిటిలో, ఆయన భేషరతు ప్రేమంటెనే మనకెంతో ఇష్టం. తమ భర్తల నుండి భార్యలు భేషరతు ప్రేమను అనుభవించాల్సిన అవసరత ఉంది (ఎఫెసీ 5:25) అదే విధంగా బిడ్డలకు కూడా తమ తల్లిదండ్రుల నుండి అలాంటి ప్రేమ అవసరత ఉంది. ఆ విధంగా వారు దేవుని భేషరతు ప్రేమను వారు నేర్చుకుంటారు. తల్లిదండ్రులు పిల్లలకు దైవసమానులు గనుక వారి ప్రవర్తనను బట్టి దేవుని గురించి వారు బోధిస్తారు. వారే పూర్తిగా బిడ్డల జీవితాలకు బాధ్యులు, బిడ్డలు పూర్తిగా తల్లిదండ్రులమీద ఆధారపడతారు. వారు పెద్దవారగునప్పుడు దేవుని మీద వున్న వారి నమ్మకాన్ని బిడ్డలకు చేరవేస్తారు.

బిడ్డలను వారున్నట్లుగా ప్రేమిస్తున్నాము అని వారికి తెలియపరచండి. వారు చేసే పనులను బట్టి, లేదా చేయని వాటిని బట్టికాక. దేవుడు మనలను ఏమైవున్నమో

దానిని బట్టి ప్రేమంచినట్లు మనం కూడా బిడ్డలను వారిమైవున్నరో దానిని బట్టి ప్రేమించాలి. మనం పాపం చేసినప్పుడు ఆయనతో మనకున్న సంబంధం తెగిపోతుంది. గాని ఆయనకు మన పట్ల వున్న ప్రేమ ఏ మాత్రం తగ్గదు. మన బిడ్డలు మన మాట విననప్పుడు, మనతో అన్యోన్యంగా ఉండలేరు గాని వారి పట్ల మనకున్న ప్రేమ తగ్గదు. ఎలాగైతే దేవుడు నీ వు ఏమి చేసిన ప్రేమిస్తూనే ఉంటారని వారెరుగేలా చూడండి.

**దావీదు భేషరతు ప్రేమను చూపలేదు:** దావీదు రాజు ఒక అద్భుతమైన వ్యక్తి ఆధ్యాత్మకం దేవునితో అన్యోన్యంగా ఉండేవాడు. అయితే అతడు మంచి తండ్రికాడు. తన తండ్రి నుండి అతడు నేర్చుకోలేదు. తన తండ్రియొక్క ప్రేమను రుచిచూడ లేదు (1సమూ 16:8-11); అలాగే సహోదరుల ప్రేమను (1సమూ 17:28-29). అనేక మంది భార్యలున్నారు, తన కుమారులతో సన్నిహితంగా మెలగలేదు. (2 సమూఆ 3:2-5). అతని కుమారుడైన అమ్నోను తామారు అనే చెల్లెలిని మానభంగం చేసినప్పుడు, దావీదు మందలించను లేదు (2 సమూ 13:1-22 (తండ్రిగా చేయవలసిన దానిని చేయలేదు దావీదు. తామారు సహోదరుడైన అబ్షాలోము పరిస్థితిని తన చేతిలో తీసికొని తన తమ్ముడైన అమ్నోనును చంపి పారిపోయాడు. దావీదు అబ్షాలోమును చాలా సంవత్సరాల పాటు చూడనేలేదు, కుమారుని పట్ల ప్రేమను చూపించను లేదు (2 సమూ 13:23-39). ఆఖరికి, అబ్షాలోమే తన తండ్రితో సమాధానపడడానికి వెళ్తాడు గాని దావీదు ప్రేమనుగాని, స్నేహాన్నిగాని అతనితో పంచుకోలేదు అందువలన అబ్షాలోము విచారించాడు (2సమూ 14:22-33). దావీదు అబ్షాలోమును ముద్దుపెట్టుకున్నాడు గాని క్షమించానని చెప్పలేదు. తన తండ్రి క్షమించనందుకు, తిరిగి కుటుంబంలోనికి ఆహ్వానించనందుకు అబ్షాలోము బాధపడి తనతండ్రి మీదే తిరుగుబాటు చేయుటకు పూనుకున్నాడు. చివరికి అబ్షాలోము యుద్ధంలో చనిపోయాడు (2సమూ 15:1-18:32) దావీదు హృదయం బ్రద్ధలైంది, అబ్షాలోముకు బదులు తాను చచ్చివుంటే బాగుండేదని విలపించాడు (సమూ 18:3) చనిపోయిన తరువాత కుమారుని మీదవున్న ప్రేమను వ్యక్తంచేశాడు గాని బ్రతికివున్నప్పుడు భేషరతు ప్రేమను ఎన్నడు వ్యక్తం చేయలేదు.

**ప్రేమను చూపించుట ఎలాగో ఎరుగుట ద్వారా:** బిడ్డల పట్ల ప్రేమ చూపుటకు భిన్నమైన మార్గాలు కలవు, భార్యకు లేదా భర్తకు ప్రేమ చూపుటకు వివిధ మార్గాలు

వున్నట్లు కొంతమంది దయగల, ప్రేమపూర్వక మాటలను ఇష్టపడతారు. కొందరు తమతో సమయం గడిపితే ప్రేమను ఆస్వాదిస్తారు. మరికొంతమందికి త్యాగపూరితమైన కార్యమేదైనా చేసే వారు ప్రేమస్పర్శను అనుభూతి చెందుతారు. కొంతమంది ఏదైనా బహుమానాన్ని పొందితే ప్రేమను పొందినట్లు భావిస్తారు. అది ఎంత చిన్నదైనా, కొందరు శారీరకంగా కౌగిలించుకున్నా, తాకినా ప్రేమానుభూతిని పొందుతారు. మీ బిడ్డలకు ఏ రూపంలో ప్రేమను వ్యక్తం చేస్తే బాగుంటుందో కనుగొని ఆ విధంగా వారిపట్ల మీ ప్రేమను చూపించడం మంచిది.

**దేవుని గుణశీలాన్ని ప్రతిబింబించుట ద్వారా:** మనం చెప్పేదానిని బట్టిగాక మనం చేసే దానిని బట్టి మన బిడ్డలకు బోధిస్తాము. మనం చెప్పేది చేసేది ఒకటేయై ఉండాలి. చేసేదొకటి చెప్పేదొకటైతే మనం వేషధారులం, దేవుడు వేషధారులను ద్వేషిస్తాడు (మత్త 7:5;23:13-14; 6:2-10; లూకా 6:42). మాటల ద్వారా బిడ్డలకు బోధిస్తాము, వాటిని మన జీవితంలో ఆచరించి చూపాలి. దేవుని భేషరతు, త్యాగపూరితమైన ప్రేమను గురించి వారికి బోధించవచ్చునుగాని, అదంటే ఏమిటో వారు చూడకుంటే, భార్యభర్తలు ఒకరిపట్ల ఒకరు అలాంటి ప్రేమను కనబరుస్తూ చూపకుంటే, బిడ్డల పట్ల తల్లిదండ్రులు అలాంటి ప్రేమను చూపకపోతే. వారికి ఇది అర్థం కాదు. “ఈ పరిస్థితిలో దేవుడు నన్నెలా చూస్తాడు” అని నీకు నీవే ప్రశ్నించుకొనుము. అలాగు నీ బిడ్డలతో వ్యవహరించాల్సి ఉంటుంది.

**దేవునికి వారిని ప్రతిష్ఠించుట ద్వారా:** వారు జన్మించగానే, మొత్తం కుటుంబంతో కలిసి నూతన శిశువు నిమిత్తం తండ్రి ప్రార్థించాలి, దేవునికి కృతజ్ఞతలు చెల్లించాలి. ఆ బిడ్డను పెంచేలా సహాయం చేయుమని ప్రార్థించాలి. దేవునికి బిడ్డను ప్రతిష్ఠించినట్లే తల్లిదండ్రులు తమను దేవునికి ప్రతిష్ఠించుకోవాలి.

**కుమార్తెలను, కుమారులను ఒకే మాదిరి చూచుట ద్వారా:** కుమారులు, కుమార్తెలు కూడా ఒకే రకమైన ప్రేమ, శిక్షణకు పాత్రలు భిన్నమైన ప్రమాణాలు ఉండకూడదు. ‘బిడ్డలు’ అంటె నీ కుమారులు, కుమార్తెలు. దేవుని దృష్టిలో ఇద్దరు సమానులే (గలతీ 3:28).

**వారితో కలిసిసమయాన్ని గడుపుట ద్వారా:** అనుదినము ప్రతి బిడ్డతో వారు చెప్పేది వింటూ, వారితో ఆడుతూ వారు ఎంతో అమూల్యమైనవారని వారికి చూపిస్తూ సమయాన్ని గడుపుము. మన పరలోకపు తండ్రి ఎల్లప్పుడు మనకు

అందుబాటులో ఉన్నాడు. అదే విధంగా మనం కూడా మన బిడ్డలకు అందుబాటులో ఉండాలి. వారికిష్టమైన పనిని వారితో కలిసి చేయుము. వారికే ప్రాంతం ఇష్టమో అక్కడికి వారిని తీసుకొనిపొమ్ము. సాధ్యమైతే నీవు వెళ్లేచోటికి వెంటకొనిపొమ్ము లేదా నీవు చేస్తున్న పనిని వారికి చూపించుము. ఇలాంటి మధురానుభూతులు మధుర స్మృతులుగా మిగిలిపోతాయి. నీవు కాపరిగా పనిచేస్తున్న సంఘంకంటె వారు ప్రాముఖ్యమైనవారు (1 తిమోతి 3:4-5; తీతు 1:6). నీవు నీ బిడ్డలతో మాట్లాడుచున్నప్పుడు లేదా వారితో కలిసి ఏదైనా పనిచేస్తున్నప్పుడు ఫోన్ మ్రోగితే ఎత్తకుము. నీ పరలోకపు తండ్రి సంపూర్ణమైన శ్రద్ధను కనబరచినట్లు వారి పట్ల సంపూర్ణ శ్రద్ధను కనబరచుము.

**వారితో స్నేహపూర్వకంగా వ్యవహరించుట ద్వారా:** నీ భార్య తరువాత నా బిడ్డలే నా ప్రాణస్నేహితులు వారు చిన్నబిడ్డలుగా ఉన్నప్పటి నుండే స్నేహితులుగా భావించడం మొదలు పెట్టాను. చిన్నప్పటి నుండే బిడ్డలలో పరస్పర నమ్మకం, ప్రేమ, గౌరవాన్ని పెంపొందింపజేయాలి. బిడ్డలు పెద్దవారికంటె తక్కువ అనే చులకన భావాన్ని చూపించవద్దు. వారికి మనలా ఆలోచనలు, ఉద్వేగాలు ఉ ంటాయి. యేసు బిడ్డలను దూరంగా పంపించలేదు, వాస్తవానికి పెద్దలు కూడా చిన్న బిడ్డలవలెయుంటే మంచిదని చెప్పాడు (మత్తయి 18:3-19:13-14; 21:16; మార్కు 10:13-16). చిన్నప్పటి నుండే వారిలో స్నేహాన్ని పెంపొందించుము. అందువలన నీకు గొప్ప ఆనందం మరియు వారికి అద్భుతమైన దీవెన కలుగును.

**వారికోసం ప్రార్థించు టద్వారా:** నీ ప్రతి బిడ్డకోసం ప్రతిదినం ప్రార్థించుము. వారు స్వంతంగా కాపురం చేస్తున్నప్పుడు కూడా యోబు తన బిడ్డలను గురించి ప్రార్థించేవాడు (యోబు 1:4-5) వారిని కాపాడమని దేవునికి ప్రార్థించేవాడు (యోబు 1:10-1-1). కుటుంబాలు విచ్ఛిన్నం చేసి, బిడ్డలను తన ఆధీనంలోకి తీసుకుంటే లోకాన్ని నియంత్రించవచ్చునని సాతానుకు తెలుసు. కాపరుల బిడ్డలను విశేషంగా తన వైపుకు తిప్పుకోవాలని ప్రయత్నిస్తాడు. తల్లిదండ్రులు, వ్యక్తిగతంగా, కలిసి తమ బిడ్డల కోసం ప్రార్థించాలి. అయితే ప్రతి ఉదయం బిడ్డల కోసం ప్రార్థించుట తండ్రి బాధ్యత. నీవు పోయేే ముందు వారితో కలిసి అందరికోసం ప్రార్థించాలి. రోజులో, అవసరమున్నప్పుడు వారితో కలిసి, వారి కోసం ప్రార్థించాలి.

**రక్షణ అవసరాన్ని గ్రహించేలా వారికి సహాయపడుట ద్వారా:** నీ కుటుంబంలో

నీ బిడ్డలో శారీరకంగా జన్మించినట్లే, ఆధ్యాత్మికంగా దేవుని కుటుంబంలో వారు జన్మించాలి (యోహాను 1:12-13; 3:3). వారు పుట్టక మునుపే, వారి రక్షణ నిమిత్తం అనుదినం తల్లిదండ్రులు ప్రార్థించాలి, నీవు చెప్పే మాటలను వారు గ్రహించకముందే వారితో కలిసి ప్రార్థించడం ఆరంభించాలి. యేసును గురించి వారితో మాట్లాడుము. ఆయన యందు విశ్వాసముంచేలా చూడుము నీ జీవితం ద్వారా యేసు కొరకు జీవించుట యొక్క ప్రాముఖ్యతను చూపించుము. నీ విశ్వాసం గురించి, యేసు నీకేమౌతాడో వారికి వివరించుము. పసితనంలోనే విశ్వాస బీజాలను నాటి, నీరు కడితే, వారి జీవితాంతం అవి ఫలాలనందిస్తాయి (సామె 22:6).

**బైబిలును వారికి బోధించుట ద్వారా:** బైబిలును నీ బిడ్డలకు బోధించుము నీవు చెప్పే ప్రతిదీ గ్రహించకముందే బైబిలు కథలను వారికి నేర్పించుము పసితనం నుండి వారు వీటిని నేర్చుకోవాలి (2 తిమోతి 3:15). ఆరోగ్యముగా ఉండి, ఎదగడానికి శారీరక పోషణ ఏ విధంగా అవసరమో, ఆధ్యాత్మికంగా ఎదగడానికి దేవుని వాక్యాన్ని వినాల్సిన అవసరం ఉంది (1 కొరింథీ 3:1-2; యిర్మీయా 15:16). అనుదినం నీ బిడ్డలతో కలిసి ప్రార్థించుటకు, బైబిలును పఠించుటకు సమయాన్ని తీసుకొనుము. ఇందుకు ఉదయం, సాయంత్రం మంచి సమయాలు. పెద్దయ్యాక వారంతట వారే బైబిలును చదువుకునేలా ప్రోత్సహించుము. పిల్లల బైబిలులో ఆరంభించనిమ్ము. మన హృదయంలో ఆయన వాక్యం నిలిచి ఉండునట్లు దేవుడు తన వాక్యాన్ని కంఠస్థం చేయాలని కోరుతున్నాడు (కీర్తన 119-9-11). యేసు అరణ్యంలో శోధింపబడినప్పుడు తాను చిన్నప్పుడు కంఠస్థం చేసిన వాక్యాలనే సాతాను జయించుటకు వాడెను (మత్తయి 4:1-11). బైబిలును గురించి మాట్లాడేందుకు రోజంత అవకాశం కోసం ఎదురుచూసి సద్వినియోగపరచుకొనుము. జీవితంలో ఎదుర్కొనే సమస్యలకు అది ఏ విధంగా అన్వయించబడుతుందో వివరించుము (ద్వితీ 6:6-7).

**ఎలాగు ప్రార్థించాలో వారికి బోధించుట ద్వారా:**ఎలాగు ప్రార్థించాలో నీ బిడ్డలకు నేర్పించుము; నీతో కలిసి ప్రార్థించేలా ప్రోత్సహించుము. దేవునితో మాట్లాడడం అంటే స్నేహితునితో మాట్లాడినట్లే. నీ బిడ్డలు విని, నీ మాదిరిని అనుసరించేలా గట్టిగా ప్రార్థించుము. వారు కూడా గట్టిగా ప్రార్థించేలా ప్రోత్సహించుము. బిడ్డల ప్రార్థన వినడానికి దేవుడు ఇష్టపడతాడు. వాస్తవానికి,

ఆయన అంటాడు, పెద్దవాళ్లు చిన్న బిడ్డలవలె తన యొద్దకు రావాలని (మత్తయి 18:3; 19:13-14; 21:16; మార్కు:10:13-16). నీవు వారికి ప్రార్థించుటకు నేర్పిస్తుండగా, దేవుని నుండి వినేలా కూడా బోధించాలి. సంభాషణ అంటే కేవలం మాట్లాడుకోవడం కాదు, వినడం కూడా, మనం దేవునిలో ఏమి చెబుతున్నావో దానికంటె దేవుడు మనతో ఏమి చెబుతున్నాడో అది ప్రాముఖ్యమైనది- దేవుని స్వరాన్ని ఏ విధంగా వినాలో వారికి బోధించుము.

దేవునికి విధేయత చూపిస్తూ పరిశుద్ధమైన జీవితాన్ని జీవించాలని వారికి బోధించుట ద్వారా వారి విశ్వాసాన్ని అనుదిన జీవితానికి అన్వయించుకోవడం యొక్క ప్రాముఖ్యతను నీ బోధించుట ద్వారా, మా నీతిని కనబరచుట ద్వారా నేర్పించుము (2 కొరింథీ 5:7; గలతీ 5:16). పాపరహితంగా పరిశుద్ధమైన జీవితాన్ని ఏ విధంగా జీవించాలో నేర్పించుము, పాపాన్ని అప్పటికప్పుడే ఒప్పుకోవాలి (1 యోహాను 1:9). శోధన కాలంలో, కష్ట సమయాల్లో నమ్మకంగా ఉండి శోధనలను జయించేలా విశ్వాసాన్ని కాపాడుకోవాలని నేర్పించుము. నీవు ఎదుర్కొంటున్న సవాళ్లను గురించి, నీవు ఏ విధంగా వ్యవహరిస్తున్నావో మాదిరి చూపిస్తూ బోధించుము (ద్వితీ 6:6-7).

**వారిని ప్రోత్సహించుట ద్వారా:** తల్లిదండ్రులు బిడ్డలనుండి అధికంగా ఆశించినా, కష్టపెట్టినా, వారు నిరుత్సాహపడిపోతారు. నీవు నేర్పించేది చేయుటకు ఇష్టపడరు (ఎఫెసీ 6:4; కొలసీ 3:21), వారిని విమర్శించొద్దు; తిరస్కారానికి గురి చేయకూడదు, ఆయన బిడ్డలమైన మనతో దేవుడు ఆ విధంగా వ్యవహరించడు. ఏది ఏమైనా ఆయన మనలను ప్రేమిస్తూనే ఉంటాడు, ప్రోత్సహిస్తూనే ఉంటాడు. మన బిడ్డలను మనం ఆ విధంగా చూసుకోవాలి.

**దైవభక్తితో కూడిన నిలకడైన క్రమశిక్షణ ద్వారా:** అవసరమైనప్పుడు తల్లిదండ్రులు శిక్షించాలి (సామె 22:15;23:13). అవసరమైనప్పుడు మన పరలోకపు తండ్రి ప్రేమతో మనలను దండిస్తాడు (హెబ్రీ 12:7-11). వారిని సంస్కరించేలా శ్రద్ధ తీసుకోవడం ప్రేమను కనబరచడమే. శిక్షణ బాధ్యత తండ్రిదే అయితే తల్లి క్రమశిక్షణలో పెంచాలి. క్రమశిక్షణ ఒకే రీతిగా నిలకడగా ఉండాలి తల్లి ఒక మాదిరి, తండ్రి ఒక మాదిరిగా శిక్షించకూడదు. అది బిడ్డలను తికమక పెడుతుంది. ప్రతిరోజు, ప్రతి బిడ్డకు ఒకే నియమం అన్వయింపజేయాలి. ఒకరోజున ఉ ల్లంఘన మరో రోజు కచ్చితంగా పాటించాలని చెప్పడం మంచిది కాదు. ఒక

నియమం ఒకరికి మినహాయింపు మరొకరికి కఠిన శిక్షణ ఉండకూడదు. వయస్సును బట్టి క్రమశిక్షణ ఉండాలి. అయితే ఆడ, మగ అని తేడా ఉండకూడదు. ఇంట్లో వున్న బయట వున్న క్రమశిక్షణగానే మెలగాలి. అలా కాకపోతే బయట విచ్చల విడిగా ప్రవర్తించే వీలుంది. తల్లిదండ్రుల ఉద్వేగాల మీద ఆధారపడి క్రమశిక్షణ ఉండకూడదు. సంతోషంగా ఉన్నప్పుడు ఒక మాదిరి, అలసిపోయినప్పుడు ఒక మాదిరి ఉండకూడదు. దేవుడు నిరంతరం ఏకరీతిగా ఎలా ఉంటాడో మనం కూడా అలాగే ఉండాలి. అలా లేకపోతే మన బిడ్డలు నిరుత్సాహపడి, నిషూ్ఠరానికి గురైతారు (కొలసీ 3:21) నేర్చుకోకుండా కోపపడతారు (ఎఫెసీ 6:4).

క్రమశిక్షలో పెట్టలేం దేవుడు కోపంతో దండించాడు (రోమా 8:1). ఎప్పుడైతే తల్లిదండ్రులు కోపంతో ఉంటారో, క్రమశిక్షణ శిక్షగా మారుతుంది. భవిష్యత్‌లో అలాంటి పొరపాటు జరగకుండా ఏ విధంగా మసలు కోవాలో నేర్పించుటకు ఆలోచించే బదులు కోపంతో ఊగిపోయే తల్లిదండ్రులు దానిని బిడ్డల మీద వెళ్లగక్కుతారు, ఆ విధంగా చేయడం ద్వారా బిడ్డలకు మేలు జరుగదు. ఇది కూడా బిడ్డలను నిషూ్ఠరపరుస్తుంది. దేవుడు ఆ విధంగా చేయకూడదని తల్లిదండ్రులను హెచ్చరిస్తున్నాడు (కొలస్సీ 3:2; ఎఫెసీ 6:4). తల్లిదండ్రులు తగవులాడుతూ ఉంటే, లేదా దేవునితో వారి సంబంధం సరిగ్గా లేకపోతే, అలాంటప్పుడు వారు తమ కోపాన్ని పిల్లల మీద ప్రదర్శిస్తారు, అది కూడా పాపమే. దండించేటప్పుడు పర్యవసానాలు చేసిన పొరపాటును బట్టి ఉండాలి. బిడ్డ తెలిసో తెలియకయో పొరపాటు చేస్తే, తిరుగుబాటు చేస్తే పడేశిక్ష ను వేయకూడదు. అంత శిక్షను విధించకూడదు, సుమారుగా మందలించి వదలివేయాలి.

పసిపిల్లలుగా ఉన్నప్పుడు బెత్తముతో రెండు దెబ్బలు వేసి భయపెట్టవచ్చును (సామె 13:24; 29:15). అయితే, వారు పెద్దవారైనప్పుడు, దేవుడు మనపట్ల వాడినట్లు సహజ పర్యవసానాలను వాడడం మంచిది. మనం ప్రభుత్వ నియమాలను ఉల్లంఘిస్తే అపరాధ రుసుము , తగిన శ్రద్ధ తీసకోకపోతే, అనారోగ్యం పాలౌతావు. నీవు బిల్లులు కట్టకపోతే, సౌకర్యాలు నిలిచిపోతాయి. దేవుడు లోకాన్ని క్రమపరచేది ఈ విధంగా, నీ బిడ్డ విషయంలో కూడా ఇదే పద్ధతి వాడుము నలుగురిలో కలిసి ఉండలేకపోతే, ఒంటరిగానే కాలం గడపాల్సి వస్తుంది. పనిచేయకపోతే భోజనం

దొరకదు (2 థెస్స 3:10; 1 తిమోతి 5:8). హోమ్ వర్క్ చేస్తేనే భోజనం పెడతానని చెప్పండి. ఆ విధంగా వారు ప్రేరేపితులౌతారు. ప్రమాద పశాత్తు కాకుండా వారంత వారే ఏ వస్తువునైనా విసిరి పగలకొడితే, వారే దానిని బాగు చేయాలని, అతికించాలని చెప్పండి. లేదా క్రొత్తది కొనమనండి.వారి దగ్గర డబ్బులు లేకపోతే ఇంట్లో అదనంగా ఏదైనా పని చేసి డబ్బును సంపాదించి కొనాలి అని చెప్పండి. ఈ విషయాలకై దేవుని జ్ఞానమిమ్మని అడగండి. నసపెట్టవద్దు, తిట్టవద్దు, ప్రేమించడం ఆపోద్దు, కోపగించుకోవద్దు, మనతో దేవుడు అలా ఎప్పుడు వ్యవహరిస్తాడు.

క్రమశిక్షణ పూరైయ్యాక వారు క్షమించబడ్డారని, పునరుద్ధరించబడ్డారని వారు తెలుసుకునేలా చేయుము. దానిని గురించి మాట్లాడుము, వారితో కలిసి ప్రార్థించుము,. కౌగిలించుకొనుము, వారేమి చేసిన భేషరతుగా వారిని ప్రేమిస్తున్నాను అని తెలియజేయండి.

**క్రమశిక్షణారాహిత్యానికి కొన్ని బైబిలు ఉదాహరణలు :** సరిగ్గా తమ బిడ్డలను క్రమశిక్షణలో పెట్టలేని తల్లిదండ్రులు ఎదుర్కొనిన సమస్యలను గురించి, తద్వారా వారు, తమ బిడ్డలు ఎదుర్కొనిన పర్యవసానాలను గురించిన ఉదాహరణలు బైబిలులో ఎన్నో ఉన్నాయి. అన్య స్త్రీలను పెండ్లిచేసుకోవద్దని సమ్సోను తల్లిదండ్రులు సమ్సోనుకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అతడు ఒత్తిడి చేయడం వలన అవిశ్వాసిరాలిని తీసుకొచ్చి సమ్సోనుకు పెండ్లి చేశారు కూడా (న్యాయాధి 14:1-4). అది మరణానికి దారితీసింది. ఏలీ, దైవభక్తిగల యాజకుడు, అయితే అతని కుమారులు పాపం చేసినప్పుడు, వారిని నివారించలేకపోయాడు. వారు చేస్తుంది. పాపమని అన్నాడేగాని ఆపలేకపోయాడు, అంతేగాక ప్రత్యక్ష గుడారంలో సేవచేసేందుకు అనుమతించాడు కూడా తత్ఫలితంగా, ఏలీ, అతని కుమారులు చనిపోయారు. దేవుడు ప్రధాన యాజక హోదాను ఆ కుటుంబంనుండి తొలగించాడు (1 సమూ 2:22-25). లోతు తన కుమార్తెలను సరిగ్గా పెంచలేదు, వారు తమ తండ్రికి మద్యాన్ని త్రాగించి అతని ద్వారా గర్భవతులై పిల్లలను కన్నారు (ఆది 19:30-38).

# ముగింపు

మన బిడ్డలు దేవునికి చెందినవారు దేవుని నుండి మనకు వారు ఋణముగా ఇవ్వబడ్డారు, తద్వారా వారిని బట్టి ఆనందించి, పెంచి పెద్ద చేయులాగున దేవుని కోసం బిడ్డలను పెంచే దాయాదులు తల్లిదండ్రులు. దేవునికోసం వారిని పెంచుటకు సమర్పించుకొనుము. యెహోషువావలె ఉండుము. "నేను నా ఇంటి వారును యెహోవానే సేవించెదము" (యెహోషువా 24:15)

కీర్తన 127:1-5 ఇలా చెబుతుంది -"యెహోవా ఇల్లు కట్టించనియెడల దాని కట్టువారి ప్రయాసం వ్యర్థమే. యెహోవా పట్టణమును కాపాడనియెడల దాని కావలికాయువారు మేలుకొని యుండుట వ్యర్థమే. మీరు వేకువనేలేచి చాల రాత్రియైన తరువాత పండుకొనుచు కష్టార్జితమైన ఆహారము తినుచునుండుట వ్యర్థమే. తన ప్రియులు నిద్రించు చుండగా ఆయన వారికి ఇచ్చుచున్నాడు. కుమారులు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము. గర్భఫలము  ఆయన ఇచ్చు బహుమానమే. యౌవనకాలమందు పుట్టిన కుమారులు బలవంతుని చేతిలోని బాణములవంటివారు. వారితో తన అంబులపొది నింపుకొనినవాడు ధన్యుడు. అట్టివారు సిగ్గుపడక గుమ్మములో తమ విరోధులతో వాదించుదురు."

మన వివాహ వ్యవస్థకు దేవుడే కేంద్రమై ఉండాలి. అప్పుడు ఆయన కోరిన విధంగా అది పని చేస్తుంది. బిడ్డలు బాణములవంటి వారని ఆయన చెబుతున్నాడు. వారు సరిగ్గా పెంచబడితే, ఏ ఉద్దేశ్యాల కోసం వారిని పెంచామో దానిని సాధించుకు తీరుతారు. జీవితంలో వారు దేవుని చిత్తాన్ని నెరవేర్చేలా తల్లిదండ్రులు తమ బిడ్డలను పెంచాలి. ఆయన ఎక్కడికి పంపిస్తే అక్కడికి వెళ్లుటకు ఆయన నడింపును బట్టి సేవించుటకు నేర్పించాలి. దేవునికోసం జీవించే పరిపక్వత చెందిన క్రైస్తవులుగా తల్లిదండ్రులు తమ బిడ్డలను పెంచినప్పుడు, బిడ్డలు, తల్లిదండ్రులకు, ఇతర క్రైస్తవులకు వారు దీవెనకరంగా ఉంటూ ఇతరులను ప్రభావితం చేస్తారు.

ఇలా చేయుటకు మీరు కృషి చేస్తే అప్పుడు "భళా నమ్మకమైన మంచి దాసుడా, దాసురాలా అనే బిరుదును పొందుతారు (మత్తయి 25:21).

## నా భార్య నుండి...

నీ భర్త ఇంటిలో వుండుటయొక్క ఆవశ్యకతను మర్యాదగా, నెమ్మదిగా తెలియజేయుము. అతడు తీరిక లేకుండా వుంటే, అర్థం చేసుకొని ఓపిక పట్టుము. అయితే ప్రతిరోజు కొంత సమయాన్ని నీ కోసం, నీ బిడ్డల కోసం కేటాయించమని ప్రోత్సహించుము. ఆ సమయంలో అతడు బిడ్డలతోను, నీతో మాట్లాడవచ్చును, కలిసి ప్రార్థంచవచ్చును. సహవాసంలో గడపవచ్చును. అతని బట్టి గర్విస్తున్నానని చెప్పుము. అప్పుడు అతడు ముగ్దుడైపోతాడు. కుటుంబంతో సమయాన్ని గడపడానికే ప్రాధాన్యత నిస్తాడు.